5-9Pg1exHMNWJQE.qxd:5-9Pg1exHMNWJQE.qxd 01/01/01 9:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

నేపాల్ కరెన్సీపై భారత్ భూగాగాల మ్యాప్‌లు! 9లో

రాహుల్‌తో భేటీ అయిన రెజ్లర్లు ఫొగాట్, పూనియా

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 218 పేజీలు: 12 వెల: 6.50

# వరద బాధితులకు పూర్తి సాయం



బుధవారం బుడమేరు ముంపులో లోతట్టు ప్రాంతాలు


## బుడమేరు వరదకు గత ప్రభుత్వ తప్పిదాలే కారణం

### మంచి చేస్తుంటే బురద జల్లడమేమిటి?

బాధితులకు 25 కిలోల బియ్యం, అన్ని నిత్యావసరాలు

మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల ఆర్థిక సాయం

### నాలుగవ రోజున వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు



బుధవారం విజయవాడలో మీడియాతో సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లిటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలి అని చంద్రబాబు తెలిపారు. విధుల్లో ఉన్న హెలికాప్టర్ల ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి సిఎం తెలుసుకున్నారు. మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైతో పాటుగా పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. బాధి >>2

# శాంతించని వరుణుడు

## విజయవాడ, పలు జిల్లాల్లో మోస్తరునుంచి భారీ వర్షాలు

### రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది మృతి, 78 చెరువులు, కాలువలకు గండ్లు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వరుణుడు ఇంకా శాంతించడం లేదు. బుధవారం పలు చోట్ల మళ్లీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టినప్పటికి, ఇప్పటికే ముంపులో వన్న ప్రాంతాల్లో నీరు తగ్గడం లేదు...భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 23 మంది మృతిచెందారని ఏపీ ప్రభుత్వం వర్గాల సమాచారం. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 12 మంది, గుంటూరు జిల్లాల్లో ఏడుగురు, పల్నాడు జిల్లాలో ఒకరు మరణించినట్లు వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. >>2



బాలింతలు, గర్భిణులను ఆస్పత్రులకు తరలిస్తున్న సహాయక సిబ్బంది

## బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం

### భారీ వర్షసూచన

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మరో ముప్పు పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ నిపుణులు తెలిపారు. దీని ప్రభావంతో మరోసారి భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని గోదావరి జిల్లాలతో పాటు విజయ >>2



బుధవారం పునరుద్ధరించిన ట్రాక్‌పై వెళ్లుతున్న ట్రైన్

## విజయవాడ-హైదరాబాద్ మధ్య రైళ్ల పునరుద్ధరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 4ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకారణంగా రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో విజయవాడ ....హైదరాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో రైల్వే ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. మహబుబాబాద్ జిల్లా ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. దీంతో రైలు రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే ట్రాక్ దెబ్బతిన్న ప్రాంతాల్లో రైల్వే అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు. కేవలం 36 గంటల్లోనే మరమ్మతు పనులు పూర్తి చేశారు. బుధవారం సాయంత్రం ట్రాక్‌పై ట్రయల్ రన్ నిర్వహించారు. రైల్వే ఉన్నతాధికాలు నుంచి క్లియరెన్స్ వస్తే యధావిధిగా కొనసాగుతాయని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. మహబుబాబాద్ కేసముద్రం సమీపంలో మరమ్మతు పనులు పూర్తి కావడంతో >>2

# అలసత్వం వద్దు

## వరదల పరిస్థితి, ఎగువనుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని అంచనా వేయండి

### ఏలేరు ముంపు ప్రభావ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయండి

### వైఎస్సార్సీ నేతలు ఆరోపణలు మాని, వరద సహాయంలో పాల్గొనాలి

### మొత్తం 6 కోట్ల విరాళం ప్రకటించిన డి.సిఎం పవన్



బుధవారం వదరలపై సమీక్షిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద సహయక చర్యలను అశ్రద్ధ,అలసత్వం లేకుండా చేపట్టాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. వరదల పరిస్దితి,ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న నీటి ప్రవాహంపై దృష్టి, ముంపు అవకాశాలున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రజలకు నిత్యావసరాలు, ఆహారం, తాగు నీరు, ఔషదాలు అందుబాటులో ఉంచాలి, ఏలేరుకు వరదపై జిల్లా కలెక్టర్, అధికారి యంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న జలప్రవాహంతో ఏలేరు జలాశయానికి వరద ముప్పులు పొంచిఉన్నందున ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై పవన్ కల్యాణ్ జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఏలేరుకి వచ్చిన వరద నీరు, ఈ రోజు సాయంత్రం నుంచి విడుదల చేయాల్సిన పరిస్థితిని కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరుకి వచ్చిన వరదనీరు, ఈరోజు సాయంత్రం నుంచి విడుదల చేయాల్సిన పరిస్థితిని కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరు రిజర్వాయర్ కి 20.2 టీఎంసీలు నీరు చేరుకుందనీ, క్రమంగా నీరు వదలాల్సి ఉంటుందని తెలిపారు. ఈ రోజు సాయంత్రం 500 క్యూసెక్కులనీరు విడిచిపెడతామని చెప్పారు.

పిఠాపురం, పెద్దాపురం, నియెజక వార్గలవైపు నీరు మళ్లుతుందన్నారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ అధికారులకి దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలు ప్రాంత ప్రజలను రైతులను అప్రమత్తం చేయాలి. జగనన్న కాలనీ ఇప్పటికే మంపులో ఉన్నందున అక్కడివారికి నిత్యావసరాలు అందించాలి. ఇబిసి కాలనీ, సూరంపేట రైల్వే స్టేషన్ ఏరియా సితానగరం, లక్ష్మణపురం, మల్లవరం, ఎ.విజయనగరం, ఏకే మల్లవరం గ్రామాల >>2

## వైఎస్సార్సీ నేతలకు హైకోర్టులో చుక్కెదురు

### అరెస్టునుంచి మినహాయింపునకు కోర్టు తిరస్కృతి

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేతలకు హైకోర్టులో చుక్కెదురైంది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిలుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుత సిఎం, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నివాసంపై దాడి కేసులోను ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించింది. దీనిపై సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకునే వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని వైకాంగ్రెస్‌నేతలు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ నుండి మినహాయింపు ఇవ్వొద్దని తెలుగుదేశం పార్టీతరపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీనిపై మధ్యాహ్నం తర్వాత హైకోర్టు నిర్ణయం వెలువరిస్తానని స్పష్టం చేసింది. అయితే సాయంత్రం హైకోర్టు ఈ కేసులో పైకోర్టుకు అప్పీలుకు అవకాశం ఇచ్చిన, అప్పటి వరకు అరెస్ట్‌లు ఆపలేమని స్పష్టంచేసింది. టిడిపి కార్యాలయంపై దాడి చేసిన వారికి ముందస్తు >>2

## మావోయిస్టు అగ్రనేత జగన్ కాల్పుల్లో మృతి

### కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతల నిర్వహణ

అతని తలపై రూ.25 లక్షల రివార్డు

ధ్రువీకరించిన ఛత్తీస్‌గఢ్ ఐజి సుందర్‌రాజన్



**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ మంగళవారం ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని దంతెవాడ, బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలోని కోహగావ్ పురంగోల్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందాడు. మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందగా అందులో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు >>2

## తెలుగు రాష్ట్రాల మీదుగా పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** రానున్న గణేష్ చతుర్థి, దసరా, దీపావళి, చాట్ పండుగల నేపథ్యాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ వివిధ ప్రాంతాలకు పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను >>2

# వరద తగ్గినా.. బురదలోనే

### విరామం లేకుండా సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర సహాయక బృందాలు

### బుడమేరు గండిని పూడ్చే పనులను స్వయంగా పర్యవేక్షించిన మంత్రి లోకేష్



రాష్ట్రంలో వరద పరిస్థితిని పరిశీలిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో బుధవారం మోస్తరు వర్షం కురుస్తోంది. దీంతో వరద ముంపులో ఉన్న పలు ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. విజయవాడలోని వరద భాధితులు నాలుగోరోజు కూడ ముంపులోనే ఉన్నారు. పలు చోట్ల ప్రవాహం తగ్గినా దిగువ ప్రాంతాలను వరద వీడలేదు. ఇప్పటికే వేల మంది భాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. వేర్వేరు ప్రాంతాల్లో మంగళవారం ఒక్కరోజే 12 మృతదేహాలు లభ్యమయ్యాయి. వరద భాధితులకు స్వచ్ఛంధ సంస్థలు సహాయం చేస్తున్నాయి. ఆయా సంస్థల తరపున ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజక వర్గంలో భారీ రోడ్లు దెబ్బతిన్నాయి. కట్టలేరు ఉధృతితో అప్రోచ్ రోడ్డుకు గండిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. టేకులపల్లి-గానుగపాడు మార్గంలో వంతెన, రహదారికి గండ్లుపడ్డాయి. తిరువూఉ-అక్కపాలెంరహదారి కోతకు గురై రాకపోకలు నిల్చిపోయాయి. ఎన్టీఆర్ జిల్లాలో మున్నేరు సాధారణ ప్రవాహ స్థాయికి చేరింది. నందిగామ నియోజక వర్గంలో 13,800 హెక్టార్లలో పంట నష్టం ఏర్పడింది.

వరి, పత్తి, మిర్చి, పెసర, మినుము పంటలకు నష్టం చేకూరింది. నియోజక వర్గంలో 30 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయి. జగ్గయ్యపేట నియోజక వర్గంలో 4 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. జగ్గయ్యపేట మండలం అన్నవరం-బూదవాడ మధ్య రహదారి దెబ్బతింది. వత్సవాయి మండలం ఆళ్ళూరుపాడు, వేమవరంలో, పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతల, అనిగండ్లపాడులో రోడ్లు దెబ్బతిన్నాయి. వివిధ ప్రాంతాల నుండి వస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్మికులు విజయవాడకు చేరుకుంటున్నారు. వరద ప్రభావం తగ్గినప్రాంతాల్లో వారు పనులు చేపడుతున్నారు. అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో వరద ప్రభావం >>2

## ఏ బ్యాంకు నుంచైనా పింఛన్ 'డ్రా'

### వచ్చే జనవరి నుంచి అమలు

### -కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఇపిఎఫ్ పింఛన్ దారులకుకేంద్రం గుడ్‌న్యూస్‌చెప్పింది. దేశంలో ఎక్కడినుంచి అయినా ఏ బ్యాంక్ నుంచి అయినా పింఛన్ తీసుకునేందుకు వీలు కల్పించింది. ఈ మేరకు సెంట్రలైజ్డ్ పెన్షన్‌పేమెంట్ వ్యవస్థను తీసుకొచ్చేందుకు ఇపిఎఫ్ ఆమోదం తెలిపినట్లుకేంద్ర కార్మిక మంత్రి ఇపిఎఫ్‌ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌మన్సుఖ్ మాండవీయా వెల్లడించారు. 2025 జనవరి ఒకటినుంచి ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీనివల్ల 78 లక్షలమంది పింఛన్ దారులకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. ఈపీఎఫ్ఒ ఆధునీకరణలో సెంట్రలైజ్డ్ పేమెంట్ సిస్టమ్ కీలక మైలురాయి అనిమాండవీయ పేర్కొన్నారు. పింఛన్‌దారులు ఏళ్లుగాచేస్తున్న డిమాండ్‌కు దీనితో పరిష్కారం లభిస్తుందని చెప్పారు. దీనివల్లపెన్షనర్లు ఇకపై దేశంలోని ఏప్రాంతం నుంచి అయినా ఏ బ్యాంకుకు చెందిన ఏశాఖనుంచి అయినా పింఛన్‌పొందే వీలుంటుందన్నారు. పింఛన్‌దారులు ఒకప్రాంతంనుంచి ఇంకోప్రాంతానికి వెళ్లినపుడు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ బదిలీచేసుకోవాల్సిన అవసరం ఉండదు. దీనితోపాటు ఏదైనా బ్యాంక్ లేదా శాఖను మార్చుకునే సందర్భంలో కూడా ఈ సదుపాయం ఎంతో మేలుచేస్తుంది. ప్రస్తుత పెన్షన్ పంపిణీ వ్యవస్థలో సిపిపిఎస్ సమూల మార్పులకు శ్రీకారంచుట్టనుంది. ప్రస్తుత ఇపిఎఫ్ఒ జోనల్, ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 >>2



వరద ముంపు ప్రాంతంలో జెసిబిలో ఒక బాలికను ఓదారుస్తున్న చంద్రబాబు

# శాంతించని వరుణుడు

>> రాష్ట్ర వ్యాప్తంగా 1,74,370 ఎకరాల్లోపంట, 18,424 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. 2.34 లక్షల మంది రైతులు నష్టపోయారు. 60వేల కోళ్లు , 222 పశువులు మృతిచెందాయి. వరదల వల్ల 22 సబ్‌స్టేషన్‌లు, 3312 కి.మీ మేర రోడ్లు దెబ్బతిన్నాయి. 78 చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయి. వర్షం, వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 6,44,536 మంది నష్టపోయారు.

193 రిలీఫ్ క్యాంపుల్లో 42,707 మంది ఆశ్రయం పొందుతున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు 50 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ఆరు హెలికాప్టర్లు పనిచేస్తున్నాయి. 228 బోట్లను రెస్క్యూ ఆపరేషన్‌కు వినియోగిస్తున్నాం. 317 గజ ఈతగాళ్లను రంగంలో దింపినట్లు అని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ తెలిపారు.. విజయవాడలో కురిసిన మోస్తరు వర్షంతో వరద బాధితులకు అందించే సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

ఉమ్మడి గోదావరి జిల్లాల్లోను గుంటూరు, బాపట్ల, గోదావరి జిల్లాల్లో బుధవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. రాజమహేంద్రవరం నగరంతో పాటు అమలాపురం, మండపేట, పి.గన్నవరం, కొత్తపేట, రాజోలు, రాజానగరం, అనపర్తి, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురంలో వర్షం జోరుగా కురుస్తోంది. దీంతో గోదావరిలో వరద ప్రవాహం పెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 7.6 అడుగులకు చేరడంతో సముద్రంలోకి 4.64 లక్షల క్యూసెక్కుల వరద విడుదల చేస్తున్నారు. బాపట్ల జిల్లాలోని కృష్ణానది తీరంలో మళ్లీ వర్షం కురుస్తుండటంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రేపల్లె, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో వర్షం పడుతోంది. వరద తగ్గి ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మళ్లీ వర్షాలు కురుస్తుండటంతో తీరప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి వరద తగ్గుతోంది. 4.81 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. మధ్యాహ్నానికి ఇది మరింత తగ్గే అవకాశముంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 2.36 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది.

అక్కడ వరద తగ్గడంతో ప్రకాశం బ్యారేజీపై ఒత్తిడి తగ్గింది. మరోవైపు బుడమేరకు గండితో దేవీనగర్ భాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిడమానూరు, ఎనికెపాడు, ప్రసాదంపాడు కాల్వగట్ల ప్రాంతాలవాసులకు రాష్ట్ర ప్రభుత్వం అలెర్ట్ మెసేజ్‌లు పంపింది. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. బుడమేరు గండితో కాల్వ గట్లపై ఉన్న ఇళ్లలోకి వరద రావొచ్చని హెచ్చరించింది. ఇదే సందర్భంలో మున్నేరు. పాలేరు తదితర ఉపనదులకు వరద ప్రవహం తగ్గింది. బుడమేరు నదికి మళ్ళీ వరద నీరు పెరుగుతుంది. దీంతో వరద ముంపు ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# పూర్తి సాయం

>> తులు సెల్‌ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. ఆహారంతో పాటు పండ్లపంపిణీ కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ సాధారణ స్థితికి తీసుకొస్తున్నామని, ప్రతి ఇంటికి సహాయం అందించాలని, వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాల వారికి అప్పగించాలని, ఎవరూ ముందుకు రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు జరగాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ వేగవంతం చేయాలని, శానిటేషన్ పనులు ఒక యుద్ధంలా జరగాలన్నారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి, ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందించాలని, పంటనష్టంపై అంచనాలు నమోదు చేయమన్నారు. సమావేశంలో మంత్రులు, అధికారులు మాట్లాడుతూ ఈ ఉదయం 2.3 లక్షల అల్పాహారం ప్యాకెట్లు పంపించామని, 4.5 లక్షల మందికి మధ్యాహ్నం, సాయంత్రానికి భోజనం సిద్ధం చేస్తున్నామన్నారు. 2.5 లక్షల పాల ప్యాకెట్లు, 5 లక్షల వాటర్ బాటిళ్ళతో పాటు 117 ట్యాంకర్లను పంపించాం. మరో 6 లక్షల నీళ్ళ బాటిళ్లను సిద్ధంగా ఉంచామని, వాటర్ ప్యాకెట్లు 10 లక్షలు తరలించామని మరో 6 లక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం 50 ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉన్నాయని, వాటితో పారిశుద్ధ్య పనులు మొదలుపెట్టామన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రైవేటు బోటులకు ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తోందన్నారు. ఎవ్వరైనా బాధితులనుంచి డబ్బు వసూలు చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు వరుసగా నాలుగవ రోజు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. అధికారుల నుంచి తాజా సహాయక చర్యలపై ఆరా తీసారు. బాధితులందరికి ఆహరం, నీరు తప్పని సరిగా అందాలని ఆదేశించారు. ఎక్కడైనా అధికారులు అలసత్వంతో వ్యవహరిస్తు చర్యలు తప్పవని హెచ్చరించారు, వరదలకు బుడమేరు కీలక కారణమన్నారు., గత ప్రభుత్వం ఈ యేరు అభివృద్దిని విస్మరించిందన్నారు. బడమేరు ఎన్నో ఏళ్లుగా విజయవాడకు సమస్యగా మారిందన్నారు. 20 ఏళ్లగా విజయవాడ పట్టణం విస్తరిస్తోంది. ఫలితంగా అక్రమణలు జరుగుతున్నాయి, బుడమేరును కొందరు కబ్జా చేసారన్నారు. బుడమేరుకున్న గండ్లు పూడ్చినా ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తాము మంచి చేస్తున్నా బురద జల్లడం, ఎదురుదాడి చేయడం మంచిది కాదన్నారు. ఉద్యోగులు స్వచ్చందంగా రోజు వేతనం విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు.

సిఎం చంద్రబాబు నాలుగవ రోజు బుధవారం విజయవాడ నగరంలో వరద ముంపు ప్రాంతాల్లో జేసీబీలో పర్యటించారు. బాధితుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటా మని తెలిపారు. ఆయా వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలతో చంద్రబాబు నేరుగా ఇంట్రాక్ట్ అయ్యారు. పిల్లలను ఆయన ఒడిలోకి తీసుకుని ఓదార్చారు. వరదలకు దెబ్బతిన్న చిన్నచిన్న వ్యాపార దుకాణాలను, ఇతరాలను పరిశీలించి వారికి అండగా ఉంటామన్నారు. వరద సహాయక చర్యలపై సిఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు మీడియా సమావేశాలు నిర్వహించి, ప్రజలకు వెల్లడిస్తున్నారు.

# అలసత్వం వద్దు

>> వారిని అప్రమత్తం చేయండి. ముంపు గ్రామాల ప్రజలకు అవసరమైన ఆహారం, తాగునీరు, ఔషదాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలి. రెవెన్యూ ,ఇరిగేషన్ పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకొని రైతాంగానికి, ప్రజలకి ధైర్యం చెప్పాలి అన్నారు. బుడమేరులోని 90 శాతం అక్రమణలే విజయవాడకు శాపంగా మారాయని పవన్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సిఎంచంద్రబాబు సమర్థంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ వయసులోనూ జెసిబిలు, ట్రాక్టర్లు ఎక్కి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఆయన్ను అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం సరికాదని వైఎస్సార్సీ నేతలను ఉద్దేశించి హితవు పలికారు. తాను వెళ్తే సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అధికార యంత్రాంగానికి ఒత్తిడి ఉంటుందని చెప్పడంతో తాను వెళ్లలేదని చెప్పారు. ఇంకా విమర్శించాలనుకుంటే వైఎస్సార్సీ నేతలు నాతో పాటు ఎక్కడికైనా రావొచ్చు నా కాన్వాయ్‌లోనే తీసుకెళ్తాను నాతో నడవండి ఎలా ఉంటుందో చూడండి. ప్రతి గ్రామ పంచాయతీకి వరద సహయక చర్యల కోసం రూ..లక్ష చొప్పున 400 గ్రామ పంచాయితీలకు రూ.నాలుగు కోట్లు విరాళం అందిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే రూ.కోటి విరాళం ఆయన ప్రకటించారు. ఈ రూ.అయిదుకోట్లు కాక, తెలంగాణా రాష్ట్రానికి మరో రూ.కోటి ప్రకటించారు. మొత్తం వరద సహయక చర్యలకు రూ.ఆరు కోట్లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాధ్యమైనంత వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామన్నారు.



బుధవారం భీమిలీ తీరంలో హోటల్ కోసం వేసిన నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

## విజయసాయిరెడ్డి కుమార్తె అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**విశాఖపట్నం, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను జివిఎంసి అధికారులు బుధవారం కూల్చివేశారు. విశాఖ జిల్లా భీమిలీ తీరంలో వైఎస్సార్సీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణాలు చేపట్టారు. భీమిలీ జోన్ పట్టణ సహాయ ప్రణాళికాధికారి బి.శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి బీచ్ ఒడ్డున హోటల్ కోసం వేసిన కాంక్రీట్ పిల్లర్స్, గోడలు, ఇతర నిర్మాణాలను తొలగించారు. కూల్చివేతల సందర్భంగా భీమిలీ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ తొలగింపు ప్రక్రియను ఎవరూ అడ్డుకోకపోవడంతో సజావుగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# బురదలోనే

>>తగ్గుతోంది. రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కృష్ణాజిల్లా పెనమలూరు నియోజక వర్గంలోని శ్రీనగర్, పులిపాక వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. ముందు భాధితులకు అందుతున్న సహాయక చర్యను స్వయంగా పర్యవేక్షించారు. ఆహారం, మంచినీరు, మందులు తదితరాలను ప్రభుత్వం అందిస్తోందని. భాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి అన్నారు.

**గర్భిణీలను ఆస్పత్రులకు తరలించిన వైద్య ఆరోగ్యశాఖ**

విజయవాడలో మరో పది రోజుల్లో ప్రసవమయ్యే అవకాశం ఉన్న 154 మంది గర్భిణులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు తెలిపారు. విజయవాడలోని వరద బాధితుల్లో గర్భిణులను గుర్తించి ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 14 వైద్య శిబిరాలు, వాటికి అదనంగా 20 సంచార వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు వైద్య శిబిరాల ద్వారా 17,538 మంది సేవలు పొందారని తెలిపారు. అత్యవసర సేవల కోసం 25 అంబులెన్సులు, వ్యాధులను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని వార్డుల్లో వైద్య శిబిరాలతో పాటు మందులూ అందుబాటులో ఉంచామని వివరించారు. విజయవాడ డాబాకొట్ల రోడ్డులోని ఇంటి చుట్టూచెరువును తలపించేలా నీరు. ఆ ఇంట్లో నెలలు నిండిన మహిళకు రెండు రోజులుగా కంటి మీద కునుకు లేదు. ఈ క్రమంలో మంగళ వారం తెల్లవారుజామున ఆమెకు పురిటినొప్పులు వచ్చాయని వరద నీటి మధ్యలోని ఇంట్లోనే ఆడ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు.

**స్వయంగా బుడమేరు గండిని పూడ్చే పనులు పర్యవేక్షిస్తున్న మంత్రి నారా లోకేష్**

విజయవాడ వరద ముంపుకు గురిచేసిన బుడమేరు గండిని పూడ్చేపనులను ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన జరిపిస్తోంది. మానవ వనరులశాఖా మంత్రి నారా లోకేష్ ఈ పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.. ఆయన పనుల్లో పటిష్టత ఉండే చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ముంపు ప్రాంతాల్లోను మంత్రి లోకేష్ పర్యటించి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోలు రూమ్‌నుంచి ఆయన ఎప్పటికప్పుడు పరిసితులను తెలుసుకున్నారు.

# చుక్కెదురు

>> బెయిల్‌ను తిరస్కరించడమే కాకుండా, సుప్రీంకోర్టుకు వెళ్లేలోపు అరెస్టులు ఆపాలన్న అభ్యర్దను హైకోర్టు తోసిపుచ్చిన నేపథ్యంలో, వైకాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేసే దిశలో పోలీసులు సిద్దమయ్యారు. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వందలాది మంది దాడికి పాల్పడ్డారు. కార్యాలయంలో ఫర్నిచర్, ఇతర వస్తువులను ధ్వంసం చేశారు. ఈ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్, ఎంఎల్‌సిలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, మాజీ ఎంపి నందిగం సురేష్, వైకాపా నేత దేవినేని అవినాష్ తదితరులు నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని వారు హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో నిందితులను అరెస్ట్ చేసేందుకు వారి ఇళ్లకు ఇప్పటికే పోలీసులు వెళ్ళినట్లు సమాచారం. పోలీసుల అరెస్ట్‌కు వస్తున్నారనే సమాచారం రావడంతో ఎంపీ నందిగం సురేష్ బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం.


THE GOVERNMENT OF BODOLAND
Results of 04/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 359250
2nd Prize Rs.7000/- 96410
3rd Prize Rs.3500/-
03638 12547 19107 31449 37649
46313 83048 89680 90674 94791
4th Prize Rs.200/-
0474 1095 3020 3515 6964
7680 8192 8281 8680 9940
5th Prize Rs.100/-
0878 1168 2747 3724 5462
5853 6160 7129 9734 9851
6th Prize Rs.50/-
0093 1289 2672 4764 7156 8173
0189 1329 2717 5039 7163 8194
0292 1485 3073 5251 7230 8235
0351 1542 3111 5407 7249 8317
0396 1736 3122 5556 7291 8407
0399 1870 3263 5702 7312 8429
0466 1884 3295 5744 7349 8884
0588 2090 3397 6057 7430 8984
0691 2123 3443 6171 7577 9053
0713 2127 3592 6224 7702 9331
0758 2176 3655 6298 7704 9456
0970 2242 3794 6303 7906 9513
0990 2302 4197 6312 7969 9514
1130 2353 4234 6552 8007 9535
1183 2385 4367 6610 8053 9682
1192 2492 4424 7024 8093
1282 2520 4430 7127 8152

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 458520
2nd Prize Rs.7000/- 10405
3rd Prize Rs.3500/-
04111 11040 27463 27644 32718
38270 46372 51587 89491 96718
4th Prize Rs.200/-
0367 2321 3290 3835 6078
7099 8480 8596 9537 9731
5th Prize Rs.100/-
1512 2706 2746 4105 5214
7672 8523 9523 9887 9958
6th Prize Rs.50/-
0071 1506 3243 5024 7293 9192
0236 1546 3415 5128 7310 9201
0313 1707 3447 5299 7314 9331
0373 1716 3612 5403 7371 9402
0554 1861 3627 5899 7433 9428
0610 2093 3692 5960 7629 9429
0659 2236 3932 6177 7843 9481
0699 2316 3995 6263 8016 9561
0792 2328 4031 6322 8019 9565
0806 2494 4057 6421 8179 9594
0841 2578 4134 6531 8282 9603
0846 2592 4187 6548 8340 9615
0852 2605 4262 6748 8445 9624
1026 2937 4781 6988 8661 9694
1053 2938 4911 7052 8696 9943
1261 2978 4922 7064 8827
1393 3101 5002 7273 8847

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 558562
2nd Prize Rs.7000/- 51767
3rd Prize Rs.3500/-
07668 15401 20918 31225 40120
46307 66417 71041 87307 98739
4th Prize Rs.200/-
0620 1565 3054 3243 4857
5671 7799 8425 8887 9554
5th Prize Rs.100/-
0599 0906 2586 2806 3308
7967 8177 9101 9881 9899
6th Prize Rs.50/-
0075 1777 3841 5388 6415 8253
0086 1906 3953 5419 6628 8406
0294 1980 3967 5437 6719 8418
0354 2070 3970 5555 6732 8476
0559 2198 4048 5764 6850 8718
0564 2302 4297 5787 6996 8839
0644 2458 4378 5788 7094 8861
0843 2808 4444 5804 7116 9209
0900 2983 4512 6073 7271 9216
0946 3055 4626 6103 7332 9417
1026 3155 4671 6152 7350 9489
1230 3296 4891 6172 7391 9690
1412 3300 4930 6174 7533 9777
1537 3377 4935 6179 7712 9798
1638 3407 5218 6336 7913 9950
1721 3526 5247 6354 8084
1732 3817 5383 6376 8137

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 632339
2nd Prize Rs.7000/- 58671
3rd Prize Rs.3500/-
13473 14578 22937 30963 51200
53847 56609 57415 86846 97178
4th Prize Rs.200/-
1155 3723 3869 4592 4784
5873 7286 8003 8011 9887
5th Prize Rs.100/-
0926 1251 1898 2657 3593
4781 5809 6122 6491 9305
6th Prize Rs.50/-
0076 1507 3126 4515 6131 8131
0131 1746 3179 4650 6145 8285
0382 1833 3199 4676 6156 8409
0430 1920 3296 4731 6344 8530
0438 2001 3365 4773 6483 8730
0601 2021 3449 4861 6620 8770
0649 2067 3556 4883 6727 9259
0760 2205 3614 4893 7065 9306
1078 2307 3671 4908 7105 9319
1119 2416 3811 5340 7320 9424
1165 2477 4003 5388 7444 9564
1242 2552 4025 5553 7504 9672
1304 2609 4260 5699 7524 9700
1334 2675 4269 5700 7548 9811
1357 2722 4314 5804 7666 9958
1386 2785 4419 5916 7894
1387 2830 4423 6005 7907

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 649699
2nd Prize Rs.7000/- 82600
3rd Prize Rs.3500/-
08926 25323 26001 38463 50715
51867 56754 59949 65668 75135
4th Prize Rs.200/-
0781 2555 2863 5523 5564
5713 7326 7439 8827 9965
5th Prize Rs.100/-
0957 2303 3695 4511 4603
4871 6828 7087 7558 9784
6th Prize Rs.50/-
0035 1633 2832 4981 6680 8318
0135 1703 2988 5079 6759 8405
0253 1873 3006 5122 6799 8487
0571 1938 3170 5167 6850 8704
0828 1977 3320 5264 6903 8910
0865 2042 3587 5333 6972 8946
0904 2075 3605 5686 7020 8975
1013 2154 4009 5752 7243 9048
1175 2162 4015 5801 7273 9183
1215 2253 4456 5900 7297 9239
1302 2375 4548 5944 7343 9359
1305 2471 4664 6154 7648 9535
1322 2482 4825 6196 8012 9546
1422 2616 4827 6432 8061 9925
1424 2636 4954 6451 8071 9937
1471 2654 4978 6539 8190
1560 2731 4979 6575 8262

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 971925
2nd Prize Rs.7000/- 89767
3rd Prize Rs.3500/-
08582 12485 30292 37984 39311
59459 60023 64455 67453 70901
4th Prize Rs.200/-
1049 5279 5450 6136 6578
7509 8167 8257 9622 9858
5th Prize Rs.100/-
1802 2904 4062 4109 4418
5626 6072 6153 9437 9536
6th Prize Rs.50/-
0066 1575 3345 5155 6687 8579
0199 1583 3373 5175 6753 8864
0485 1994 3497 5210 6756 8917
0523 1995 3656 5314 6907 8953
0607 2298 3730 5349 6970 8956
0782 2359 3731 5511 7027 9074
0913 2361 3840 5558 7253 9127
0953 2584 3849 5588 7269 9242
0983 2669 4065 5618 7368 9281
1086 2895 4134 5700 7756 9305
1254 2903 4212 5818 7786 9412
1296 3162 4459 5832 7904 9576
1319 3187 4586 5889 8002 9681
1352 3191 4641 5992 8022 9703
1380 3197 4826 6049 8286 9714
1429 3306 5125 6061 8349
1566 3327 5140 6190 8575

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 823109
2nd Prize Rs.7000/- 79686
3rd Prize Rs.3500/-
30197 50230 55110 55520 62336
62450 70623 75802 81977 88374
4th Prize Rs.200/-
0541 0737 1081 2134 2458
3088 4072 7558 7922 9681
5th Prize Rs.100/-
0570 2428 2994 3680 5825
5826 6592 8854 9630 9818
6th Prize Rs.50/-
0143 2031 3466 5166 6633 9158
0410 2124 3477 5538 6778 9213
0588 2169 3612 5685 6782 9330
0631 2264 3708 5836 6890 9438
0827 2418 3740 5973 6905 9663
1137 2593 3951 5992 6957 9674
1177 2642 3996 6036 6976 9796
1215 2735 3998 6074 7057 9813
1224 2792 4063 6076 7075 9847
1312 2884 4326 6096 7877 9867
1315 2963 4436 6166 7921 9934
1335 3066 4582 6237 8100 9943
1611 3123 4586 6262 8116 9945
1619 3204 4771 6356 8215 9966
1826 3251 4839 6389 8529 9981
1839 3351 4862 6527 8583
1981 3457 4958 6564 8921

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 719701
2nd Prize Rs.7000/- 91760
3rd Prize Rs.3500/-
00849 09024 16086 21372 47078
48077 63326 82142 86687 87863
4th Prize Rs.200/-
0600 1759 3828 4654 4727
5199 5273 6852 7206 9181
5th Prize Rs.100/-
1712 1745 3372 3745 3876
4087 4622 7119 7381 7653
6th Prize Rs.50/-
0317 1705 3257 5608 7011 8442
0471 1774 3561 5753 7157 8773
0549 1917 3897 5774 7176 8930
0579 2019 3941 5886 7418 9090
0769 2108 4037 5888 7430 9118
0943 2116 4179 5907 7507 9149
0997 2200 4383 6039 7620 9175
1015 2202 4403 6042 7622 9211
1023 2532 4484 6117 7647 9214
1136 2576 4569 6214 7665 9273
1272 2642 4705 6402 7852 9314
1299 2659 4813 6414 7950 9500
1478 2733 4867 6581 8014 9516
1558 2898 5074 6762 8045 9536
1597 2994 5157 6780 8097 9793
1624 3044 5400 6923 8099
1667 3064 5410 7003 8195

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 275343
2nd Prize Rs.7000/- 76430
3rd Prize Rs.3500/-
01234 03493 11051 27333 44892
56475 64932 78500 84883 96338
4th Prize Rs.200/-
1235 1804 2168 3382 3702
5310 5483 8057 9709 9929
5th Prize Rs.100/-
1470 2578 2717 3467 3989
5027 5048 5195 6946 8792
6th Prize Rs.50/-
0167 1891 3107 4915 6379 8758
0305 1920 3119 4920 6615 8981
0361 1997 3200 4971 6965 9238
0452 2247 3404 5000 7048 9265
0648 2287 3504 5200 7159 9391
0871 2400 3583 5372 7165 9410
0919 2417 3617 5390 7282 9443
1002 2470 3648 5521 7467 9446
1084 2554 4031 5555 7501 9514
1205 2564 4043 5570 7509 9543
1225 2583 4058 5857 7573 9661
1295 2599 4303 5861 7626 9702
1474 2689 4363 5952 7695 9704
1482 2696 4632 6074 7859 9796
1552 2740 4792 6134 7976 9865
1606 2807 4834 6320 8570
1810 2970 4870 6371 8733

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 746802
2nd Prize Rs.7000/- 51696
3rd Prize Rs.3500/-
18059 21095 28354 40703 41774
51926 74890 90364 95759 97606
4th Prize Rs.200/-
0301 0899 0991 1617 1793
1979 3500 3652 5960 9560
5th Prize Rs.100/-
0181 2821 2836 3898 4179
4314 6071 8186 8242 8941
6th Prize Rs.50/-
0329 2132 2928 4641 5850 8037
0587 2194 2962 4666 5973 8104
0603 2196 2968 4729 6040 8120
0657 2264 3173 4781 6053 8150
0696 2303 3312 4807 6105 8166
0825 2321 3463 4841 6201 8332
0928 2429 3515 4921 6546 8522
1085 2431 3524 5031 6731 8573
1187 2462 3577 5076 6771 8595
1399 2585 3680 5167 6819 8760
1517 2608 3780 5242 7025 8775
1694 2743 3909 5254 7085 8955
1772 2754 3917 5308 7272 9069
1930 2762 4175 5321 7294 9181
1993 2788 4347 5503 7389 9353
2038 2825 4511 5508 7662
2126 2861 4543 5828 7737

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 139695
2nd Prize Rs.7000/- 85158
3rd Prize Rs.3500/-
17509 28543 39276 41195 41821
52113 52774 74443 85809 96265
4th Prize Rs.200/-
0459 1126 2650 3664 3762
6904 8933 9136 9673 9865
5th Prize Rs.100/-
1190 1616 4416 4512 4574
5493 6045 6583 8961 9769
6th Prize Rs.50/-
0021 1337 3509 5359 6788 8780
0147 1354 3571 5695 6852 8841
0201 1830 3640 5752 7055 9032
0285 2004 3652 5774 7162 9191
0382 2075 3659 5796 7301 9207
0625 2223 3876 5890 7569 9342
0847 2482 3883 5960 7692 9374
0946 2501 4239 5969 7792 9376
0977 2779 4301 6023 7798 9418
0985 2852 4661 6149 7895 9425
0997 2856 4670 6251 7903 9460
1021 2921 4712 6372 8073 9581
1070 2996 4910 6395 8100 9604
1128 3112 5006 6437 8106 9680
1157 3255 5306 6540 8109 9707
1270 3294 5324 6735 8331
1312 3308 5337 6761 8636

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 351329
2nd Prize Rs.7000/- 62822
3rd Prize Rs.3500/-
16844 27755 38492 49224 51932
62387 73216 84571 95613 95752
4th Prize Rs.200/-
0381 0973 4104 5950 6512
6869 8039 8790 9008 9279
5th Prize Rs.100/-
0815 1540 2069 2136 3818
5640 5859 7048 7754 7995
6th Prize Rs.50/-
0107 1916 2896 5018 7479 9074
0115 1959 3018 5035 7661 9088
0225 2071 3120 5073 7863 9099
0333 2109 3251 5101 8150 9157
0348 2143 3408 5117 8194 9238
0425 2146 3958 5237 8266 9255
0626 2176 4032 5519 8316 9282
0734 2181 4038 5648 8357 9433
1065 2192 4080 5913 8417 9551
1135 2221 4213 6115 8545 9596
1414 2348 4272 6387 8568 9637
1468 2501 4551 6501 8637 9716
1552 2507 4692 6636 8778 9726
1714 2548 4827 6803 8801 9798
1788 2733 4863 6808 8822 9989
1800 2860 4917 6887 8874
1817 2888 4928 6985 8900


# ప్రత్యేక రైళ్లు

>> నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**సికింద్రాబాద్-బరంపురం ప్రత్యేక రైళ్లు :**

సికింద్రాబాద్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07027 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 06 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి శుక్రవారాల్లో రాత్రి 8:15 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, శనివారం మధ్యాహ్నం 2:45 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచిసికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07028 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 07 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో సాయంత్రం 4:45 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి మరుసటిరోజు ఆదివారం 11:35 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గం మధ్యలో నల్గొండ, మిర్యాల గూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వా, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలస, సోంపేట, ఇచ్ఛాపురం, స్టేషన్లలో నిలుస్తాయి.

**సీమాంధ్ర మీదుగా భువనేశ్వర్-బెల్గాం ప్రత్యేక రైళ్లు :**

సీమాంధ్ర మీదుగా భువనేశ్వర్ నుంచి బెళగాని వెళ్లే నెంబర్ 02813 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 09 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో సాయంత్రం 7:15 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి సోమవారం తెల్లవారుజామున 3:00 గంటలకు బెళగావి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెళగావి నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్02814 ప్రత్యేక రైలు ఈ నెల 09 నుంచి డిసెంబర్ 02 వరకు ప్రతి సోమవారం 2:30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖుర్దారోడ్, బరంపురం, పలస, శ్రీకాకుళం, విజయనగరం, పెందుర్తి, దువ్వా, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నంద్యాల, డోన్, గుంతకల్లు, బళ్లారి, తోరణగల్లు, హోస్పేట్, మునిరాబాద్, కొప్పల్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, ఆల్నావార్, లోండా స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్-విశాఖపట్నం ప్రత్యేక రైళ్లు :**

సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 07097 ప్రత్యేక రైళ్లు ఈ నెల 08 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారం సాయంత్రం 4:35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 6:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07098 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 09 నుంచి డిసెంబర్ 02 వరకు ప్రతి సోమవారం రాత్రి 7 : 50 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 11 : 15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడలో నిలుస్తాయి.

# రైళ్ల పునరుద్ధరణ

>>రైలు సర్వీసులు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ వెళ్లే రైళ్లను వరంగల్ మీదుగా పంపిస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే రైళ్లను వరంగల్ మీదుగా పంపిస్తున్నారు. రైల్వే ట్రాక్ గాలిలో వేలాడుతుండగా రైల్వే అధికారులు, సిబ్బంది శ్రమించి ఈ పనులు చేపట్టారు. ఆఫ్‌లైన్‌లో సర్వీసులను పునరుద్దరించామని, డౌన్‌లైన్లో బుధవారం అర్ధరాత్రికి పనులు పూర్తి చేస్తామని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు.

# కాల్పుల్లో మృతి

>> అలియాస్ జగన్ అలియాస్ రణధీర్ మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందరాజన్, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్ మీడియాకు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టులపై రూ.60లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. మృతుల వివరాలు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు రణధీర్ అలియాస్ మాచర్ల ఏసోబు, శాంతి, పీఎల్ సభ్యురాలు మడకం సుశీల, ముచికి గంగీ, మాద్వీ, కోస లలిత, కవిత, మర్రం హిడ్మే, కమలేష్ ఉన్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్‌లో భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని నిరంతరం కూంబింగ్ జరుగుతుందని తెలిపారు.

**ముగిసిన ఉద్యమ కెరటం**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబు దంతెవాడ జీజాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందడంతో మావోయిస్టుల్లో నిస్తేజం అలుముకుంది.

# మళ్లీ అల్పపీడనం

>> వాడలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆంధ్రాతో పాటు సరిహద్దుల్లోని తూర్పు, ఉత్తర తెలంగాణాలోను భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఇప్పటికే పలు చోట్ల వర్షాలుప్రారంభమయ్యాయి. దీంతో రైతులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విజయవాడ, ఎన్టీఆర్‌జిల్లా, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల్లో ఉదయం సన్నపాటి వర్షాలు పడ్డాయి.

# పింఛన్ 'డ్రా'

>> బ్యాంకులతోమాత్రమే ఒప్పందాలు కలిగి ఉన్నాయి. పింఛన్‌ప్రారంభ సమయంలో పింఛన్‌దారులు ధృవీకరణకోసం సంబంధిత బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. సెంట్రలైజ్డ్ విధానంవల్లబ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం తప్పుఉంది. ఈకొత్త వ్యవస్థతో పింఛన్ పంపిణీలో ఖర్చుసైతం తగ్గుతుందని ఈపిఎఫ్ఒ భావిస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 05-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
విదియ మ.12.21,
ఉత్తర ఉ.6.13,
వర్జ్యం మ.3.44-5.33
దు.ఉ.10.10-11.00, 2) మ.3.08-3.58,
శుభసమయం : ఉ.7.30-8.10,
2) సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. రుణ ఒత్తిడులనుండి బయటపడతారు.

**వృషభం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు. తండ్రిద్వారా ఆస్తి లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**సింహం :** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటాబయిటా ప్రోత్సాహం.

**కన్య :** పెండింగ్‌లో పడిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ఊహించని సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**మకరం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహన సౌఖ్యం.

**కుంభం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** అందరిలోను ప్రత్యేక గుర్తింపు పొందుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-9Pg3exHMNWJQEKC.qxd:05-9Pg3exHMNWJQEKC.qxd 01/01/01 8:48 AM Page 1



## తెలుగు రాష్ట్రాలకు జస్టిస్ ఎన్వి రమణ విరాళం

**విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో వరద భాధితుల సహాయార్థం సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ విరాళం అందచేశారు. తెలుగు రాష్ట్రాలకు చెరో రూ.10 లక్షల విరాళం ప్రకటించిన ఆయన ఢిల్లీలో ఏపీ,తెలంగాణ భవన్‌ల రెసిడెంట్ కమిషనర్లకు చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. సమాజం కోసం అందరూ ముందుకు వచ్చి ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజలను ఉదారంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల వితరణ ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు నెలలో ఒక్క రోజు బెసిక్ జీతాన్ని వరద సహాయ నిధికి ఇవ్వాలని నిర్ణయించారు.ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వానికి తెలియచేసారు. వారిని సీఎం చంద్రబాబు నాయుడు, డి.సీఎం పవన్ కల్యాణ్‌లు ప్రత్యేకంగా అభినందించారు. సహాయక చర్యల్లో ఉద్యోగులు స్వచ్ఛంధంగా పాల్గొనడమే కాకుండా ఆర్థికంగా అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.



ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

## వరద బాధితులకు స్వయంగా ఆహార పదార్థాలు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ చిట్టి నగర్ బుడమేరు ముంపు ప్రాంతాల్లో బాధితులకు ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి. ముంపులో ఉన్న నివాసాలకు స్వయంగా వెళ్లి ఆహార పదార్థాలు తాగునీరు ,పాలు అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు ఆటోలో ముంపు ప్రాంతాల శివారు ప్రాంతాల పర్యవేక్షణకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు. ప్రతి ఇంటికి ఆహార పదార్థాలు అందించే విధంగా ప్రత్యేక చర్యలు. ట్రాక్టర్, ఆటో, ద్విచక్ర వాహనాలు, నడక మార్గంలో బాధితుల నివాసాలకు నేరుగా వెళ్తున్న మంత్రి అచ్చెన్నాయుడు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సాయం చేరాలని ఆదేశాలు, ప్రత్యక్షంగా పరిశీలించారు. వారికి అవసరమైన సహాయక చర్యలను స్వయంగా అందించే దిశలో ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.ముంపు ప్రాంతాల్లో ప్రజలందరికీ ఆహారం పదార్థాలు అందించే విధంగా చర్యలు చేపట్టారు.వరద నీరు ఇంకా ఉన్న ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అందరికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు.వరదలు తగ్గుముఖం పట్టేవరకు వారిని పునరావాస శిబిరాల్లో ఉంచుతామన్నారు.

# తిరుమల సమాచారం

## అన్ని టిటిడి ఆలయాల్లో తిరుమల లడ్డూలు

### - భక్తులనుండి అనూహ్యస్పందన



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల కోరిక మేరకు దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాలు, పలు ఆలయాల్లో స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలు ప్రారంభమైందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. గత నాలుగురోజులుగా చేపట్టిన నూతన విధానంలో ఆయా ప్రాంతాల్లో భక్తుల నుండి అనూహ్యస్పందన వస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అనేక చోట్ల లడ్డూప్రసాదాలు ఈనెల 2వతేదీ 50వేలు, 3వతేదీ 13వేలు, 4వతేదీ 10వేల లడ్డూలు విక్రయాలు జరిగాయన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన నందిని నెయ్యి లారీ తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ ఎస్.శ్రీధర్‌తో కలసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు తిరుమల లడ్డూప్రసాదాన్ని టిటిడి స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నట్లు చెప్పారు. టిటిడి స్థానిక ఆలయాలు తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయం, తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ హిమాయత్‌నగర్, జూబ్లీ హిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు,వేలూరులోని సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు చేస్తున్నామన్నారు. భక్తులు లడ్డూలకోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఆయా ప్రాంతాల్లోని భక్తులు స్వామివారి లడ్డూప్రసాదాలు పొందవచ్చని ఇఒ శ్యామలరావు తెలిపారు.

## రేపు మధ్యాహ్నం డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 6వతేదీ శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి 2.50గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ శ్యామలరావుతో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## గురువులకు గురువు డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్

### -నేడు ఉపాధ్యాయ దినోత్సవం

**తొట్టంబేడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** నేడు సమాజనిర్మాణానికి తోడ్పడుతున్న ఉపాధ్యాయులకు నీరాజనం అర్పించే సుదినం గురుపూజోత్సవం. టీచర్స్‌డే. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న గురుపూజా దినోత్సవాన్ని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. మౌనంగానే ఎదగమని మొక్కనీకు చెబుతుంది..ఎదిగిన కొద్దీ ఒదగమనీ అర్థమందులో ఉంది. అన్నాడో కవి..ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలనే అర్థం చెబుతోంది ఆవాఖ్యం. తల్లి, తండ్రి, తర్వాత గురువుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అందుకే 'గురుబ్రహ్మ, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరా, గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైశ్రీ గురవేనమః' అన్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువును మరిచిపోతే కన్న తల్లిదండ్రులను మరిచిపోయినట్లే. అలాంటి గురువును ఎల్లవేళలా గుర్తించుకుని ఆయనకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నారు. ఆయనే డాక్టర్ సర్వేపల్లి.రాధాకృష్ణన్. ఈయన భారత మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా పదవులు అలంకరించారు. సర్వేపల్లిరాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888తో మద్రాసు రాష్ట్రంలోని తిరుత్తణిలో సర్వేపల్లి.వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం అంతా తిరుత్తణి, తిరుపతిలోని లూథరన్‌మిషన్‌లో సాగింది. మద్రాసుక్రిష్టియన్ కళాశాలలో పట్టభద్రుడయ్యాడు. పట్టభద్రుడవగానే ప్రొపెసర్‌గా ఉద్యోగం సాధించారు. అనంతరం వేలూరుకు చెందిన శివకామమ్మను వివాహం చేసుకున్నారు. మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా 1909లో చేరారు. విద్యతో మాత్రమే ఒకసమాజం దృఢంగా నిర్మించబడుతుందని త్రికరణశుద్ధిగా నమ్మినవారు రాధాకృష్ణన్. భారతీయ దౌత్యవేత్త, స్కాలర్‌గా, దేశాధ్యక్షుడిగా అన్నింటికంటే మంచి బోధకుడిగా జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించిన మహనీయులు రాధాకృష్ణన్. గురువు లకు గురువుగా పేరు పొందిన ఆయన ఏఫ్రిల్ 17, 1975లో మృతి చెందారు.



టీచర్స్‌డే ఎలా వచ్చిందంటే.. రాధాకృష్ణన్ 1962లో భారత రాష్ట్రపతిగా పదవీప్రమాణం చేసిన సందర్భంగా కొంత మంది విద్యార్థులు, స్నేహితులు కలసి ఆయన పుట్టినరోజును ఘనంగా జరిపేందుకు అనుమతిని కోరగా, తన పుట్టిన రోజును ప్రత్యేకంగా జరిపేందుకు బదులుగా ఆరోజును 'ఉపాధ్యాయులరోజు'గా జరుపుకుంటే తనకు చాలా సంతోషంగా ఉంటుందని ఆయన సూచించారు. ఉపాధ్యాయ వృత్తికి డాక్టర్ రాధాకృష్ణన్ ఎంత ప్రాధాన్యత ఇచ్చారో దీన్ని బట్టి అర్థమవుతోంది. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5ను గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నాం. తాము ప్రభావితం చేసే విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దగల శక్తి ఉపాధ్యాయుల్లో ఉంది. ఎందుకంటే గురువు వద్ద నేర్చుకున్న పాఠాలు, విలువలు, విద్యార్థుల జీవిత పర్యంతం నిలచి ఉంటాయి. అందుకే మన ఉపాధ్యాయులను ఎప్పుడూ గౌరవించాలి. అలాగే విద్యార్థుల ఉన్నతిపట్ల గురువులు చూపుతున్న శ్రద్ధాసక్తులను సమాజం కూడా ప్రోత్సహించాలి. తమకు విద్యనేర్పే గురువులను చూసినపుడు కలిగే భావోద్వేగాలు అనిర్వచనీయాలు. ఏది ఏమైనా సమసమాజ నిర్మాణానికి పౌరులను తయారుచేస్తున్న గురువులకు శిరస్సువంచి నమస్కరిస్తు 'ప్రభాతవార్త' ఉపాధ్యాయు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## పునరావాస కార్యక్రమాలు వేగవంతం చేయాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** వరద బాధితులకు సత్వరం తాగునీరు,పాలు అందించాలని అధికారులను రాష్ట్ర సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు.వరద పీడిత ప్రాంతాల్లో చిరుజల్లు పడుతున్న నేపథ్యంలో ఆహారం తాగునీరు పాలు వేగవంతంగా పంపిణీచేయాలి.ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా పాలు,మంచినీరు,ఆహార పదార్థాలు అందాలి శాఖలతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వరద ముంపు నివారణ చర్యల్లో సాంకేతిక విభాగానికి సంబంధించిన అధికారులు ముందుండాలని కోరారు.ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో సహాయక చర్యలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరుగుతున్నాయని మనవంతుగా అందరూ సహకరించాలని ఆదేశించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి ఒక నెల జీతం విరాళంగా ఇచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ.సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తుల నేపథ్యంలో పుట్టిన రోజు వేడుకలను రద్దు చేసుకుని శాసనసభాపతి ముఖ్యమంత్రి సహాయనిధికి ఒక నెల జీతం విరాళం విరాళంగా ఇచ్చారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తమ పుట్టినరోజును ఈ రోజు నర్సీపట్నంలో జరుపుకోవాలనుకున్నారు. అయితే,రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత విపత్తులపే దృష్టిలో ఉంచుకొని పుట్టిన రోజు వేడుకలనురద్దు చేసుకొని,సిఎం సహాయనిధికి ఒక నెల జీతం మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. అంతేకాకుండా,ప్రతి ఒక్కరికి సిఎం సహాయనిధికి తమ సామర్థ్యానికనుగుణంగా సమాయం అందచేయాలని గౌరవ శాసనసభాపతి విజ్ఞప్తి చేశారు.

## తీరప్రాంత రక్షణ కోసం షార్ చుట్టూ సాగర్ కవచ్



సాగర్ కవచ్‌లో పాల్గొన్న భద్రత సిబ్బంది

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట సమీపంలో తీరప్రాంత రక్షణకు సాగర్ కవచ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బుధ, గురువారాలలో ఈ గస్తీ కొనసాగుతుంది. శ్రీహరికోట తీరంలోని మెరైన్ పోలీసుస్టేషన్, నాయుడుపేట, గూడూరు సబ్ డివిజన్ పోలీసు బృందాలతో పాటు కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు ఇందులో పాల్గొంటున్నారు. షార్‌కు దగ్గరగా సముద్రం, పులికాట్ సరస్సు ఉన్నాయి. అక్కడికి వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారితో పాటు సూళ్లూరుపేట రైల్వేస్టేషన్, మరికొన్ని జల రవాణా మార్గాల దగ్గర గస్తీ ఏర్పాటు చేశారు. అత్యంత భద్రతా ప్రదేశమైన షార్‌ను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం గుర్తించి అన్ని విభాగాల భద్రత దళాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. బుధవారం అనేక కీలక ప్రాంతాల్లో పోలీసులు నిఘా ఉంచగా, గురువారం మరిన్ని ప్రాంతాల్లో ఈ గస్తీ కొనసాగనుంది.

## రోగులకు మెరుగైన వైద్యసౌకర్యం

### - బర్డ్ఆసుపత్రిని మరింతగా తీర్చిదిద్దుతాం: ఇఒ శ్యామలరావు

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాలుగా ఆస్పత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించడమే లక్ష్యంగా పనితీరు సాగుతుందని, బర్డ్ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సేవా భావంతో సేవలందిస్తున్నారని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. కాళ్ళు, చేతులు కోల్పోయిన వారికి అత్యాధునికంగా ఆర్టిఫిషియల్ పరికరాలు తయారు చేసి అమర్చుతున్నామన్నారు.


నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా
(భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ యొక్క స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ)

**ఎంట్రీల కొరకు పిలుపు**

**24వ భారత్ రంగ మహోత్సవం, 2023 (భారతదేశం యొక్క అంతర్జాతీయ రంగస్థల ఉత్సవం)**

2025 ఫిబ్రవరి, న్యూఢిల్లీలో మరియు దేశంలోని ఇతర నగరాలలో జరుగనున్న 24వ భారత్ రంగ మహోత్సవం-ఇండియా యొక్క అంతర్జాతీయ రంగస్థల వేడుకలో పాల్గొనడానికి ప్రతిపాదనలను నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఆహ్వానిస్తోంది. ఆసక్తిగల రంగస్థల గ్రూప్‌లు/డ్రామా సంస్థలు/థియేటర్ నిర్వాహక వ్యవస్థలు/ఇండియాలోను మరియు విదేశాలలోని దర్శకుల నుండి ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు కోరబడుతున్నవి.

సవివర సమాచారానికి మరియు దరఖాస్తు ఫారానికి దయచేసి NSD వెబ్‌సైట్ www.nsd.gov.in దర్శించండి. (05 సెప్టెంబర్, 2024 నుండి లింక్ యాక్టివేట్ చేయబడుతుంది)

దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 30వ సెప్టెంబర్, 2024

ఎంక్వైరీ:
ఫోన్: 011-23073647, 011-23031116
వెబ్‌సైట్: www.nsd.gov.in

CBC 09130/12/0006/2425


## వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు

### ముఖ్యమంత్రికి చెక్కులు, నగదు అందజేసిన ప్రముఖులు, సంస్థలు

### విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు



వరదబాధితుల కోసం సీఎం చంద్రబాబుకు రూ.కోటి విరాళం అందిస్తున్న బీఎస్ఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎండీ బలుసు శ్రీనివాసరావు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రజలకు ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో విరివిగా విరాళాలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు అనేక మంది వ్యక్తులు, సంస్థలు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రిని కలిసి పలువురు విరాళాలు అందించారు. బీఎస్ఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎండీ బలుసు శ్రీనివాసరావు రూ.1కోటి, సినీ నిర్మాత అశ్వనీదత్ రూ.25 లక్షలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రూ.25 లక్షలు, సిద్ధార్థ వాకర్స్ క్లబ్ రూ.5 లక్షలు, టీడీపీ మహిళా నాయకురాలు రాయపాటి శైలజ రూ.5 లక్షలు, డాక్టర్ ఐ.నలినీ ప్రసాద్ రూ.1లక్ష, పొట్లూరి విజయ్‌కుమార్ రూ.1 లక్ష, అల్లూరి అచ్యూతరామరాజు రూ.1లక్ష, వల్లభనేని రవి రూ.1 లక్ష విరాళం అందించారు. ఈ మేరకు సంబంధిత చెక్కులు, నగదును సీఎం చంద్రబాబు నాయుడును కలిసి అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తమవంతు సాయం అందించామని దాతలు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ముందుకొచ్చి తమ దాతృత్వాన్ని చాటుకొని విరాళాలు అందించినందుకు దాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదు. ఇలాంటి రాజకీయ నేరస్తులను తప్పుడు ప్రచారం చేసేవారిని సంఘ బహిష్కరణ చేయాలి. వైకాపాలాంటి పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదు. సాయం చేయకపోగా నిందలేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల కోసం నేను యజ్ఞం చేస్తుంటే వైకాపా నేతలు రాక్షసుల్లా అడ్డం పడుతున్నారు. ప్రజలకు సేవ చేస్తూ రాక్షసులతో యుద్ధం చేయాల్సి వస్తోంది. ఇకనైనా బురద చల్లడం ఆపి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కేంద్రమంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడాను వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరా. విజయవాడ అమరావతి ముంపు బారిన పడకుండా కార్యాచరణ రూపొందిస్తాం. వరద బాధితులను బోట్లలో తీసుకెళ్లడం కోసం డబ్బులు అడిగితే అరెస్టు చేసి కేసులు పెడతాం. ప్రైవేటు బోట్ల వాళ్లు కూడ డబ్బులు వసూలు చేయొద్దని చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుకుండా ఉండేలా ప్రణాళిక రూపొందించామన్నారు.

## గుంతకల్లు-చిక్ జాజూర్ పాసింజర్ నాలుగు వారాల పాటు మళ్లీ రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** అనంతపురం, కర్నూలు జిల్లా వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే గుంతకల్లు- చిక్‌జాజూర్- గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులను మరో నాలుగు వారాలపాటు రద్దుచేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే జోన్‌లోని చిక్‌జాజూర్-రాయదుర్గం సెక్షన్‌లో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు-చిక్‌జాజూర్- గుంతకల్లు మధ్య ప్రతి రోజు తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 08 నుంచి అక్టోబర్ 06 వరకు రద్దు చేశారు.



## నాణ్యమైన నెయ్యితోనే రుచికరమైన లడ్డూ

### - త్వరలో అత్యాధునిక లేబొరేటరీ - నందినినెయ్యిట్యాంకర్ల ప్రారంభోత్సవంలో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యమైన నెయ్యిద్వారా లడ్డూనాణ్యత పెరుగుతుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకోసమే నాణ్యత ఉన్న కర్నాటక నందిని డైరీ నుండి స్వచ్ఛమైన ఆవునెయ్యి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో నెయ్యి సరఫరాదారులు నాణ్యత, రుచి, వాసనలేని ఆవునెయ్యి సరఫరా చేశారని, దాని వినియోగంతోనే లడ్డూ నాణ్యత లేక పోయిందని స్పష్టం చేశారు. నెయ్యి నాణ్యత, రుచిని మెరుగుపరచడానికి టెండర్ షరతులను సవరించామన్నారు. కొత్తటెండర్ షరతు ప్రకారం డెయిరీలు నెయ్యిలో ఉడకబెట్టడానికి ముందు కొన్నిగంటల పాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్‌తో వెన్నని పక్వానికి తీసుకురావాలన్నారు. కర్నాటక కోఆపరేటివ్ మిల్క్ ప్రొడెక్ట్(నందిని నెయ్యి) ని ఆమోదించి, నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు ఇఒ శ్యామల రావు వివరించారు. తిరుమలకు ఇకనుండి నందిని నెయ్యిట్యాంకర్లుద్వారా నెయ్యి సరఫరా అవుతుందన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన నందిని నెయ్యి లారీ తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ ఎస్.శ్రీధర్,నందిని డైరీ లైజానింగ్ అధికారి మల్లికార్జున్‌రెడ్డితో కలసి వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇఒ శ్యామల రావు మాట్లాడుతూ నాణ్యతతో ఉన్న నందిని నెయ్యికొనుగోలుతో భక్తులకు మరింత రుచికరమైన లడ్డూలు తయారీ చేయడానికి వీలుకలిగిందన్నారు. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024- 25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్నారు. నాణ్యతతో కూడిన ఆవునెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేసి, లడ్డూ ప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తారు.


ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
అన్సారి నగర్, న్యూఢిల్లీ - 110 608
పరీక్షా విభాగం

**ప్రవేశ ప్రకటన నం. 107/2024**

F.No.AIIMS/Exam.Sec./Advt./4-5/(INI-CET-PG-Jan-25)/2024 తేది: 10.08.2024

**జనవరి 2025 సెషన్‌కు, PG కోర్సుల ప్రవేశానికి INI-CET**

AIIMS, న్యూఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టన్స్ కంబైన్డ్ ఎంట్రన్స్ టెస్ట్ (INI-CET) జనవరి 2025 సెషన్ PG కోర్సుల ప్రవేశానికి [MD/MS/M.Ch.(6 సంవత్సరాలు)/ DM(6 సంవత్సరాలు)/MDS] క్రింది షెడ్యూల్ ప్రకారం AIIMS యొక్క న్యూఢిల్లీ, మరియు ఇతర AIIMS, JIPMER పుదుచ్చేరి, NIMHANS బెంగళూరు, PGIMER చండీఘర్ & SCTIMST త్రివేండ్రం ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

అర్హతా ప్రమాణాలు కలిపిన పార్ట్-A ప్రోస్పెక్టస్ అప్‌లోడింగ్ యొక్క తేది: 05.09.2024

| దరఖాస్తుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | ప్రారంభ తేది | ముగింపు తేది |
|---|---|---|
| • రిజిస్ట్రేషన్ మరియు ప్రాథమిక సమాచారం | 05.09.2024 | 05.10.2024 (సా.5:00 గం.లకు) |
| • పరీక్ష యూనిక్ కోడ్ (EUC) యొక్క జనరేషన్ • దరఖాస్తు ఫాం యొక్క పూర్తి | 26.09.2024 | 18.10.2024 (సా.5:00 గం.లకు) |
| AIIMS వెబ్‌సైట్ పై అడ్మిట్ కార్డ్ యొక్క అప్‌లోడింగ్ | 04వ నవంబర్, 2024 (సోమవారం) | |
| పరీక్ష యొక్క తేది | 10వ నవంబర్, 2024 (ఆదివారం) | |

సవివర సమాచారానికి మరియు అన్ని తాజా అప్‌డేట్స్‌కు క్రమం తప్పకుండా వెబ్‌సైట్ www.aiimsexams.ac.in దయచేసి వీక్షించండి.

PAAR CBC 17112/11/0032/2425 అసిస్టెంట్ కంట్రోలర్ (పరీక్షలు)



pnb Housing Finance Limited
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
బ్రాంచి కార్యాలయం: #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జువెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010

తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

[illegible]

| క్ర. సం. | రుణ అకౌంట్ | రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు పేరు చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి | డిమాండు నోటీసు తేది | డిమాండు నోటీసు తేది నాటికి O/s మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | HOU/ VJWD/ 0916/ 318859 B.O.: విజయవాడ | [illegible] | N.A. | [illegible] | 20-08-2024 | రూ.29,90,260/- [illegible] 20-08-2024 నాటికి బకాయి |

ప్రదేశం: విజయవాడ, తేది: 04.09.2024 అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

వార్త

నేర్చుకున్న దాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

-ఆల్బర్ట్ కామూ

# మాటల్లోనే మహిళా భద్రత!

భారతదేశం సంస్కృతీ సంప్రదాయాలకు పుట్టినిల్లు అని పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా భద్రత విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నా చట్టాలు కానీ, ఏ అధికారులు కానీ తమ ఏమీ చేయలేరనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ప్రేమించలేదనే నెపంతో యువతులను గొంతు కోసి చంపే సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. పోలీసులు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నా ఈ సంఘటనలు రానురాను పెరిగిపోతున్నాయి. ఇక చిన్నారులపై అత్యాచారాలు, హత్యలకు అంతే లేకుండాపోతున్నది. గత నెలలో కోల్‌కత్తా మెడికల్ కాలేజీలో పీజీ ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా కలవరం సృష్టించింది. వేలాదిమంది విద్యార్థులు,వైద్యులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. రోజుల తరబడి అత్యవసర సేవలు తప్ప మిగిలిన సేవలన్నీ నిలిచిపోవడంతో రోగులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎట్టకేలకు నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని కేంద్ర పెద్దలు హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా విరమించారు. మరొక పక్క ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ ఆ కాలేజి ప్రిన్సుపాల్‌ను అరెస్టు చేసింది. ఇంకొక పక్క ఆ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆయనను సస్పెండ్ చేసింది. ఇదంతా ఒక ఎత్తు అయితే మహిళలపై జరుగుత్ను నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు నడుం కట్టిన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇలాంటి నేరాలకు పాల్పడితే ఏకంగా మరణశిక్ష విధించే విధంగా రూపొందించిన చట్టానికి ఆ రాష్ట్ర శాసన సభ మంగళవారం ఏకగ్రీవంగా ఆమోద ముద్రవేసింది. అపరాజిత మహిళ, బాలల (పశ్చిమ బెంగాల్ చట్టాలసరవణ)బిల్లు-2024ను రాష్ట్రన్యాయ శాఖామంత్రి శాసనసభలో ప్రవేశపెట్టారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడి వారి మరణానికి లేదా, జీవచ్ఛవంలా మారడానికి కారణమైన దోషులకు మరణశిక్ష లేదా పెరోల్‌కు వీల్లేకుండా యావజీవ కారాగార శిక్ష విధించేలా అపరాజిత బిల్లులో రూపొందించారు. అలాగే మహిళలపై నేరాల కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తిచేసి సత్వరమే తీర్పు వచ్చేలా బిల్లులో నిబంధనను రూపొందించారు. గతంలో కూడా చట్టాలు ఎన్నో వచ్చాయి. నిర్భయ చట్టంతో ఈ నేరాలు తగ్గుముఖం పడతాయని ఆశించారు. తగ్గడం అటుంచి ఆ తర్వాత కూడా పెరిగిపోతున్నాయి. ఇక్కడా, అక్కడా అని కాదు దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో కూడా వీటికి అంతేలేకుండాపోతున్నది. మొన్న ఆరేళ్ల చిన్నారిపై ఒక కామాంధుడు పాశవికంగా అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటన కలవరం కలిగిస్తుంది. ఒక రేకుల షెడ్డు కింద తల్లిపక్కన నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను ఈ కామాంధుడు అర్ధరాత్రి ఎత్తుకెళ్లాడు. మెలుకువ వచ్చి చూసేసరికి పక్కన ఉండాల్సిన పెద్దకుమార్తె కన్పించకపోవడంతో చుట్టుపక్కల వారిని నిద్రలేపి సమాచారం ఇచ్చింది. సిసికెమెరాల్లో ఫుటేజిని పరిశీలించడంతో ఆ చిన్నారిని ఒక వ్యక్తి ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. మరుసటి రోజు ఉదయం ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న పొదల్లో చిన్నారి విగత జీవిగా కన్పించింది. నిందితుడు ఆమెను శారీరకంగా హింసించిన ఆనవాళ్లు గుర్తించారు. కాళ్లు చేతులు విరిచినట్లు పాలిపోయి ఉన్నాయి. రక్తపు మడుగులో విగతజీవిగా కన్పించిన బిడ్డను చూసి తల్లిదండ్రులు విలవిల్లాడారు. అయితే నిందితుడు చిన్నారిని భుజంపై ఎత్తుకెళ్లిన దృశ్యాలను గుర్తించిన పోలీసులు వాటి ఆధారంగా బీహార్‌కు చెందిన యువకుడిని అరెస్టు చేశారు. అఘాయిత్యానికి పాల్పడిన ఆ రాక్షసుడు గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. నేరాన్ని అంగీకరించడంతో అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇలాంటి సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా తరచుగా జరుగుతున్నాయి. మొన్న తెలంగాణాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన పోలీసు స్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహిళను రివాల్వర్‌తో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో విచారణ అనంతరం ఆయనను అరెస్టుచేశారు. ఆ తరువాత ఉద్యోగం నుండి తొలగించారు. అంతకుముందు విజయవాడలో నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణ సంఘటన జరిగింది. మానసిక వికలాంగులైన ఒక యువతిని ఇరుకుగదిలో బంధించి దాదాపు ముప్ఫైగంటలకు పైగా ముగ్గురు కిరాతకులు అత్యాచారం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒంటరిగావెళ్లుతున్న ఆదివాసి మహిళపై లైంగిక దాడికి యత్నించినప్పుడు ఆమె ప్రతిఘటించడంతో తీవ్రంగా గాయపరిచి చనిపోయిందని భావించి పరారయ్యాడు. అది ప్రమాదవశాత్తు చనిపోయి ఉంటుందని పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కానీ ఆమె స్పృహకు రావడంతో జరిగిన సంగతి చెప్పడంతో పోలీసులు కేసు నమోదుచేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు నిరాటంకంగానే జరుగుతున్నాయి. చట్టాలన్నా అది అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకుండాపోతున్నాయి. బెంగాల్ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ఆహ్వానించ తగిందే. కానీ ఏమేరకు అమలౌతుందోననేది అనుమానుమే. చట్టాలు తెచ్చి చేతులు దులుపుకొంటే లక్ష్యాన్ని సాధించలేమనే విషయం ఎన్నోసార్లు రుజువు అవుతూనే ఉంది.

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.



జాన్సన్

నిజాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. అప్పుడు అబద్ధాలను ఆశ్రయించాల్సిన అవసరమే ఉండదు.



జి. ఇలియట్

## ప్రజావాక్కు



### రాజకీయం చేయవద్దు

**తెలుగు** రాష్ట్రాలలో వరదలు సృష్టించిన బీభత్సం ఊహకుఅందనిది. ప్రకృతి ప్రకోపానికి ప్రజలు విలవిలాడిపోయారు. ఇలాంటి ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు శరణార్థులను ఆదుకొని, వారికి తగిన సహాయం చేయాలి. అంతేకాని ఈ సమయంలో రాజకీయం చేయడం తగదు. నేడు కొందరు ప్రకృతి విపత్తును కూడా రాజకీయానికి వాడుకుంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. కోట్లాది రూపాయాలను వెనకేసుకున్న వీళ్లు ఒక్క రూపాయి కూడా బాధితులకు సహాయం చేయడానికి వీరి మనసు అంగీకరించదు. వీరి పని ఎంతసేపూ ఎదుటివారిని విమర్శించడమే. చేతనైతే సహాయం చేయండి. మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడండి. అంతేకాని నోటికొచ్చింది వాగుతూ వరద సహాయ చర్యలకు ఆటంకం కలిగించవద్దని ప్రజలు వేడుకుంటున్నారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మహిళలను గౌరవించండి

**కెటిఆర్** మహిళలను కించపరుస్తూ మాట్లాడారనే విషయంపై రెండు పార్టీల మధ్య పెద్ద యుద్ధం జరిగింది. ఒకర్నొకరు తిట్టుకున్నారు, కొట్టుకున్నారు. చివరికి పరిస్థితి కెటిఆర్ క్షమాపణలు చెప్పేదాకా వెళ్లింది. క్షమాపణలు చెప్పడానికి వెళ్లిన చోట కూడా ఇరుపార్టీల వారు గొడవ పడ్డారు. విమర్శించుకున్నారు. దాడు లు చేసుకున్నారు. నోటిదురుసుతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం తరువాతక్షమాపణలు చెప్పడమెందుకు ఇదంతా. మనిషి హుందాగా కనిపించడంకాదు. ప్రవర్తన హుందాగా ఉండాలి.

-మిథునం, హైదరాబాద్

### దేశానికే గర్వకారణం

**మనదేశం** పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో కొంత నిరాశ పరిచింది. కానీ ఇప్పుడు తాజాగా పారా ఒలింపిక్స్‌లో క్రీడలు ఉత్సాహానిచ్చేవిగా ఉన్నాయి. ముఖ్యంగా క్రీడాకారులు ఎంతో శ్రమించి దేశానికి బంగారు పతకం సాధించారు. ఇది దేశానికే గర్వకారణం. దివ్యాంగులైన మనోబలంతో పట్టుదలతో విజయాన్ని సాధించారు. ఇది ముమ్మాటికీ అద్భుతం. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రతిఫలంగౌరవంఇవ్వాలి. వీరికి ఘనస్వాగతం పలకాలి. వీరిని చూసి మరికొందరు స్ఫూర్తిని క్రీడలలో రాణించాలి.

-శ్రేష్ఠి శేషగిరి, సికింద్రాబాద్

### చెత్త కుప్పలతో జనానికి తిప్పలు

**వర్షాలు** మరోవైపు పారిశుధ్య నిర్వహణలో లోపాలు వెరసి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రోడ్లపక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. కొద్ది మంది మాత్రమే ఇళ్లలో చెత్త డబ్బాలు వాడుతున్నారు. ఎక్కువ మంది ఇళ్లలోని తడి, పొడి చెత్తను తీసుకొచ్చి రోడ్లపై, మురుగు కాలువలలో పడేస్తున్నారు. పలుప్రాంతాల్లో చెత్తను సేకరించే వాహనాలు నిత్యం రాకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. వర్షాలు కురుస్తుండడంతో వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వ్యాప్తి చెందడమేకాక, దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయి. ఇంటింటా ప్రతిరోజూ చెత్త సేకరణ జరగాలి. అలాగే చెత్త పారవేయడంపై ప్రజారోగ్య అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బాధితులను ఆదుకోండి

**కష్టాలు** రవాలని ఎవరూకోరుకోరు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు 2019కి ముందు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖపట్నం హుదూద్ తుఫాన్ సమయంలో విశాఖపట్నం పునర్నిర్మాణానికి ఆయన అనుసరించిన తీరు ప్రశంసనీయం. ఇప్పుడు బెజవాడ నగరం వరదలకు గురి అవుతున్న ఈ సమయంలో కూడా ఆయన ప్రజల పట్ల తీసుకొన్న బాధ్యత అద్వితీయం. ఇదే విధంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కూడా బాధ్యత తీసుకుని ఉంటే చాలా బాగుండేది. ఈ రోజు విజయవాడని అతలాకుతలం చేస్తున్న బుడమేరు బాధితుల కోసం సహాయ శిబిరాలు నెలకొల్పాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### దుష్ట రాజకీయాలు

**పశ్చిమ** బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆ రాష్ట్రంలో ఏదో ఒక ఘటన జరగటం దాన్నో సాకుగా చేసుకుని అధికార ప్రతిపక్ష నాయకులు పరస్పరం విమర్శించుకోవటం, కార్యకర్తలు వీధి రౌడీల్ల ప్రవర్తించడం, ఒకరిపై ఒకరు భౌతికదాడులు చేసుకుని గాయపడటం, మరణించడం జరుగుతోంది. రెండుపార్టీలమధ్య జరుగుతున్న యుద్ధంలో రాష్ట్రం అతలాకుతలం అవుతోంది. అక్కడ జరుగుతున్న హింస, అరాచకాలతో ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. ముఖ్య మంత్రి మమతా బెనర్జీకి ఢిల్లీలో ఉండే బిజెపికి చెందిన అగ్రనాయకులకి పొసగకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఇప్పటికైనా రెండుపార్టీల నాయకులు వైషమ్యాలకు స్వస్తి పలకాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# గురువు బోధనలే జ్ఞాన విత్తనాలు

**ఆచార్యులకు విలువ నివ్వని సంఘం ప్రాణం లేని దేహం లాంటిది సుమా. సమర్థుడైన గురువు లభిస్తేనే శిష్యుని జీవితానికి సార్థకత యోగ్యుడైన శిష్యుడు లభించకపోతే గురువందించే విద్యకు ప్రకాశం ఉండదు. ఎన్నో అవరోధాలు ఎదురైనా గాడి తప్పుతున్న సమాజాన్ని గాడిలో పెడుతూ, సమాజంలో నైతిక విలువలు పెంపొందించే క్రతువులో 'చెట్టు ఎండలో మాడి చల్లటి నీడను మనిషికి ప్రాణవాయువు ఇస్తున్నట్లే గురువు తన ప్రయాణం కొనసాగించాల్సిందే. ఆ ప్రయాణంలో గురువు గౌరవాన్ని పెంచడం కోసం ప్రభుత్వాలు, విద్యార్థులు సమాజం చేయూత ఇచ్చినప్పుడే గురుపూజోత్సవానికి సార్థకత.**



మేకిరి దామోదర్

ప్రపంచాన్ని నాగరికతవైపు నడిపించే సాధనం 'చదువు'ఒక్కటే. ఈ చదువును బోధించే 'గురువు' సమర్థుడైన వాడై ప్రశ్నకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను పురిగొలిపితే విద్యార్థుల్లో జ్ఞానార్జన, శాస్త్రీయ వైఖరి, సామాజిక స్పృహ పెరుగుతుంది. చదువు సక్రమంగా అబ్బాలంటేప్రశ్నించడం, పరిశోధించడం ఫలితాలకై, పరిష్కారాలకై పరితపించడం ఒక్కటే మార్గం. ప్రశ్నలు ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని రగిలిస్తాయి. నిష్ఠూరంగా ఉన్నా నిజాలు బయటపడి చైతన్యబాట పట్టిస్తాయి. నాటి నుండి నేటి వరకు అభివృద్ధి శిఖరాన్నంటిన నేటి టెక్నాలజీల జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యం ప్రశ్నించే తత్వాన్ని నేర్పిన గురువులదే. పూల కడుపున తేనె పోసెనెవ్వడో దాన్ని తీయు నేర్పు తుమ్మెదకు లభించినట్లే విద్యార్థికి జ్ఞానాన్ని నూరిపోసి, సృజనాత్మకత అనే తేనియను తీయు నేర్పు గురువుకు మాత్రమే దక్కింది. తల్లిదండ్రులు జన్మనిస్తే దానికి సార్థకత చేకూర్చేది గురువులు. విద్యార్థుల్లోని అజ్ఞానం అనే చీకట్లను పారదోలి విజ్ఞానం నింపి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతారు. అంతేకాదు తాను నిత్య విద్యార్థై బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ నువ్వు ఎవరివో నీకు తెలియచేస్తూ నిఖార్సైన పౌరునిగా ఎదగడానికి నిస్వార్థంగా దోహదపడతారు. సమాజ జీవనానికి చుక్కాని వంటివారు, విశ్వ సౌభాగ్యానికి పట్టుకొమ్మలు విద్యార్థులు, గురువులే. అందుకేఆచార్యులకు అత్యున్నత స్థానం కల్పించారు పెద్దలు, సమాజం. సమాజంలో అతి కష్టమైన పని పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం. ఇది సాధిస్తేనే ఉత్తమ సమాజం ఏర్పడుతుంది. అది గురుతర బాధ్యత మోస్తున్న గురువులకే సాధ్యం. అలా గురువు స్థానానికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5న ఆనాటి అవిభక్త మద్రాస్ రాష్ట్రంలో జన్మించారు. ఆయన ఉత్తమ ఉపాధ్యాయుడిగా, గొప్ప రచయితగా, తత్వవేత్తగా, ఆదర్శమూర్తిగా, మంచి నాయకుడిగా, భారత ఉపరాష్ట్రపతిగా, చివరగా భారతదేశ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయనకు అందని శిఖరం అంటూలేదు. విద్యావేత్తగా అందరి ప్రశంసలు అందుకున్నారు. భారత ప్రభుత్వం 'భారతరత్న' బిరుదుతో సత్కరించింది. అందుకే ఆయన జన్మదినాన్ని 'గురు పూజోత్సవం'గా జరుపుకుంటున్నాం. విద్యార్థుల్లో నిద్రాణమై ఉన్న శక్తులను మేల్కొలిపి జ్ఞానం, ఆనందాన్ని, మంచి భవిష్యత్తును నింపేది గురువులే. ప్రతి మనిషిలో నిక్షిప్తమై ఉన్న విశ్వజనీన భావాలను వెలికి తీసే విద్యను అందించే మంచి గురువులు తమ విద్యార్థుల విజయాల్లో చిరంజీవులై ఉంటారు. ఇలా వర్తమానం అనే అపురూప బహుమానాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి గురువులు, శిష్యులు. గురుశిష్యుల మధ్య పట్టరాని ఆనందం, అపారమైన ప్రేమ కలగలిపిన బోధన సాగినప్పుడే 'సృజనాత్మకత' పురి విప్పుకుంటుంది. అనేక వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలకు దారులుపడతాయి. పుష్పం నుంచి పరిమళాన్ని వేరు చేసి చూడలేం. అలాగే గురుశిష్య సంబంధం కూడా. గురువు మంచి మాటలు నేలపై పడిన విత్తనాలు లాంటివి. సమాజ ఎదుగుదలకు, చైతన్యానికి, మార్పుకు నాంది పలుకుతాయి.




ఆ మాటలు మకరందంలా ఉండాలి. అవి మనసును తట్టి విద్యార్థిని మహోన్నతుడిని చేస్తాయి. మెప్పించేవిగానో, నొప్పించేవిగానో కాకుండా మంచి వైజ్ఞానిక దృక్పథంతో మార్పును తెచ్చేవిగా, బుద్ధిని వికసింపచేసేవిగా ఉండాలి. బోధించే గురువు ఆర్తిని, ఆవేదనను మెదడుకు ఎక్కించుకోవాలి. నిష్ఠతో వినేశక్తిని కలిగి ఉండాలి. శిష్యుల మాటల తీరు శోధనాత్మకంగా, అభ్యుదయం, అధ్యయనం, సామాజిక స్పృహ కలిగి ఉంటే గురువులకు ప్రతిష్ట పెరుగుతుంది. గురువు చదువుతోపాటు స్ఫూర్తిని రగల్చి బోధించిన దాన్ని నేర్చుకునే, ఆచరించే సంస్కారం శిష్యులకు అలవర్చాలి. ఆధునిక రాజకీయాల్లో విద్యారంగంపై శ్రద్ధ లోపించడంతో పాటు, ప్రజల భాగస్వామ్యం పేరుతో రాజకీయాలు చొరబడటమే విలువల పతనానికి ముఖ్య కారణం. నేడు మద్యం పాలసీపై ఉన్న శ్రద్ధ, ప్రాధాన్యత విద్యారంగంపై, పాఠశాలల నిర్వహణ మీద లేకపోవడం చాలా దురదృష్టకరం. ఒకప్పుడు గురువే సర్వాధికారి. ఆ వృత్తిని అందరూ గౌరవించేవారు. ఇప్పుడు అధికారుల, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా, గుమస్తాగా చూస్తున్నారు. విద్యలో విఫల ప్రయోగాలతో విద్య నుండి గురువులను దూరంచేసి, విద్యను అంగడి సరుకును చేసి ఉచిత నిర్బంధ విద్య నుండి పాలకులు క్రమంగా తప్పుకుంటూ గురువును బలిపీఠం మీద కూర్చోబెట్టినారు. అయినా కాలం ఏదైనా పాలన ఎవరిదైనా సమాజ హితాన్ని కోరుకుంటాడు గురువు. కోట్లాది తల్లిదండ్రులు అల్లారు ముద్దుగా పెంచుకున్న వారి పిల్లల్ని మన చేతిలో ఉంచారని, అంతకన్నా ఆప్యాయంగా అక్కున చేర్చుకొని భిన్న వాతావరణంలో పెరిగిన పిల్లలను విశాల హృదయులుగా మారుస్తాడు. తన ఇంట్లో బాగా లేకపోయినా, ఒంట్లో బాగా లేకపోయినా పిల్లల్ని కంటికి రెప్పలా చూసుకుంటూ అధికారుల కోపాన్ని, తల్లిదండ్రుల తాపాలను తట్టుకుంటూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా పని చేస్తున్నారు. భూదేవిలా అన్నీ భరించి సమాజంలో విలువల కోసం పరితపిస్తున్నారు. పూర్వం గురువు కోసం వెతికేవారు. నేడు మంచి విద్యార్థులు లభించడం కష్టంగా మారింది. విద్యాలయాల్లో విద్యార్థులకు మానవతా విలువలుబోధించినప్పటికీ, కొన్ని కారణాలతో వారిలో క్రమశిక్షణ, భయభక్తులు శ్రద్ధాసక్తులు తగ్గిపోయి వ్యసనాలకు బానిసలై సమాజం గాడి తప్పుతుంది. విద్యార్థుల దశలో గురు బోధనలు విస్మరించి ఆ తర్వాత భగవంతుని నమ్ముకోవడం అంటే? చెంబులో ఉన్న నీళ్లను పారబోసి వర్షం నీళ్ల కోసం ఆరాటపడడం లాంటిదే. గురువు బోధనను శ్రద్ధతో అనుసరించి, ఆచరించేవాడే ఉన్నత స్థితికి చేరుకుంటాడు. అలా కాదని పెడచెవిన పెట్టి ఆయనపట్ల బోధన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు విద్యార్థి దశ దాటిన తర్వాత బాధపడతారు. గురువుకు బడితోనే బంధం సుగుణాలే ధనం, పాఠమే ప్రాణం. జ్ఞానానికి జన్మనిచ్చే ప్రసూతి గదే తరగతి గది. అజ్ఞానాన్ని దహనం చేస్తూ, జాతి భవితను నిర్మించే కర్మాగారం బడైతే, గురువులు అందులో కార్మికులు. సరైన నిర్ణయాలు తీసుకునే న్యాయస్థానం తరగతి గదే. ప్రశ్నలకు నిలయం. జవాబుల ఖజాన గురువే. ఆచార్యులకు విలువ నివ్వని సంఘం ప్రాణం లేని దేహం లాంటిది సుమా. సమర్థుడైన గురువు లభిస్తేనే శిష్యుని జీవితానికి సార్థకత యోగ్యుడైన శిష్యుడు లభించకపోతే గురువందించే విద్యకు ప్రకాశం ఉండదు. ఎన్నో అవరోధాలు ఎదురైనా గాడి తప్పుతున్న సమాజాన్ని గాడిలో పెడుతూ, సమాజంలో నైతిక విలువలు పెంపొందించే క్రతువులో 'చెట్టు ఎండలో మాడి చల్లటి నీడను మనిషికి ప్రాణవాయువు ఇస్తున్నట్లే గురువు తన ప్రయాణం కొనసాగించాల్సిందే. ఆ ప్రయాణంలోగురువు గౌరవాన్ని పెంచడంకోసం ప్రభుత్వాలు, విద్యార్థులుసమాజం చేయూత ఇచ్చినప్పుడే గురుపూజోత్సవానికి సార్థకత.

# రైతన్నకు కన్నీళ్లు మిగిల్చిన వాన

మోటె చిరంజీవి

గత కొన్ని రోజుల నుండి వర్షాలు, వడగళ్ల వానలు, ఈదురుగాలులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని రైతాంగానికి తీరని నష్టాలను మిగిల్చాయి. తెలంగాణలో కురుస్తున్న భారీవర్షాలతో సుమారు 18 జిల్లాలకు చెందిన అనేక గ్రామాల్లో కొన్నిలక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. అత్యధికంగా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, అత్యల్పంగా కందులు, సోయా, పెసర, మినుములు, కూరగాయలు తదితర పంటలకు నష్టం వాటిల్లింది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఆహారధాన్యాలు, ఉద్యానవన పంటలపైన కూడా తీవ్రప్రభావం చూపాయి. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలో ఎక్కువశాతం పంటలు దెబ్బతిన్నాయి. ములుగు, వనపర్తి, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో నష్టం జరిగింది. ఒక ఖమ్మం జిల్లాలోనే సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో పంట నీట మునిగినట్టు తెలుస్తుంది. వానాకాలం సీజన్ ప్రారంభమై మూడు నెలలైంది. పత్తి కోత దశలో ఉండగా, పెసర చేన్లు చాలావరకు చివరి దశలో ఉన్నాయి. వరి పొలాలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. మున్నేరు వాగు పరిసర ప్రాంతాల్లో వేసిన పంటలు వరి నాట్లు నీట మునిగాయి. సూర్యాపేట జిల్లా మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, నిడమనూరు, దామరచర్ల, డిండి, వేములపల్లి, కేతేపల్లి, తిరుమలగిరి, సాగర్ త్రిపురారం, నకిరేకల్, పెద్దాపూర అడ్డగూడురు, తుంగతుర్తి మండలాల్లో పంటలు తీవ్ర ప్రభావితం అయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఎర్రుపాలెం, ముదుగుమాడు, నరసింహాపురం, మధిర, వంగవీడులో అధిక పంటలన్నీ నీటమునిగి చాలా పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. వివిధ దశల్లో ఉన్న పంటలన్నీ నీట మునిగాయి. వరద ధాటికి మొక్కలన్ని కొట్టుకపోయి పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం వానపాలైందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల



ఎకరాల్లో పంటలు నీట మునిగినట్టు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. దాదాపు వెయ్యికోట్ల వరకు పంట నష్టం జరిగినట్లు తెలుస్తుంది. ప్రాథమిక అంచనా ప్రకారం ఖమ్మం, మహబూబ్‌బాద్, సూర్యాపేట, నల్గొండ, ములుగు, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెంపై తీవ్ర ప్రభావం పడింది. ఒక ఖమ్మం జిల్లాలోనే 4.08 లక్షల ఎకరాల్లో పంట నీట మునిగింది. మహబూబాబాద్ జిల్లాలో 25వేల ఎకరాల్లో పంట నీట మునిగినట్లు అంచనా వేశారు. 15వేల ఎకరాల్లో వరి 4,867 ఎకరాల్లో పత్తి 1940 ఎకరాల్లో, మొక్కజొన్న 1756 ఎకరాల్లో ఇతర పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని వరి పొలాలు చాలావరకు నీటమునిగాయి. మిర్చిపంట కూడా దెబ్బతిన్నది. మున్నేరు వాగు ఉప్పొంగడంతో పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలో సాగైన 3.32 లక్షలఎకరాల్లో పంటల్లో చాలావరకు నీటమునిగాయి. వర్షాలు తగ్గితే తప్ప నిజంగా ఎంతవరకు పంట నష్టం జరిగిందనేది చెప్పలేం. ఇవే కాకుండా గత కొన్నిరోజులుగా ఇతర జిల్లాల్లో అనగా హనుమకొండ, భూపాలపల్లి, జనగామ, కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్, జగిత్యాల, నల్గొండ, భువనగిరి, నిజామాబాద్ జిల్లాల్లో కూడా భారీ వర్షపాతం నమోదైంది. ఆయా జిల్లాల్లో కూడా రైతులకు పంట నష్టం జరిగింది. వాటిని కూడా వ్యాసాయశాఖ అధికారులు అంచనా వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలతో దాదాపు 25లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వానలు కొనసాగుతూ ఉండడంతో నష్టం పెరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం కూడా వస్తుంది. వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక నివేదికలప్రకారం దాదాపు 12నుండి 15లక్షల ఎకరాల పత్తి, 10లక్షల ఎకరాల్లో వరి, మూడు లక్షలఎకరాల్లో మొక్కజొన్నతోపాటు ఇతర పంటలు దెబ్బతిన్నట్టుగా అధికారులు లెక్కలు వేస్తున్నారు. రైతులు పెంచుకునే పశువులు, గేదెలు, మేకలు, గొర్రెలను ఈ భారీ వర్షాలతో నష్టపోవాల్సి వచ్చింది. కొన్ని నీటిలో మునిగి కొట్టుకుపోగా, కొన్ని మృతిచెందాయి. ఇలాకూడా రైతులు నష్టపోయారు. ప్రభుత్వం పంట నష్టంకింద ఎకరాకు రూ.పదివేలు ప్రకటించింది. కానీఅదిసరిపోదు రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా భారీవర్షాలు రైతన్నకు కన్నీళ్లే మిగిల్చాయి.

# కాలుష్యం పెంచుతున్న విగ్రహాల 'కలర్స్'!

బి.మధుపాళి

చూడడానికి ఆకర్షణీయంగా, తయారు చేయడానికి అనుకూలంగా, చవకగా ఉండడంతో భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'తో చేయబడిన వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలు వీధివీధిన, వాడ వాడన వెలుస్తున్నాయి. పిఓపితో చేయబడిన అతి భారీ గణేష విగ్రహాల నుంచి చిట్టి వినాయక మూర్తుల వరకు కోట్ల, లక్షల వినాయక విగ్రహాలను ప్రతియేటా భక్తులు పూజకు వాడడం అనాదిగా జరుగుతుంది. పిఒపి విగ్రహాల తయారీలో వాడే ప్రధాన రసాయన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నుంచి విగ్రహాన్ని ఆకర్షణీయంగా మార్చడంలో వాడే వివిధ ప్రమాదకర రంగుల వరకు ప్రతి ఒక్కటి నిమజ్జనం తరువాత తీవ్ర జల కాలుష్యానికి కారణం అవుతున్నాయి. మట్టి వినాయకులను తయారు చేయడానికి చాలా సమయం పడుతుందని, ఖరీదు కూడా ఎక్కువగా ఉండడంతో అమ్మకాలు తక్కువగా ఉంటున్నాయి. పిఒపి విగ్రహాలను తయారు చేయడం సులభం, ఖరీదు తక్కువ, ఆకర్షణీయంగా ఉండడంతో అమ్మకాలు పెరుగుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వినాయక చవితి పర్వదిన వేళల్లో జరుగుతున్న గాలి, జల, శబ్ద, ఘన వ్యర్థాల కాలుష్యం పట్ల అవగాహన కలిగి ఉండడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఆచరణలో పెట్టడం సత్వరమే జరిగేలా అందరం అడుగులు వేయాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయననామం కాల్షియం సల్ఫేట్ హెమీహైడ్రేట్. గణనాయకున్ని 9 రోజులు పూజించిన పిదట అట్టహాసంగా ఊరేగింపులతో, భక్తిపూర్వక నృత్యాలతో సమీప చెరువు, సరస్సులు, నదులు, కాలువలు, సాగరాల్లో నిమజ్జనం చేయడంతో వినాయకచవితి పర్వదిన గడియలు ముగుస్తాయి. నీటిలోకి చేరిన పిఒపి గణేష విగ్రహాలు ప్రమాదకర జలకాలుష్యానికి కారణం అవుతుండడం హెచ్చరికగా భావించాలి. నీటిలో చేరిన పిఒపి పూర్తిగా కరగడానికి పలుమాసాల సమయం పడుతుంది. విగ్రహ తయారీలో వాడిన పలు రసాయన రంగులు కూడా జలచారాలకు, ఈ నీటిని తాగే జీవులకు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయని తెలుసుకోవాలి. గణనాయకుడి తయారీలో వాడిన రంగుల్లో ప్రాణాంతక పాదరసం, సీసం, బేరియం, క్యాడ్మియం, నైట్రేట్స్, లాంటి విష లోహాలను వాడడంతో ఈ లోహాలు నిమజ్జన రూపంలో నీటిలోకి చేరుతాయి. పిఓపి విగ్రహాల నిమజ్జనంతో ఆ నీటిలో ఆమ్లగుణం, టోటల్ డిసాల్వ్‌డ్ సాలిడ్స్, మెర్క్యురీ, లెడ్ లాంటి హెవీ మెటల్స్ గాఢతలు పెరగడంతో జలచరాల ఉనికి ప్రమాదంలో పడడమే కాకుండా ఆ నీటిని తాగే ప్రజలు, జంతువులు, నీటిలోని మొక్కలు, వృక్ష సంపదల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారి జల వ్యవస్థలు ప్రమాదకరంగా మారుతున్నది. వీటికి తోడుగా పిఓపి



విగ్రహాల తయారీలో వాడే థర్మోకోల్, ప్లాస్టిక్ లాంటివి కూడా జల పర్యావరణ విచ్ఛిన్నానికి ఆజ్యం పోస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండలి నిషేధం విధించినప్పటికీ పిఓపీ విగ్రహాల తయారీ యంత్రాంగం దినదినం పెరుగుతూనే ఉన్నది. నిమజ్జన ఊరేగింపులో ఉపయోగించే డిజేసౌండ్స్ శబ్దాలుకూడా ప్రమాదకర స్థాయి55 డెసెబుల్స్ దాటుతూ శబ్ధకాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఈ శబ్ద కాలుష్యంతో ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు త్వరగా ప్రభావితం అవుతున్నారు. ఈనిమజ్జన ఊరేగింపుల్లో తక్కువస్థాయిలో సౌండ్స్ వాడుతూ భక్తి పూర్వక భజనలు, కీర్తనలు, నృత్యాలతో వినాయకుడిని వేడుకోవాలని పర్యావరణ హితవులు సూచిస్తున్నారు. ఊరేగింపుల వల్ల ప్రమాదకర సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులతో గాలి కాలుష్యం కూడా కలుగుతుందని గమనించాలి. వినాయక చవితి పర్వదినాల్లో భక్తులు సమర్పించుకునే పూలు, లోహ నగలు, పూజాద్రవ్యాలు, పండ్లు, కొబ్బరికాయలు, అగరువత్తులు, క్యాంఫర్ బిల్లలు, బట్టలు, ప్లాస్టిక్, థర్మోకోల్ లాంటి పదార్థాల తొలగింపులో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవడం సముచితంగా ఉంటుంది. పర్వదినాల తరువాత చెరువులను, కాలువలను శుద్ధిచేయడానికే కాకుండా వ్యర్థాలను తొలగించడానికి కూడా ప్రభుత్వాలు ప్రతియేటా కోట్ల రూపాయలను వెచ్చించడం చూస్తున్నాం. మట్టి వినాయకుల తయారీలో కొన్నివిత్తనాలను వాడడం ద్వారా నిమజ్జన అనంతరం మొక్కలుగా ఎదుగుతాయని గమనించాలి. విగ్రహాల తయారీలో వాడే ప్రతివస్తువులు తిరిగి వాడుకునే విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆవుపేడతోకూడా విగ్రహాలు తయారు చేసే ఆచారం కూడా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. విగ్రహ తయారీలో వాడుకునే ప్రతి వస్తువు సహజంగా లభించేదిగా ఉండేలా చూసుకోవాలి. ప్రమాదకర పిఓపి విగ్రహాలకుబదులు పర్యావరణహిత మట్టి విగ్రహాలను మాత్రమే పూజలకు వినియోగించాలి. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనంచేయడం సహ జమట్టితో మాత్రమే వినాయకుల తయారీని ప్రోత్సహించడం, పిఓపి విగ్రహాల తయారీని నియంత్రించడం లేదా క్రమంగా తగ్గించడం, గృహాల్లో పూజలకు వినియోగించి విగ్రహాలను బకెట్ నీటిలో నిమజ్జనం చేయడం ఉత్తమ మార్గంగా తోస్తున్నది. పంచలోహ, కాపర్, బ్రాస్ వినాయకులను బకెట్ నీటిలో నిమజ్జనంచేసి తిరిగిఅవే విగ్రహాలను వాడుకునే కుటుంబాలు కూడామనకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. పిఓపీ విగ్రహాలను వినియోగించిన వారు నిమజ్జనం చేయ కుండా తిరిగి వాడుకోవచ్చని కూడా సూచిస్తున్నారు. పూజలో వినియోగించిన పండ్లు, ప్రసాదాలు, మిఠాయిలు, కొబ్బరి వంటి పవిత్రతతో కూడిన ఆహార పదార్థాలకు భక్తులకు వితరణ చేయడంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి. పూలు, కాగితాలను రీసైక్లింగ్ చేయడం కూడా ఒఉత్తమ ఆలోచన అని గమనించాలి. నిమజ్జన ఊరేగింపులో 40డెసిబుల్స్ దాటకుండా మైకులను నియంత్రించాలి. జీవవిచ్ఛిన్నం కాని పదార్థాలను విగ్రహతయారీలో వాడకుండా నిషేధం విధించాలి. ఈ విషయాలపై అవగాహన పరచడానికి బాధ్యతగల పౌరులు, స్వచ్ఛంద సేవకులు, ఎన్‌జిఓలు, ప్రభుత్వశాఖలు, మత పెద్దలు తమతమ ఆలోచనలు జోడించాలి. భూమాత పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మన పండుగలను భక్తి పూర్వకంగా పరిమిత హద్దులను ఏర్పరచుకొని జీవ కోటి ఆయురారోగ్యాలకు పునాదులు వేయాలి. పర్యావరణ హిత మట్టి గణపతులను పూజిద్దాం. ఆకుపచ్చ ఆలోచ నలకు ఆజ్యం పోద్దాం.

విజయవాడ వార్త

# ఖాళీ అయిన బెజవాడ శివారు

## -తగ్గుముఖం పట్టిన బుడమేరు
## -జల దిగ్బంధం నుంచి బయట పడిన లక్షల మంది

విజయవాడ, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) : విజయవాడ రూరల్ ప్రాంతాలలో బుడమేరు వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది. దాదాపు 20వేల క్యూసెక్కుల వరదనీటితో విజయవాడ శివారు ప్రాంతాలను ముంచెత్తిన బుడమేరు బుధవారం సాయంత్రానికి ఎనిమిది వేల క్యూసెక్కులకు పరిమితమైంది. కొన్ని ప్రాంతాలు వరదనీటి నుంచి బయటపడినప్పటికీ ఇంకా అధికశాతం ఇళ్ళు నాలుగు నుంచి ఐదు అడుగుల



నీటిలోనే నానుతూ ఉన్నాయి. సింగ్‌నగర్, పాయకాపురం, అంబాపురం, ఇన్నర్‌రింగ్‌రోడ్డు ప్రాంతాలలో ప్రధాన రహదారులపై నీరు కొంత తగ్గుముఖం పట్టడంతో సహాయ చర్యలు సైతం ఊపందుకున్నాయి. గృహ సముదాయాల వద్ద వరద నీరు నాలుగు అడుగులకు తగ్గుముఖం పట్టింది. దీంతో గత మూడు రోజులుగా బుడమేరు వరదనీటిలో బిక్కుబిక్కుమంటూ గడిపిన విజయవాడ రూరల్ ప్రాంతవాసులు ఎట్టకేలకు కొంత ఊపిరిపీల్చుకున్నారు. వరద నీటిలో మునిగిన ఇళ్ళ నుంచి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాలకు ప్రయాణమయ్యారు. బుడమేరు నీరు ఇంకా ఇళ్ళను చుట్టిముట్టి ఉన్నప్పటికీ కరెంటు, మంచినీరు, నిత్యావసర సరుకులు లేకపోవడంతో బ్రతుకు జీవుడా అనుకుంటూ ఇళ్ళ నుంచి బయటపడ్డారు. ఇళ్ళకు తాళాలు వేసి వరద బాధితుల్లో అధికశాతం బయటపడ్డారు. నడుములోతు నీరు ఉన్నప్పటికీ ఏదో విధంగా బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళారు. కొంత మంది ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన ట్రాక్టర్లలో బయటకు చేరుకోగా మరి కొందరు బురదనీటిలోనే కిలోమీటర్ల కొద్దీ నడుచుకుంటూ వచ్చి బయట పడ్డారు. కబేళా, విద్యాధరపురం, జక్కంపూడి కాలనీ, సింగ్‌నగర్, పాయకాపురం, అంబాపురం, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ప్రకాష్‌నగర్, ఉడాకాలనీ, కండ్రికకాలనీ, రాజీవ్‌నగర్ ప్రాంతాల నుంచి దాదాపు లక్ష మందికి పైగా జనం వరదనీటి నుంచి బయటకు వచ్చారు. దీంతో ఇళ్ళన్నీ ఖాళీ అయ్యాయి. మునిగిపోయిన వాహనాలు, ఇళ్ళను ఎక్కడివి అక్కడ వదిలేసి బ్రతుకుజీవుడా అంటూ అందరూ బయటకు వచ్చేశారు. కాగా, వృద్దులు,



ఇతర ప్రాంతాలకు చెందిన కొంత మంది మాత్రం మరో మార్గం లేక ఇప్పటికీ ఇళ్ళలోనే ఉండి పోయారు. క్షణాల వ్యవధిలోనే వరద ఉధృతం కావడంతో ఎటూ వెళ్ళడానికి వీలులేక సమీపంలోని భవనాల్లో గత మూడు రోజులు తలదాచుకున్నామని, మూడు రోజులు ప్రత్యక్ష నరకం చూశామని వరద బాధితులు వాపోయారు. కొంత మంది వృద్దులను ఎటూ తీసుకువెళ్ళలేక వరద నీటిలోనే వదిలివేసి వెళ్ళిపోయారని, ఒకరిద్దరు వరదలోనే చిక్కుకుని కళ్ళెదుటే మృతి చెందారని కొందరు తెలిపారు. రాత్రి వేళల్లో కరెంటు లేక చిమ్మచీకట్లలో గడిపామని కనీసం కొవ్వొత్తులు కూడా లేకపోవడంతో అమావాస్య రోజులు కావడంతో అంధకారం నెలకొని బిక్కుబిక్కుమంటూ గడిపామని వరద బాధితులు వివరించారు. మరో వైపున చీకటిలో వరద హోరు మరింత బెంబేలెత్తించిందని వాపోయారు.

**పోలీసు అధికారుల సమన్వయం - సాఫీగా సాగిన సహాయ కార్యక్రమాలు**

ఓ వైపున లక్షలాది మంది వరద బాధితులు ఇళ్ళ నుంచి రోడ్లపైకి



రావడం, మరో వైపున తమ బంధువులు, మిత్రుల కోసం బయటి ప్రాంతాల నుంచి వరద ప్రాంతాలకు జనం రావడంత రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. ఒక్కసారిగా లక్షలాది మంది రోడ్లపైకి వచ్చినప్పటికీ ఎక్కడా ఎవరికీ అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవడంలో పోలీసు అధికారులు సఫలీకృతులయ్యారు. తొలి రెండు రోజులు వరద ప్రాంతాలకు వెళ్ళే సింగ్‌నగర్ పైవంతెన, ఇన్నర్ రింగురోడ్డు ప్రాంతాలు వాహనాలతో నిండిపోయి ట్రాఫిక్ నిలిచిపోయింది. సహాయక చర్యల తీవ్ర ఆటంకం కలిగింది. అంబులెన్సులు వెళ్ళడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. తొలి రెండు రోజుల పరిస్థితిని గమనించిన పోలీసు అధికారులు బుధవారం గట్టి చర్యలు చేపట్టడంతో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సాఫీగా గడిచిపోయింది. వరద చూడటానికి వచ్చే వారిని, సందర్శకులను లోపలికి అనుమతించక పోవడం, దూరంలోనే ఆయా వాహనాలను నిలిపివేయడంతో సహాయ చర్యలు సాఫీగా సాగిపోయాయి.

## వరదబాధితులకు రూ 10లక్షల విరాళం



పెనమలూరు సెప్టెంబరు4 ప్రభాతవార్త : కృష్ణాజిల్లా కనీవినీ ఎరుగనిరీతిలో ముంపుకు గురవడం ప్రతిఒక్కరినీ కలచి వేస్తుందనీ జిల్లాటిడిపి పార్టీ ఉపాధ్యక్షులు వెలగపూడి శంకరబాబు ఆవేదన వ్యక్తం చేసారు. విజయవాడ వరద తాకిడికి కుదేలైపోయిన కుటుంబాలకు,నిరాశ్రయులైన వారికి బుధవారం కలెక్టరేట్‌లో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడికి పదిలక్షల రూపాయల చెక్కును విరాళం అందజేసారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో మానవత్వం పరిమళించవలసిన సమయం ఆసన్నమైందని దాతలు వరదబాదితుల సహాయార్థం ముందుకు రావాలని కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## గండిని వెంటనే పూడ్చండి - అధికారులకు ఆర్డీవో ఆదేశం

**కంచికచర్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరిటాల గ్రామాన్ని కోగంటి బాబుతో పాటు ఆర్డీవో ఏ రవీంద్ర రావు బుధవరాం వరద పట్టిన పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పరిటాల లో గల చెరువు కట్టను సందర్శించారు. ఈ సందర్భంగా పరిటాల గ్రామములో గండిపడిన చెరువుని ఆర్డీవో పరిశీలించి అక్కడ ఉన్న అధికారులతో త్వరితగతిన చెరువుకు పడిన గండి పడిన చెరువుని ఆర్డీవో పరిశీలించి అక్కడ ఉన్న అధికారులతో త్వరతిగతిన చెరువుకు పడిన గండిని వెంటనే పూడ్చి వేయాలని ఆర్డీవో అధికారులును అదేశించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు మాగంటి బాబు మాగంటి చిన్న పుల్లారావు మాగంటి అబ్బాయి నెమలిపురి గాంధీ దామినేని భాస్కర్ పరిటాల శివకుమార్ వేమ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ వరద విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలి :సిపిఐ

**నందిగామ సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** వరద విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలనీ ముఖ్యమంత్రి వరద సహాయక చర్యల్లో అన్ని రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేయాలని వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా 20వేలు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్



డిమాండ్ చేశారు. నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్‌లుపరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించాలని వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా 20 వేలు తక్షణ సహాయం అందించాలని కోరారు. అధికారులు సమన్వయ లోపం తోనే వరద ఉధృతి నీ అంచనా వేయలేక ప్రజానీకం స్తంభించింది అని, అన్నారు. నందిగామ కుమ్మరి బజార్ లో నీట మునిగిన పలు కుటుంబాలను నిత్యవసర వస్తువులు సర్టిఫికెట్లు పుస్తకాలు అన్నీ తడిసి పోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం 25 కేజీల కందిపప్పు ఇతర నిత్యవసర వస్తువులను అందజేయాలని ప్రభుత్వాన్ని అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన కుటుంబాలకు 10 లక్షలు నష్ట పరిహారం చేయాలని, జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగ్రంచిపోలు ముచ్చింతల వద్ద మురారి నది గండిని మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాంతో కలసి పరిశీలించి పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరద వల్ల నష్టపోయినటువంటి వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున ఇతర పంటలకు తక్షణసాయంగా 30 వేలు రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు. భూ ఆక్రమనల ఫలితంగానే బుడమేరు వరద ఉధృతి ఏర్పడినదని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో సిపిఐ శ్రేణులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, కార్యదర్శి నక్కి లెనిన్ బాబు సిపిఐ సీనియర్ నాయకులు బెల్లంకొండ బ్రహ్మం, సిపిఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, పొన్నం నరసింహారావు , కట్ట చామంతి మన్నే హనుమంతురావు ,పేయ్యాల వెంకటేశ్వరరావు, జి. దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## జల ప్రళయానికి తీవ్ర నష్టం


**నందిగామ సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** మున్నేరు జలప్రళయానికి కకావికలం అయన శనగపాడు సప్లై ఛానల్ కాలువ. ఈ ఛానల్ మెగి దశ నుండి అనాసాగరం వరకు 11 చోట్ల భారీ గండ్లు పడ్డాయి. అక్కడ నుంచి పెద్ద కాలువకు 7, 8 కిలోమీటర్ల వద్ద మరి రెండు గండ్లు పడ్డాయి. కాలువ పరిస్థితిని బుధవారం నాడు మున్నేరు సబ్ డివిజన్ జెఇ ప్రశాంతి పరిశీలించారు. అయితే మున్నేరు జలప్రళయానికి ఈ కాలవ



ఆయుకట్టు పరిధిలోని సుమారు రెండు వేల ఎకరాల వరి పంట ఆనవాళ్లు లేకుండా పోయింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే రైతులు ఎకరాకు దాదాపుగా రూ.20 వేలకు పైగా ఖర్చు చేశారు. తక్షణమే ప్రభుత్వం పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

## ఎస్‌టియు ఆధ్వర్యంలో వరద బాధితులకు భోజన వసతి

కంచికచర్ల సెప్టెంబరు 4 ప్రభాతవార్త: గత 5 రోజులు నుండి విస్తృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా వరద ముంపు కి గురై కంచికచర్ల ఓసీ క్లబ్ నందు పునరావాసం పొందుతున్న సుమారు 500 మందికి రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్‌టియు ఏపీ కంచికచర్ల మండల శాఖ పక్షాన అరటి పండ్లు పంపిణీ కార్యక్రమం తో పాటు రాత్రి





భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌టియు ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షులు వేముల బిక్షమయ్య మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటంచేయటమే కాకుండా సమాజంలో ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ప్రజలకు సహాయం చేయటంలో కూడా రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేయటమే కాకుండా, సమాజంలో ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ప్రజలకు సహాయం చేయటంలో కూడా రాష్ట్రోపాధ్యాయ ప్రజలకు సహాయం చేయటంలో కూడా రాష్ట్రోపాధ్యాయ సంఘం ముందుంటుందని ఆయన తెలియజేశారు. ఈ భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడానికి కావలసిన ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యులందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేములు బిక్షమయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి విక్టర్ నగేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు శేషం. గోపాలరావు , కంచికచర్ల మండల అధ్యక్షులు నంద్రు సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి బల్లా రవికుమార్, తంగిరాల రాంబాబు, జిల్లా కార్యదర్శి సయ్యద్ మౌలాలి, మండల ఉపాధ్యక్షులు మందా సుధాకర్ , మాడుగుల వాసు బాబు, అమర్లపూడి జేమ్స్, ఇస్మాయిల్, జిల్లా కౌన్సిలర్ బాణావత్ శ్రీనివాసరావు, వీరులపాడు మండల నాయకులు శ్రీరామ్ మూర్తి, కొమ్మకూరు దివాకర్, మద్దాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌కి దెబ్బతిన్న పంటపొలాల పరిశీలన

**ఎ కొండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** తుఫాన్ భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతుల పంట పొలాలను మండల అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ టిప్పుసుల్తాన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో టిప్పుసుల్తాన్ నీట మునిగిన వరిపొలాలు త్వరగా పుంజుకోవడానికి లీటర్ నీటికి 2 గ్రాముల కార్బెండజిమ్ + మంకోజెబ్ కలిపి పిచికారి చేయాలని సూచించారు. పిలకలు కట్టే దిశలో నీరు బైటకు తీసిన వెంటనే ఎకరానికి 20కేజీల యూరియా మరియు 20కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుందని నష్టం చాలావరకు తగ్గుతుందని ఏవో సుల్తాన్ తెలిపారు. పత్తిలో ముందుగా పంట నుండి నిలబడి వున్న అదనపు నీటిని తీసేసి ఎండగా ఉన్న సమయంలో పొటాషియం నై ట్రేట్ 1.2శాతం ద్రావణాన్ని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని ఎకరాకు 25 నుండి 30 కేజీల



యూరియా మరియు 10 కేజీల మ్యురేట్ ఆఫ్ పొటాష్ కలిగిన ఎరువులను బూస్టర్ మోతాదులో పైపాటుగా వేయాలని ముందు జాగ్రత్త చర్యగా కాపర్ ఆక్సిక్లోరైడ్ 600 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని కోరారు. అలాగే మినుము పెసర పంటలు కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ ఎట్‌దరేట్ 5గ్రాములు + సిట్రిక్ యాసిడ్ ఎట్‌దరేట్ 0.5గ్రాములు మరియు యూరియా ఎట్‌దరేట్ .20 గ్రాములు లీటర్ నీటికి పిచికారి చేయాలని రైతులకు ఏవో టిప్పుసుల్తాన్ సూచించారు. సలహాలు, సూచనలు చేశారు.

# బాధితులకు అండగా ఉంటా : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :** ప్రకృతి విపత్తుల కారణంగా వరద ముంపులో చిక్కుకున్న 400 గ్రామ పంచాయతీలకు తన స్వంత సొమ్ము నుంచి నాలుగు కోట్ల రూపాయలు విరాళంగా ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. బుధవారం విజయవాడలో పంచాయతీరాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ అనంతరం పవన్ కళ్యాణ్ విలేకరుల సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. వరదల కారణంగా దెబ్బతిన్న పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున 400 పంచాయతీలకు నాలుగు కోట్ల రూపాయలు అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. తాను విరాళంగా అందించే సొమ్మును నేరుగా పంచాయతీల ఖాతాలలో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాగా, వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలు అందచేయనున్నట్లు పవన్‌కళ్యాణ్ మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వరద బాధితుల కోసం మొత్తం 5కోట్ల రూపాయలను పవన్‌కళ్యాణ్ ప్రకటించినట్లు అయ్యింది. ప్రకృతి విపత్తు వరదల రూపంలో ఆరు జిల్లాల్లో ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాపై వరద బీభత్సం విరుచుకుపడిన వేళ రాష్ట్ర ప్రజలు బాధితులకు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకృతి విపత్తు వేళ కూటమి ప్రభుత్వం బలంగా పని చేసిందని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్రతి వరద బాధితునికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటూ సమర్థవంతంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపిస్తున్నారని, 74 ఏళ్ళ వయస్సులో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బుధవారం విజయవాడలో పంచాయతీరాజ్ అధికారులు, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి



సరఫరా శాఖల అధికారులు, సిబ్బందితో పవన్‌కళ్యాణ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వేళ పంచాయతీరాజ్‌శాఖ సిబ్బంది పనితీరు, క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాన్ని టెలికాన్ఫరెన్స్‌లో వివరించారు. బుడమేరును ఆక్రమించి దాని సహజ స్వరూపాన్ని పూర్తిగా నాశనం చేసిన నిర్మాణాల వల్లనే విజయవాడకు వరద విపత్తు వచ్చిందని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. నదీ పరీవాహక ప్రాంతాలు, డ్రెయిన్లు, వాగులు, వంకలు, చెరువులను ఆక్రమించి ఇష్టానుసారం నిర్మాణాలు చేయడం వల్ల చిన్నపాటి వర్షాలకు పెద్ద నష్టం తప్పడం లేదని వాపోయారు.

**విమర్శలకు సమయం కాదు... కలిసి పని చేద్దాం రండి: వైసిపి నాయకులకు పవన్ కళ్యాణ్ పిలుపు**

74 ఏళ్ళ వయస్సులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రంగా శ్రమిస్తుంటే వైసిపి నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేయడం తగదని పవన్ కళ్యాణ్ హితవుపలికారు. ఇది విమర్శలు చేసే సమయం కాదు. వైసిపి నాయకులు కూడా తమతో కలిసి వచ్చి వరద సహాయక చర్యలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా స్పందించి బాధితులకు సహాయం అందించడంలో తోడ్పాటు అందించాలని సూచించారు.

## కంచికచర్ల లో గంజాయి పట్టివేత

**కంచికచర్ల సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణ శివారు 65వ జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న 300 కేజీల గంజాయిని పట్టుకున్న కంచికచర్ల పోలీసులు. కంచికచర్ల పోలీసు స్టేషన్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించిన ఏసిపి రవికిరణ్. ఈసందర్భంగా ఏసీపి రవికిరణ్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం అటవీ ప్రాంతం నుంచి 300 కేజీల గంజాయిని నిందితుడు కొనుగోలు చేసి కారులో ముంబైకి అక్రమంగా తరలిస్తున్నాడని విచారణలో తేలిందని తెలిపారు. పట్టుబడిన గంజాయిని అక్రమంగా కారులో తరలిస్తున్న వ్యక్తి మహారాష్ట్ర , పూణే జిల్లా సోంగాన్ గ్రామానికి చెందిన శుభం దత్తాత్రే భన్దవాల్కర్ అనే ముద్దాయిన అరెస్టు చేశామని ఏసిని రవికిరణ్ అన్నారు. నర్సీపట్నం లో కేజీ గంజాయి 3000 రూపాయలకు కొనుగోలు చేసి ముంబై లో కేజీ 10,000 రూపాయలకు అమ్ముతున్నాడని అన్నారు. పట్టుబడిన 300 కేజీల గంజాయి సుమారుగా 30 లక్షల రూపాయల విలువ ఉంటుందని ఏసిపి తెలిపారు. నిందుతుని దగ్గర నుంచి 300 కేజీల గంజాయి , ఒక కారు, 3 సెల్ ఫోన్లు, 11500 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుడిని కోర్టులో హాజరు పరుస్తామని ఏసిపి రవికిరణ్ తెలిపారు. ఈ మీడియా సమావేశం లో నందిగామ రూరల్ సీఐ చవాన్, కంచికచర్ల ఎస్సై బి రాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పంటనష్టాన్ని నమోదు చేసిన అధికారులు

**పెనమలూరు సెప్టెంబరు4 ప్రభాతవార్త :** పెనమలూరు మండలం యనమలకుదురు, పెదపులిపాక గ్రామాలలో కృష్ణానది వరదముంపు ప్రాంతాలలో ఉద్యాన,పట్టుపరిశ్రమశాఖ డైరెక్టరు కె.శ్రీనివాసులు బుధవారం పర్యటించి వరదవలన నష్టపోయిన ఉద్యాన పంటలు అరటి,పసుపు,కంద ఇతర కూరగాయ తోటలను సందర్శించారు.స్థానిక రైతులతో మాట్లాడి సాగుచేస్తున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఉద్యానశాఖ అధికారులకు పంటనష్టం నమోదు చేయటానికి తగు సూచనలు జారీ చేసారు.జిల్లాఉద్యాన అధికారిని జి.విజయలక్ష్మి, ఎ.నాగదేవిశ్రీ,వ్యవసాయ మరియు ఉద్యాన గ్రామసిబ్బంది పరిశీలనలో పాల్గొన్నారు.



## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

**కంచికచర్ల సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** వరద ముంపు గురైన ప్రజలతోపాటు పంట పొలాలకు ప్రభుత్వ తక్షణ సహాయం అందించాలని నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్‌మోహన్ రావు పేర్కొన్నారు. కంచికచర్ల నందిగామ మండల పరిధిలోని వరద ముంపు గురైన గ్రామాలైన కంచల గని ఆత్కూరు, కొత్తపేట గ్రామాలలో బుధవారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడటమే కాక పంట పొలంలో కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, ఆహారం తాగునీరు, త్వరతిగతిన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని అన్నారు. రోడ్లు మరమ్మతులు గావించాలని గ్రామాలలో నివసించే ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా వైద్య పరంగా ఆదుకోవాలన్నారు. అదేవిధంగా వరద సహాయక కార్యక్రమాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ, కంచికచర్ల మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి : సిపిఎం

**నందిగామ సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** నందిగామ పట్టణంలో హరిజనవాడలో వరదలు కొట్టుకుపసోయిన ఇళ్ల స్థలాల పట్టాలు, చదువుకున్న పిల్లల సర్టిఫికెట్లు ప్రభుత్వం బాధ్యత తీసుకొని తక్షణమే ఏర్పాటే చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. భారీగా కురిసిన వర్షాల వల్ల నందిగామ పట్టణంలోని బస్ స్టాండ్ పక్కన హరిజనవాలో వరదలో మునిగిన ఇళ్లను సిపిఎం బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భం గా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ భారీగా కురిసిన వర్షానికి వరదలు నీటి మునిగిన ఇల్లు ప్రజలు సిపిఎం బృందం దృష్టికితీసుకు వచ్చిన సమస్యలు ప్రధానంగా చదువుకునే పిల్లలు సర్టిఫికెట్లు అన్నీ కూడా వరదకు కొట్టుకుపోయాయని సిపిఎం బృందంకి తెలిపారు. అదేవిదంగా ఇళ్ల స్థలాల పట్టాలు వరదలు కొట్టుకుపోయిన ఇంట్లో ఉన్న వస్తువులు మంచాలు గ్యాస్ బండలు ఎక్కువ శాతం నష్టం జరిగి ఎక్కువ భాగం వరదలో కొట్టుకుపోయినయ్ పరిస్థితి అక్కడ కనపడతా ఉంది. అదేవిధంగా ఒక పక్క వరదలు వచ్చి ప్రభుత్వం పునరావాస కేంద్రం ఒక్కరోజు పెట్టి తీసేసారు. ఇల్లు మొత్తం కూడా వరద నీరు చేరుకొని బురదగా ఉంది శుభ్రం చేసుకోవటానికి కూడా రెండు రోజులు పడుతుందన్నారు. మంచినీళ్ల గానీ భోజనం వారికి సప్లై చేయటం లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం వరదలో కొట్టుకుపోయిన సర్టిఫికెట్లు ఇళ్ల పట్టాలు నష్టం జరిగినా అన్నీ కూడా ప్రభుత్వం పేదలకు అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. నందిగామ పట్టణంలో హరిజనవాడలో చదువుకున్న పిల్లల సర్టిఫికెట్లు ప్రభుత్వం బాధ్యత తీసుకొని తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 7:36 AM Page 1



# పరామర్శలకు, రాజకీయ యాత్రలకు జగన్ తేడా తెలుసుకోవాలి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** వైకాపా అధ్యక్షుడు జగన్‌రెడ్డి పరామర్శలకు, రాజకీయ యాత్రలకు తేడా తెలుసుకుంటే మేలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు హితవు పలికారు. ఏదో వచ్చామంటే వచ్చామన్నట్లుగా విజయవాడ వరదబాదితుల వద్దకు వచ్చిన మాజీ సిఎం జగన్‌రెడ్డి తీరు, మాటలు చూస్తే ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. సహాయ చర్యలలో ప్రభుత్వం విఫలమైందన్న జగన్ వాఖ్యలపై ప్రత్తిపాటి తీవ్రస్దాయిలో స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజులుగా విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండి సహాయ చర్యలను పర్యవేక్షిస్తుంటే దానిని కూడా వక్రీకరించేలా మాట్లాడుతున్న వైకాపా నేతలు, జగన్ మానసిక స్దితిపైనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రెండవ రోజు బుధవారం కూడా ఎమ్మెల్యే ప్రత్తిపాటి వరద పరిస్దితి, పునరావాస కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. క్షేత్రస్దాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇచ్చి బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె అచ్చెనాయుడు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి నాగభూషణంతో కలసి ట్రాక్టర్‌లో వరద ప్రభావిత ప్రాంతాలలో సహయ చర్యలను పర్యవేక్షించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 45వ డివిజన్‌లో ప్రత్తిపాటి విస్రృతంగా పర్యటించారు. సితార జంక్షన్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరి నగర్ తదితర ప్రాంతాలలో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట బాదితులకు ఆహరం, నీళ్లు అందేలా దిశా నిర్దేశం చేస్తూ ముందుకు సాగారు. వరదబాదితుల నుంచి అందుతున్న పిర్యాదులను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. వరద బాదితులకు ఆహరం, త్రాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాదితుల ఇళ్లవద్దకు వెళ్లి ప్రత్తిపాటి వివరాలు తెలుసుకున్నారు.



# కష్టకాలంలో ప్రజలకు కావలసింది సాయం రాజకీయం కాదు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** వరద విలయంలో చిక్కుకున్న విజయవాడ ప్రజలకు కష్టకాలంలో కావలసింది సాయం తప్ప రాజకీయం కాదని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విపత్తు సంభవించిన క్షణం నుంచి పగలు, రాత్రి ప్రజల సేవలోనే ఉన్న ప్రభుత్వానికి చేతనైతే సాయం చేయాల్సింది పోయి రాద్ధాంతం చేయాలని చూస్తున్నవారు ఇకనైనా బుద్ధి మార్చుకుంటే మేలని ప్రత్తిపాటి హితవు పలికారు. చిలకలూరిపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో విజయవాడలోని వరదబాది తులకు ఆహర పదార్ధాలు, వాటర్‌బాటిల్స్ తీసుకెళ్లే వాహనాన్ని తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు బాదితులను ఆదుకోవడం కనీస భాద్యత అని అన్నారు. వరదబాదితులను ఆదుకునేందుకు ప్రెస్‌క్లబ్ సభ్యులు స్పందించి ముందుకు రావడాన్ని ఆయన అభినందించారు. ఇదే సమయంలో నీట మునిగిన పంటలకు పూర్తిస్దాయి నష్టంగా పరిగణంలోకి తీసుకుంటామని వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రకటించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే మంచి విషయమని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పూర్తిస్దాయి పరిహారం అందే అవకాశం ఉంటుందని, సొంతం కోల్పోయిన అన్నదాతలకు కొండంత అండ అవుతుందని ప్రత్తిపాటి సంతోషం వ్యక్తం చేశారు.



# వైసిపి నాయకుడు జి నాగేశ్వరరావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** మండలంలోని కుక్కపల్లివారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గొట్టిముక్కల నాగేశ్వరరావు బుధవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ కుక్కపల్లివారిపాలెంలోని వారి నివాసానికి వెళ్లి నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు పార్టీ నాయకలు నార్నె హనుమంతురావు, కట్టా నాగేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వర్లు, కంతేటి హనుమంతురావు, దేవరకొండ గోపి,తుమ్మలగుంట రమేష్‌లు పాల్గొన్నారు.



# నేడు చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం

**చిలకలూరిపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం పట్టణంలోని నరసరావుపేట రోడ్‌లో ఉన్న రోటరి కమ్యూనిటి హాల్‌లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, ఎ వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, కన్వీనర్ కొల్లా నాగేశ్వరరావులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల నుంచి నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాన్ని అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకునే వారిలో యడ్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు కాటా శోభ, సొలస ఎంపిపి స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు ఎదుర్ల కృష్ణవేణి, చిలకలూరిపేట మండలంలోని మురికిపూడి యంపిపి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కందా స్నేహలత, పసుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయుడు యడవల్లి హనుమంతరావులను సత్కరించనున్నట్లు వారు తెలిపారు.

# రామాలయం వద్ద బిజెపి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు

**చిలకలూరిపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** పట్టణం లోని చౌత్రా సెంటర్ వద్దనున్న రామాలయం వద్ద బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి పర్వారి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు మల్లెల శివనాగేశ్వరావు, పొత్తూరి బ్రహ్మానందం, దండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సభ్యత్వాలను చేర్పించారు.



# ఘనంగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుట్టినరోజు వేడుకలు

**చిలకలూరిపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్‌నాయుడు పుట్టినరోజు వేడుకలను బుధవారం పట్టణంలోని ప్రజాదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్ వద్దనున్న శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 72మంది రక్తదానం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బాపూజీ, సాయిప్రశాంతి వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోండ్రుపాడు ఎస్‌టి కాలనీలో 250మందికి దుప్పట్లు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, మంగళవారం రాత్రి కోట నాగపూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో కేక్ కటచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేరింగ్ మౌలాలి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మల్లెల కోటేశ్వరరావు, టిడిపి కౌన్సిలర్లు షేక్ జమీల, చెమిటిగంటి పార్వతీదేవి, షేక్ నసీమాబేగం, నాగారా, బిట్రా రాజేంద్ర, టిడిపి నాయకులు గాలి బుచ్చయ్య, యంబి రత్నారెడ్డి, గుంజి వీరాంజనేయులు, తోట బ్రహ్మాస్వాములు, యాదల సుజాత, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు,



బొంతా రమణయ్య, బొంతా తిరుపతయ్య, పిచ్చేశ్వరరావు, బాజీ, గోపీ, సురేష్, మిరియాల సురేష్, ఆంజనేయులు, వీరబ్రహ్మం, శ్రీనివాసరావు, తాండవేశ్వరరావు, ఇక్బాల్, గౌస్, నాగూర్, షేక్ వలి, అలెగ్జాండర్, సుభాని, కోటి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, సాంబశివరావు, ఎమ్మార్పియస్ నాయకులు అడ్డంకి బాబు, ప్రత్తిపాటి కోటి, నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాదితులకు వేలూరు బాప్టిస్ట్ చర్చి సంఘ సభ్యులు ఆహారపొట్లాలు పంపిణీ

**చిలకలూరిపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు మండలంలోని వేలూరు గ్రామంలో ఉన్న తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘ సభ్యులు బుధవారం ఆహారపొట్లాలు, మంచినీరు బాటిల్స్ తీసుకొని అక్కడకు వెళ్లి అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి గుండాల ఇస్రాయెల్, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం రెండో రోజు విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. వరద సహాయక చర్యల్లో భాగంగా బాధితులకు పాలు, నీళ్లు, అల్పాహారం, బిస్కెట్లు అందించారు. మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలను అందించారు. ఎవరూ అధైర్య పడవద్దని, ప్రభుత్వం ఆదుకుం టుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి ఆయన చిట్టినగర్ తదితర ప్రాంతాల్లో ట్రాక్టర్ నడుపుతూ వరద బాధితులను పరామర్శించారు. సాధారణ స్థితి వచ్చేంత వరకు ప్రభుత్వం, టీడీపీ నేతలు మీ యోగక్షేమాలు చూసే బాధ్యత తీసుకుంటారని భరోసానిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయక కార్యక్రమాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు.



# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో వార్డుల్లో పర్యటిస్తున్నారని, ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనల ప్రకారం జాగ్రత్తగా ఉండాలన్నారు. నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ ఉధృతం చేయాలని ఆరోగ్య సిబ్బందికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సూచించారు.



# మండపాల వద్ద ఫ్లెక్సీలకు అనుమతి లేదు: ఎస్ఐ

**మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల వద్ద ఫ్లెక్సీలకు అనుమతి లేదని పట్టణ ఎస్ఐ నారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిమజ్జన సమయంలో కమిటి సభ్యులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరి అన్నారు. మండపం ఏర్పాటు ప్రదేశంలో ఎటువంటి వివాదం ఉండకూడదన్నారు.



# పౌష్టికాహారంపై అవగాహన సదస్సు

మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకొని కిశోర బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ దుర్గ తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన ఈనెల 30వ తేదీ వరకు మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కిశోర బాలికలకు రక్తపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా సీపీఐ రైతు సంఘం మాజీ అధ్యక్షుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను ఆయన సందర్శించి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లుగా కాలం కలిసిరాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కనీసం ఈ సంవత్సరమైనా పంటు పండుతాయని ఆశించిన రైతాంగాన్ని అకాల వర్షం నట్టేట ముంచిందన్నారు. దీంతో వేలాది ఎకరాల పత్తి పైరు ఎర్రబారిందని, ఇక ముదురు పత్తికైతే గూడ రాలిపోయి కాయలు కుళ్లిపోయినట్లు గుర్తించామ న్నారు. వేలకు వేలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులతోపాటు ఆరుగాలం శ్రమించిన కష్టం కూడా వృధా అయిందన్నారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖాధికారులతో సర్వే చేయించి పెట్టుబడి నగదుతోపాటు ఎరువులను కూడా ప్రభుత్వమే అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, సీహెచ్ లింగారెడ్డి, ఎం రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌వి నీచరాజకీయాలు :ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవాల్సింది పోయి జగన్ నీచరాజకీయాలు చేయడం దురదృష్టకరమని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు బుధవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా విమర్శించారు. ప్రజలు ఛీ కొట్టి తిరస్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి సాయం చేయకుండా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేయడం జగన్ రాక్షసత్వానికి నిదర్శనమన్నారు. బుడమేరు వాగు విధ్వంసం జగన్ హయాంలోనే జరిగిందని అందువల్లే వరదలు వచ్చి విజయవాడ నగరం నీటమునిగే పరిస్థితి వచ్చిందన్నారు. పాపాలు కప్పిపుచ్చుకోవడం కోసం ఎదుటివారిపై నేరాన్ని మోపే గుణం జగన్‌ది అని మండిపడ్డారు. చేతనైతే ప్రజలకు సాయం చేయాలని లేకుంటే మిన్నకుండాలని, నీచమైన మాటలు వద్దని హితవు పలికారు.




# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**నూజెండ్ల, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రవ్వారం గ్రామంలో పోషకాహార మాసోత్స వాలు ర్యాలీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపివో అనురాధ, సూపర్‌వైజర్ విన్యాసమ్మ, స్కూల్ హెచ్ఎం గల్లా కృష్ణారావు, అంగన్‌వాడీ సెంటర్ నిర్వాహకులు లక్ష్మీ రాజ్యం, నాగవల్లి, లలితకుమారి, సుబ్బమాంబ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలు గృహాలు సందర్శించి సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని పోషకాహార విలువను తెలియజేశారు.



# వరద బాధితులకు తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది సహాయం

**వినుకొండ, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం వినుకొండ తహాశీల్దార్ కార్యాలయం, మున్సిపాలిటి కార్యాలయం సంయుక్తంగా సేకరించిన సుమారు రూ. 1,30,000 విలువల గల బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు, కొవ్వొతులు, అగ్గిపెట్టెలు తదితర సామాగ్రిని వినుకొండ మండల కేంద్రం నుంచి బుధవారం తరలించడమైంది. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, తహాశీల్ధార్, కమీషనర్, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన వినుకొండ మున్సిపల్ కమీషనర్

**వినుకొండ, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినుకొండ మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ తరలివెళ్లారు. ఆయనకు విజయవాడ కార్పొరేషన్‌లో విధులు నిర్వహించిన అనుభవం ఉన్న రిత్యా విపత్తు సహాయక చర్యలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాలతో వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు కమీషనర్‌ను అభినందిస్తున్నారు.



# యువతకు వాలీబాల్ కిట్స్ పంపిణీ

దుర్గి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ యువతకు వాలీబాల్ కిట్‌ను అందచేశారు. బుధవారం కోలగొట్లకు చెందిన యువతకు ఎస్సై వాలీబాల్‌కిట్‌ను అందించి యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవితాన్ని గడపాలన్నారు. ఖాళీ సమయాల్లో క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యానికి ఎంతో తోడ్పడతాయన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు సమాచారం తెలిస్తే తమకు తెలియపరచాలని సూచించారు.



# ప్రజలకు కష్టం వస్తే తీర్చే సమర్థుడు చంద్రబాబు : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**రెంటచింతల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు కష్టం వస్తే ముందుండి తీర్చగల సమర్థుడు రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు నాయుడు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం విజయవాడ నగరంలోని అజిత్‌సింగ్ నగర్, చిట్టి నగర్, మిల్క్ ఫ్యాక్టరీ ఏరియాలో బ్రహ్మానందరెడ్డి బృందం పర్యటిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు ఇంటింటికి వెళ్లి ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్ల పంపిణీ చేశారు. వరద బాధితులను చంద్రబాబునాయుడు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో కురిసిన భారీ వర్షాలు బెజవాడను నీట మునిగేలా చేశాయని, అయితే అపార అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు వరద ముంపు నుంచి విజయవాడను బయట పడేసేందుకు తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయని తెలిపారు. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు చేపట్టిన సహాయక చర్యలు చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. విజయవాడ సిటీ వరద ముంపు ప్రాంత ప్రజలకు రక్షణ కవచంలా ముఖ్యమంత్రి ఉంటూ ప్రజల్లో మనోధైర్యాన్ని కల్పించడంతోపాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ముంపు ప్రాంతాల్లో ఉండేలా నిర్ణయం తీసుకోవడం తోనే నేడు వందలాది మంది ప్రాణాలను కాపాడగలిగారన్నారు. వరద ముంపులో చిక్కుకున్న బాధితులను గుర్తించి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వ యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. ఇప్పుడు విజయవాడలో నెలకొన్న పరిస్థితులను బట్టి చూస్తే చంద్రబాబు లాంటి నాయకత్వం ఎంత అవసరమో తెలియవచ్చిందన్నారు. ప్రధానంగా కొన్ని గంటల వ్యవధిలోనే కేంద్రం నుంచి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను ప్రత్యేక ఎలక్ట్రికల్ బోట్లను విజయవాడకు తెప్పించడంలో కృషి చేశారన్నారు. హెలికాప్టర్ ద్వారా వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార పొట్లాలు అందించి పునరావాత కేంద్రాలకు తరలించడం, సిటీ పరిసర ప్రాంతాల్లో వరద ముంపునకు గురైన బాధితులను అన్ని విధాల ఆదుకోవడంలోనూ సీఎం చంద్రబాబునాయుడు అక్కడే ఉంటూ రక్షణ కల్పించడాన్ని యావత్ దేశంలోని రాజకీయ ప్రముఖులు అందరూ అభినందిస్తున్నారన్నారు. ఎప్పుడు ఎక్కడ కష్టం వచ్చినా ప్రజల కష్టాలు తీర్చేందుకు చంద్రబాబు ముందుండి పనిచేస్తారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# అక్రమ మద్యం స్వాధీనం

మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: మాచర్ల సెబ్ అధికారులు బుధవారం పట్టణంలోని పాత వడ్డెరపాలెంలో తనిఖీలు జరిపారు. మంజుల శ్రీనివాసరావు అనే వ్యక్తి వద్ద 15 బాటిళ్ల అక్రమ మద్యం గుర్తించారు. మద్యంను స్వాధీనం చేసుకొని శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు.




# వరద బాధితులకు పరాశక్తి సిమెంట్స్ సాయం

**రెంటచింతల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం దాతలు ముందుకు రావాలని కోరడంతో పరాశక్తి సిమెంట్ యాజమాన్యం తక్షణమే స్పందించింది. ఈ మేరకు బుధవారం వివిధ వాహనాల్లో సరుకులను తీసుకెళ్లి గుంటూరు కలెక్టరేట్లో రెవెన్యూ అధికారి వినాయక్‌కు అందించారు. తహసీల్దార్ కరుణకుమార్ ఫ్యాక్టరీ ఉన్నతోద్యోగి కీసర వేణుగోపాలరెడ్డిలు వేల వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు 100 దుప్పట్లును వారికిచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కరుణకుమార్ మాట్లాడుతూ విశాఖ హుదూద్ తుఫాన్, కరోనా సమయంలో పరాశక్తి యాజమాన్యం చేసిన సహాయాన్ని గుర్తు చేసి పలువురికి మార్గదర్శకులయ్యారని కొనియాడారు.



# విజయపురిసౌత్ నూతన ఎస్సైగా మొహమ్మద్ షఫీ

**విజయపురిసౌత్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** విజయపురిసౌత్ నూతన ఎస్సైగా షేక్ మొహమ్మద్ షఫీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఎలాంటి గొడవలు, అల్లర్లు సృష్టించకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన షఫీ గతంలో చిలకలూరిపేట, రాజుపాలెంలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం క్రోసూరులో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ, సాధారణ బదిలీల్లో భాగంగా క్రోసూరు నుంచి విజయపురిసౌత్‌కు వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన పట్టాభిరామయ్య సంతమాగులూరుకు బదిలీ అయ్యారు.



# అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూ

**విజయపురిసౌత్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ దక్షిణ విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ వైఎన్ఎస్ చౌదరి బుధవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాల ప్రాంగణంలో జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావాలన్నారు. ఖాళీల వివరాలు కామర్స్-2, ఎకనమిక్స్-1, కెమిస్ట్రీ-1, తెలుగు-1, మేథమేటిక్స్-1, కంప్యూటర్ సైన్స్-1 పోస్టులు ఉన్నాయి. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులు తగ్గకుండా ఉండాలి. యూజీసీ నెట్, ఏపీ సెట్, పీహెచ్‌డీతోపాటు ఇంగ్లీషు మీడియంలో బోధించగలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7036318863 నంబర్లో సంప్రదించాలన్నారు.

# గ్రామాలు ముంపునకు గురవడం బాధాకరం

## జనసేన నియోజకవర్గ సమన్వయకర్త అంకారావు

గురజాల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: భారీ వర్షాలకు గ్రామాలు ముంపునకు గురవడం చాలా బాధాకరమని జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు అన్నారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధితులకు న్యాయం జరిగేలా చూడడానికి అందరికీ భోజనాలు అందించడం, అర్ధరాత్రి వేళ కూడా బాధితులను పరామర్శించడం హర్షణీయమన్నారు. గత రెండు రోజుల నుంచి వైసీపీ నేతలు పవన్ కలీ్యాణ్ ఎక్కడ, బాధితులను పరామర్శించరా అని ప్రశ్నిస్తున్నారన్నారు. పాలకులు ప్రభుత్వ ఖజానా నుంచి సొమ్ము ఖర్చు చేయడం చూశామే గానీ తన సొంత నిధులు ఖర్చు పెట్టడం ఏనాడైనా చూశామా అన్నారు. పవన్ కల్యాణ్ రూ. 6 కోట్ల సొంత డబ్బులు మంజూరు చేయడం పట్ల ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఆయన నేతృత్వంలో జనసేన పార్టీలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు రెండు రోజుల క్రితం పది రైళ్ల అధిక వర్షాల వల్ల రూట్ మళ్లిస్తే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పది వేల మందికి భోజన సదుపాయాలు, పండ్లు పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో పోలవరం, అమరావతి పూర్తి చేసుకొని రాష్ట్రాన్ని బంగారు భవిష్యత్తులో నడిపిస్తారన్నారు. ఎమ్మెల్యే యరపతినేని సారథ్యంలో గురజాల నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. వైసీపీ నాయకులు చేతనైన సహాయాన్ని ప్రభుత్వానికి అందజేయాలే గానీ విమర్శలు చేయడం సరైంది కాదని హెచ్చరించారు.

MN 7 PAGE-GNT:MN 7 PAGE-GNT 01/01/01 7:33 AM Page 1



## వరద ముంపు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చెపట్టాలి : కలెక్టర్

**బాపట్ల, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** వరద ముంపు గ్రామాల్లో ప్రజలకు అంటు రోగాలు ప్రభలకుండ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు మండల స్థాయి అధికారులు చేపట్టాలని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. బుధవారం కొల్లూరు సచ్చివాలయం వద్ద అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండ ఉందని అన్నారు. గత 10సంవత్సరాలలో ఈ స్థాయిలో వరద చూడలేదని అధికారులంతా పనిచేసిన



తీరువలన విపత్తునుండి బయటపడ్డామని అన్నారు. గ్రామాలలో బ్లీచింగ్ చల్లి వర్షపునీరు నిల్వవుండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయితీ కార్యలయాలలో పారిశుద్ధ్య పరికరాలు లేకపోతే ఏర్పాటు చేసుకోవాలన్నారు. దోమలు వృద్ధిచెందకుండా ప్రతి రోజు ఫాగింగ్ చేయాలని మురుగు డ్రైన్‌లను శుభ్రం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిఓ రవికుమార్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డీవిసి కాలనీలో అదుపులోకి వచ్చిన వరద ఉధృతి

- -ఆయిల్ ఇంజన్ల ద్వారా వరద నీరు బయటకు
- -అంటువ్యాధులువ్యాప్తిచెందకుండా పారిశుద్ధ్యకార్యక్రమాలు
- -కొనసాగుతున్న పునరావాస కేంద్రం
- -నేడు బాధితులకు ప్రభుత్వ సాయం అందజేత
- -ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మునిసిపల్ కమిషనర్

పొన్నూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడం కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని డీవిసి కాలనీ నీట మునిగిన విషయం పాఠకులకు విధితమే. ఆదివారం కొంత మేరకు మాత్రమే కాలనీలోకి ప్రవేశించిన వరద సోమవారానికి తన ఉధృతిని పెంచింది. దీంతో సుమారు 50గృహాలలోకి పూర్తిగా నీరు రావడంతో సుమారు 200మందిని అక్కడే పునరావాస కేంద్రానికి తరలించి, వారికి భోజన, వసతి ఏర్పాట్లు చేశారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కాలనీలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ అధికారులను అక్కడే ఉంచి వరద ఉధృతి పెరగకుండా చర్యలు చేపట్టారు. ఇళ్ళల్లోకి, వీధుల్లోకి వచ్చిన వరద నీటిని బయటకు పంపేందుకు ఆయిల్ ఇంజన్ల సహాయం తీసుకున్నారు. ఇకపోతే వరద తగ్గుముఖం పట్టాక కాలనీలో ఎలాంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. రోడ్లపైకి వచ్చిన బురదను తొలగించడం, బ్లీచింగ్ సున్నం పిచికారి చేయడంతోపాటు దోమల నివారణకు



ఆయిల్ పిచికారి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. మునిసిపల్ డిఇ ఎం.ఏడుకొండలు, మునిసిపల్ ఎఈ రాజేష్, శానిటరీ సెక్రటరీ దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది ఏర్పాట్లు



డివిసి కాలనిలో తుంగభద్ర కట్టను పరిశీలిస్తున్న అధికారులు

చేస్తున్నారు. హెల్త్ క్యాంపు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సేవలు అందిస్తున్నారు. తుంగభద్ర కాల్వ కట్టలు బలహీనంగా ఉండడంతో ఇసుకతో బలోపేతం చేసే పనిని ప్రారంభించారు అధికారులు. కాలనీలోని ప్రజలకు ఎలాంటి అవసరమున్నా తమను సంప్రదించాలని అక్కడి అధికారులు కోరుతున్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తా

### -మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

**బాపట్ల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** బిజెపి పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా బిజెపి కార్యలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమలో ఆయన




ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణానికి తమ పోలవరం ప్రాజెక్ట్‌కు కేంద్రం నిధులను సమకురుస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడిఉందన్నారు. రాష్ట్రంలో బిజెపికి ఆదరణ పెరుగుతుందని రాబోవురోజుల్లో క్రీయాశీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన నియోజకవర్గంలో బిజెపి అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో కూటిమి ప్రభుత్వం ఏర్పడటానికి ప్రజలు ఎంత కృషి చేశారో వారి సమస్యల పట్ల కూడ బిజెపి పోరాడేందుకు సిద్దంగా ఉందన్నారు. పార్టిపై నమ్మకాన్ని కొల్పోకుండ పేద, బడుగు వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో అవినీతికి తావులేకుండా అధికారులంతా పనిచేయాలని ప్రజల అభిమానంను ఉద్యోగులు పొందేవిధంగా ప్రజాసేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ

### స్వయంగా భోజనం, నీళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

**కారంపూడి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో విజయవాడలో వరద బాధిత సహాయ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి రెండోరోజు బుధవారం పాల్గొన్నారు. బాధితులకు మనో ధైర్యం నింపుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలియజేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వరద బాధిత ప్రజలు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి వర్షపు నీటిలో నడచుకుంటూ వెళ్లి స్వయంగా బాధితులకు ఆహార పొట్లాలు, పాలు, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. బ్రహ్మనందరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తమలపాకు తోటలను పరిశీలించిన ఉద్యానశాఖాధికారి


**పొన్నూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు, చింతలపూడి గ్రామాల్లో ఉద్యాన పంటలను ఆశాఖ జిల్లా అధికారి వి.రవీంద్రబాబు బుధవారం సందర్శించి పరిశీలించారు. తమలపాకు తోటలో అధిక వర్షాలకు లేత, ముదురు తోటల్లో వంగిన అవిశెలను లేపి తీగల మొక్కల దగ్గర మట్టిని ఎగదోయాలని సూచించారు. తీగ నాటిన తోటలో అవిశెలను పలుచన చేసుకుంటే తేమ త్వరగా ఆవిరైపోతుందన్నారు. ముదురు తోటలలో తెగిన తీగతలను త్రుంచి వేసి ఒకశాతము బోర్డో మిశ్రమము, 0.3శాతం(మూడు గ్రాముల నీటికి) కలిపి పిచికారి చేయాలన్నారు. తీగ పాదులలో అయితే ఒకశాతం బోర్డో మిశ్రమాన్ని,



పాపర్ ఆక్సిక్లోరైడ్‌ను మట్టి పూర్తిగా తుడిచేలా పోయాలన్నారు. మండల ఉద్యానశాఖాధికారి పీట ఉష ఉద్యాన పంటలలో అధిక వర్షాలకు పంటలు దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాధికారి డివి సుబ్బారావు, కె.రత్నతేజశ్రీ, రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ

**బాపట్ల, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** బాపట్ల మండల పరిధిలోని శ్రీ విశ్వజనని పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొల్లూరు మండలంలోని వరద బాధితులకు 5వేల పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు విశ్వజనని పరిషత్ సంస్థ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



పెసరలంక, గాజులంక, పెదలంక, చింతలంక, సుద్దలంక గ్రామాలలో సుమారు 5వేలు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు సంస్థ సభ్యులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. వరద బాధితలును ఆదుకోవటానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

## వరద బాధితులకు విజ్ఞాన్స్ వర్సిటీ చేయూత

**పొన్నూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజయవాడలోని వరద బాధితులకు చేయూతగా ఆహారాన్ని అందించామని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ నుంచి వరుసగా రెండో రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ఆరు బస్సులకు జెండా ఊపి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ తరపున వరద బాధితుల కోసం 10వేల కిచిడి, పెరుగన్నం, వాటర్ ప్యాకెట్లను ప్రత్యేకంగా ప్యాకింగ్ చేయించి బాధితులకు అందించామన్నారు. ఇది కష్ట సమయమని, ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన తరుణమన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. అలాగే ప్రజలందరూ మానవ సేవే మాధవసేవ అనే సిద్ధాంతంతో ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదభరితంగా మద్దూరు బ్రిడ్జి

**అమరావతి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని మద్దూరు బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. ఆ వైపుగా రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు, ప్రజలు ఇక్కట్లకు ఎదుర్కొంటున్నారు. బుధవారం బ్రిడ్జిని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నాయకులు బి.సూరిబాబు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం బ్రిడ్జి నిర్మించడం జరిగిందన్నారు. భారీ వర్షాలు, వరద నీరు పొంగిపొర్లడంతో బ్రిడ్జి ప్రమాదం అంచున ఉందన్నారు. ఈ బ్రిడ్జిపై విజయవాడ వరకు



నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. అలాగే వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను నాయకులు పరిశీలించారు. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి : ఎడిఎ రామకోటేశ్వరి

**పొన్నూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పొన్నూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని పొన్నూరు, చేబ్రోలు మండలాల రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని ఎడిఎ వి.రామకోటేశ్వరి సూచించారు. ఇప్పటి వరకు 37,194ఎకరాల్లో పంట వేసినట్లు చెప్పారు. రైతులు వేసిన పంటను వ్యవసాయశాఖ సిబ్బంది ఈ పంటలో నమోదు చేసే కార్యక్రమాని న్ గత నెల రోజుల నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 31,487ఎరాల్లో రైతులు ఈ పంటలో తమ వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు ఈ పంటలో



తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్‌తో ఈకెవైసి పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ పంటలో నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అందించే అన్ని పథకాలకు అర్హులవుతారని చెప్పారు. పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో ఇప్పటి వరకు పంట వేసిన రైతులందరూ రాబోయే రెండు రోజుల్లో తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల వద్ద సిబ్బంది ద్వారా ఈ పంటలో తమ వివరాలను నమోదు చేసుకొని ఈకెవైసి కూడా పూర్తి చేసుకోవాలని రామకోటేశ్వరి కోరారు.

## ఆర్యవైశ్య వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పంపిణీ

**కర్లపాలెం, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** కర్లపాలెంకి చెందిన ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం లంక గ్రామాల పరిధిలో ఉన్న వారికి ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ్యులు తాగునీరు ఆహారం బిస్కెట్లు పండ్లు తీసుకొని కర్లపాలెం నుంచి లంక గ్రామాలకు వెళ్లి వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు చేతుల మీదుగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద వల్ల సర్వసం కోల్పోయిన వారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలన్నారు. ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వారు చేస్తున్న ఈ మంచి పనిని బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ, వేమూరి శాసన సభ్యులు నక్క ఆనంద



బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి రాంబాబు, పొనుగంటి సురేష్ గిరి, తూనుగుంట్ల సుబ్బారావు, రమేష్ గంగిశెట్టి శ్రీను, తూనుగుంట్ల సత్యనారాయణ రావు, కోడూరి చంద్ర, రామకృష్ణ, కిషోర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## పల్లోటి జూనియర్ కళాశాలలో దేశభక్తి పై అవగాహన సదస్సు

**అమరావతి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పల్లోటి జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం దేశభక్తిపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పల్లోటి ఫాదర్ వినోద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పి.బి.శేఖర్ ఆర్మీ జవాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తిని మనము కలిగి ఉండాలన్నారు. ఇప్పుడు ఉన్న వరద బాధితులకు ఏ విధంగా ఆర్మీ సహాయాన్ని అందిస్తారో అదే విధమైన సహాయాన్ని మనం ఇతరులకు మనవంతుగా సహాయం చేయాలని కోరారు. దేశం కోసం వారి ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల శ్రేయస్సు కొరకు త్యాగం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి జీవించాలని కోరారు. కళాశాల డైరెక్టర్ ఫాదర్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రేమ, త్యాగం, శ్రమ అనే సుగుణాలతో ఎదిగి ఈ వరద బారిన పడిన వారికి మనవంతు సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లోటి కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నీళ్ల బాటిళ్ల పంపిణీ

కారంపూడి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: ఇటీవల కురిసిన తుపాను తాకిడికి విజయవాడ నగరంలో వరద బీభత్సం సృష్టించడంతో శ్రీసిమెంటు యాజమాన్యం, శ్రీచక్ర సిమెంట్స్ ప్రైవేటు లిమిటెడ్ యాజమాన్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాధితులను ఆదుకునేందుకు నీళ్ల బాటిళ్లను బుధవారం స్థానిక తహశీల్దారు కార్యలయం నుంచి విజయ వాడకు ప్రత్యేక వాహనంలో పంపారు. వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు



అందిస్తామని ఫ్యాక్టరీల యాజమాన్యం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం, శ్రీ సిమెంట్ జనరల్ మేనేజరు కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజరు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, తహశీల్దారు ప్రసాద్, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో పోలిశెట్టి వెంకటేశ్వర్లు, పసుపులేటి సైదులు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వెలుగు సిబ్బంది సాయం

కారంపూడి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు డీఆర్డీఏ పీడీ బాలునాయక్ ఆధ్వర్యంలో కారంపూడి వెలుగు సిబ్బంది బుధవారం ఆహార పదార్థాలు, మంచినీళ్ల బాటిళ్లను బాధితులకు అందజేశారు. మేము సైతం అంటూ వెలుగు సిబ్బంది ఏపీఎం శివకుమార్, సీసీ మల్లేశ్వరరావు,




ఆశీర్వాదం, ప్రభావతి, వీరకుమారి, ఎల్‌సీ కోటేశ్వరరావు తదితరులు విజయవాడ వెళ్లి భోజన పదార్థాలు, నీళ్ల బాటిళ్లను పంపిణీ చేశారు.

## కాల్వల్లో గుర్రపుడెక్కను తొలగించి రైతులను ఆదుకొండి: అశోక్‌బాబు

**అమృతలూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** డ్రైనేజీ, ఇరిగేషన్ అధికారులు డ్రైన్‌లు, కాల్వల్లో ఉన్న తూటికాడ, గుర్రపుడెక్కలను తొలగించి రైతులను ఆదుకోవాలని వైయస్ఆర్‌సిపి వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోవాడ గ్రామంలో నీటి మునిగిన వరిపంట పొలాలను, తూటికాడ పేరుకుపోయిన డ్రైన్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వల్లో తూటికాడ, గుర్రపుడెక్కలను



అధికారులు తొలగించపోవడం వలన వర్షపు నీరు దిగువకు పారుదల లేక రైతులు కష్టపడి సాగుచేసుకున్న వరిపంట నీట మునిగిందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి కాల్వలు, డ్రైన్‌ల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటికాడ తొలగిస్తే రైతులు వరద ముంపు నుండి బయటపడతారని తెలిపారు. పరిశీలనలో అశోక్‌బాబు వెంట వైయస్ఆర్‌సిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగకు సింగిల్ విండో క్లియరెన్స్

గురజాల, సెప్టెంబరు 4 ప్రభాతవార్తః వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపం ఏర్పాటు చేసే ప్రజల కోసం ప్రత్యేకంగా సింగిల్ విండో క్లియరెన్స్ విధానం ప్రభుత్వం తీసుకొచ్చిందని సీఐ భాస్కర్ తెలిపారు. ఇంతకు ముందు వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపకశాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్, పోలీసు శాఖల నుంచి ఎన్‌వోసి పత్రం తీసుకోవాల్సి ఉండేదన్నారు. దీని కోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రజల వెసులుబాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకొచ్చిందన్నారు. ఇందులో భాగంగా ప్రజలు 7995095800 నంబరుకు వాట్సాప్ ద్వారా హాయ్ అనే సందేశం పంపిస్తే నిరభ్యంతర పత్రం కోసం అనుసరించాల్సిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల మొబైల్‌కు వస్తుందన్నారు. ఈ తరువాత ప్రజలు జీఎఎన్ఈఎస్‌హెచ్‌టిఎస్ఎవి.ఎన్ఈటి అనే వెబ్‌సైట్‌లో గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, ఏ పోలీస్‌స్టేష్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు



జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు వెళ్తుందన్నారు. ఎస్‌హెచ్‌వో ఆధ్వర్యాన పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారన్నారు. అనుమతిని అవసరమైన వివరాలు తెలియజేస్తారన్నారు. ఈ పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచాలన్నారు. పోలీసుల సందర్శన సమయంలో క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి తనిఖీ చేస్తారని చెప్పారు. అలాగే మండపాల వద్ద ఫ్లెక్సీలకు అనుమతి లేదన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జన సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరి అని అన్నారు. మండపం ఏర్పాటు స్థలంలో వివాదం ఉండకూడదన్నారు. ప్రైవేటు వ్యక్తి స్థలమైతే స్థల యజమాన్ని అనుపతి ఉండాలన్నారు. మత హింసలకు సంబంధించిన గొడవలు ఉండకూడదని, మండపం వద్ద ఐదు ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జన ఊరేగింపులో వంద మందికి మించి ఉండకూడదని, విద్యుత్ ఆటంకాలు ఉండకూడదని, వృద్దులు, చిన్నారులను అనుమతించవద్దని, డీజే అనుమతి తీసుకోవాలని, నిమజ్జనం ముందు పోలీసులకు సమాచారం అందించాలని, బాణాసంచాలకు అనుమతి లేదని సీఐ భాస్కర్ చెప్పారు.

## విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

**అమరావతి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విష జ్వరాలతో ప్రజలు పంచాన పడ్డారు. గత రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాలకు జలుబు, దగ్గులతో కూడిన జ్వరం ఏర్పడి ప్రజలు అధిక సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలివెళ్ళారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని ప్రజలు కాచి చల్లార్చిన నీటిని సేవించాలని డాక్టర్లు సూచించారు.

## జక్కులూరి సాగర్ పై దాడి హేయమైన చర్య : ఎమ్మార్పీయస్

**అమరావతి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** దివ్యాంగుడు జక్కులూరి సాగర్‌పై దాడి హేయమైన చర్య అని ఎమ్మార్పీయస్ నాయకులు అన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కోశాధికారి కంచర్ల జాన్‌బాబు, ఎమ్మార్పీయస్ అమరావతి మండల అధ్యక్షులు పేరుపోగు వెంకటస్వామి



మాదిగ, ఎంఈఏ ప్రధాన కార్యదర్శి చిలకా బోడియా, ఎమ్మార్పీయస్ సీనియర్ నాయకులు మాదిగ నందూరు శ్రీనివాసరావు, ఎమ్మార్పీయస్ సీనియర్ నాయకులు నందూరు స్వామి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సర్దుబాటు ఆపాలి : చందోలు రవికుమార్

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : నిబంధలకు వ్యతిరేకంగా చేసిన ఉపాధ్యాయ సర్దుబాటు ఆపాలని మోడల్ టీచర్స్ యూనైటెడ్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(ఎంటియు ఏపి) చందోలు రవికుమార్ నాయకత్వంలో గుంటూరు విద్య ఉప సంచాలకులు లింగేశ్వరరెడ్డి ని కలసి ఉపాధ్యాయుల పని సర్ధుబాటు ప్రక్రియలో జరిగిన అవకతవకలు సరిచేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా చందోలు రవికుమార్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలల్లో మిగులు ఉపాధ్యాయులను గుంటూరు నగరపాలక సంస్థలో సర్దుబాటు చేయడం నిబంధనలకు వ్యతిరేకం అని అన్నారు. వారిని వెంటనే తిరిగి వారి యాజమాన్య పరిధిలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలకు పంపాల్సిందిగా కోరారు. దీనికి ఆర్‌జేడి సానుకూలంగా స్పందించి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌జేడి ని కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, నగర అధ్యక్షులు వై.మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అర్ఫతుల్లా, పి.రమేష్, కె.గోపి, తదితరులు పాల్గొన్నారు.

MN 8 PAGE-vja:MN 8 PAGE-vja 01/01/01 9:51 AM Page 1



# కరకట్టవాసులను అన్నివిధాలా ఆదుకుంటాం

## -రాష్ట్రగృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి

పెనమలూరు సెప్టెంబరు4 ప్రభాతవార్త : వరద బాధితులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని రాష్ట్రగృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసుపార్థసారథి హామీ ఇచ్చారు. తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు గ్రామం నందు వరద ప్రభావిత ప్రాంతాలను బుధవారం మంత్రివర్యులు కొలుసుపార్థసారథి, పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ కలిసి పర్యటించారు. ముంపుకు గురైన బాధితుల సంరక్షణ ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.వారికి ఆహారము,నీరు అందజేతలో ప్రత్యేకశ్రద్ధ వహించాలని అధికారులకు సూచన లిచ్చారు.పెనమలూరు మండలం కరకట్టపై పెదపులిపాక శ్రీనగర్ కాలనీ ప్రాంతాల్లో స్థానికులతో కలసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లడుతూ ప్రకాశంబ్యారేజీ నిర్మించాక ఎన్నడూ ఊహించని విథంగా కృష్ణానదికి వరద రావడం వేలాది మంది నిరాశ్రయులవడం జరిగిందని ప్రకృతి వైపరిత్యము కారణమని దీనిని ఎదుర్కొనడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందస్తు ప్రణాళికతో ఉన్నారని



తెలిపారు.ముఖ్యమంత్రి 200బోట్లు,7హెలికాప్టర్లు,40డ్రోన్‌లు వినియోగించి ముంపు ప్రాంతాల్లో బాధితులకు ఆహారం మంచినీరు సరఫరా చేస్తున్నారని తెలిపారు.వర్షాలు వరద తగ్గగానే జరిగిన నష్టం అంచనావేసి బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామ న్నారు. పాడైన విద్యుత్,కరెంటు మీటర్లు,పాడైన గృహాలకు ఉచితంగా మరమ్మత్తులు చేయుటకు కృషి చేస్తామని బాధితులకు భరోసా కల్పించారు. మానవతావాదులు ఎన్జీవోలు ముందుక వచ్చి సహాయం అందిస్తున్నారని వారి కృషి అభినందనీయమన్నారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ మాట్లాడుతూ నీటమునిగిన ఇంటి కరెంటుమీటర్లు, తడిసి పాడైన విద్యార్థుల సర్టిఫికెట్‌లు 15రోజుల్లో తిరిగి పొందుటకు చర్యలు చేపట్టారని తెలిపారు.ఎమార్వో ,ఎంపిడివో,అనుమోలు ప్రభాకరరావు,కోయాఆనంద్‌ప్రసాద్ సంబంధి త అధికారయంత్రాంగం కరకట్ట సందర్శనలో ఉన్నారు.

## కార్నియల్ వ్యాధులతో అంధత్వం

**అమరావతి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** కార్నియల్ వ్యాదులతో అంధత్వం, దృష్టిలోపాలు వస్తాయని వాటి నివారణకు కార్నియా మార్పిడి చేయాలని ఎల్‌వి ప్రసాద్ కార్నియా అండ్ యాంటిరియర్ సెగ్మెంట్ స్పెషలిస్ట్ డా అరవింద్ రాయ్ అన్నారు. విజయవాడలో జాతీయ నేత్రదానం పక్షం సందర్భంగా ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో నిర్వహించగా ముఖ్యఅతితిగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ వ్యాదులపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ తరహా సదస్సులు ఎంతో ఉపయోగకరమన్నారు. భారతదేశంలో ప్రస్తుతం సంవత్సరానికి 25వేల మందికి మాత్రమే కార్నియా మార్పిడి జరుగుతోందని, కార్నియల్ కణజాలాల కొరత చాలా ఉందన్నారు. ప్రజలు నేత్రదానంపై అపోహలు వీడి నేత్ర దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఎస్‌ఎంఎఫ్‌జి ఇండియా వాషి ముంబయ్‌లో వెయ్యవ శాఖ ప్రారంభం

**అమరావతి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** భారతదేశపు బ్యాంకేతర ఆర్థిక రంగం (ఎన్‌బిఎఫ్‌సి)లో ప్రముఖ సంస్థ అయిన ఎస్‌ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వాషి నవీ ముంబైలో తమ 1000 వ శాఖను ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. ఈ సందర్భంగా లాండ్‌మార్క్ వంటి ఈ సంఘటనలవల్ల దేశంలో తమ ప్రాభవాన్ని విస్తరించడం, వ్యాప్తి తక్కువగా వున్న మార్కెట్లకు కూడా ఆర్థిక సేవలందించే దృఢ నిశ్చయంతో ఒక ప్రత్యేక కవర్‌ను, మై స్టాంప్‌ని విడుదల చేయడానికి తాము ఇండియా పోస్ట్‌తో చేతులు కలిపామన్నారు. ఈ అధికారిక విడుదల ఉత్సవ సభను ముంబైలోని జపాన్ కాన్సులేట్ జనరల్ నుండి నుండి కాన్సల్ జనరల్ యాగి కోజి, మహారాష్ట్ర సర్కిల్ తపాల సేవల నిర్దేశకులు అభిజిత్ బనోసడేలతో పాటు, ఎస్‌ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఎండి శాంతను మిత్రా పాల్గొన్నారన్నారు.

## జావా 42 ఎఫ్‌జె ఆవిష్కారం

**విజయవాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** భారతదేశంలో నియో క్లాసిక్ విభాగానికి మార్గదర్శకులైన జావా యెజ్డీ మోటార్‌సైకిల్స్, జావా 42వ లైఫ్ సిరీస్‌లో సరికొత్త సభ్యుడైన సరికొత్త జావా 42 ఎఫ్‌జెను మార్కెట్లో ఆవిష్కరించినట్లు సంస్థ సహ వ్యవస్థాపకులు అనుపమ్ తరేజా ప్రకటించారు. అసమాన రైడింగ్ అనుభవంకోసం ఇంజనీరింగ్కౌ తమ డిజైన్ నేడ్ విధానం కలిగివుందని తెలిపారు.

## బ్యాటిల్ రాయల్ గేం బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియా ఆవిష్కారం

**విజయవాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** లీనమయ్యే వినోదానుభవాల్లో అగ్రగామి డాల్బీ లేబొరేటరీస్, డాల్బీ అట్మోస్ ఆడియో ఇప్పుడు బారతదేశంలో యువత అత్యంత ఇష్టపడే బ్యాటిల్ రాయల్ గేం బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియా (బిజిఎంఐ)లో అందుబాటులోకి వచ్చిందని దాని రూపకర్త క్రాఫ్టాన్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ సిద్ధార్థ్ మల్హోత్రా ప్రకటించారు. బిజిఎంఐ ఆరేనా లేదా టీం డెత్ మ్యాచ్ మోడ్లో, గేమింగ్ అనుభవంలో వాస్తవంలో వినిపించే శబ్ధాన్ని అగ్రస్థానంలో వుంచుతుందన్నారు. మొబైల్ ప్లేయర్లు డాల్బీతో తమ అభిమాన గేమ్‌ను ఎక్కువగా ఇష్టపడతారన్నారు.

## పండుగ సీజన్లో అమేజాన్ గొప్ప ఆఫర్లు

విజయవాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : ఈ పండుగసీజన్లో అమేజాన్ షాపింగ్‌తో పండుగకళ తెచ్చుకొండి అంటూ అమేజాన్ ఇండియా సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. ఈనెల 4 నుండి 8 వరకు విస్తృతశ్రేణి ఉత్పత్తులైన డాష్ బోరోసెల్, ఫిలిప్స్, క్యాబో, స్కాచ్‌బ్రైట్, స్ట్రాస్, ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ హోం, కిచెన్, అవుట్‌డోర్స్ వంటివాటిపై ఉత్తేజభరిత డీల్స్ అందిస్తునానమని, కస్టమర్లు కనీసం 40శాతం తగ్గింపు, రు.1500 కొనుగోలుపై అదనంగా రు.300 క్యాష్‌బ్యాక్ పొందుతారన్నారు.

## ఉమేష్ చంద్ర సేవలకు తెనాలి పోలీసుల ఘన నివాళి

**తెనాలి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను లెక్క చేయకుండా సేవలు అందించిన ఉమేష్ చంద్ర పోలీసు కర్తవ్యాన్ని నిర్వహించే ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రధాత అని తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు ఉమేష్‌చంద్ర సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళి అర్పించారు.



స్థానిక చెంచుపేటలోని ఉమేష్‌చంద్ర విగ్రహం సెంటర్‌లో ఆయన 25వ వర్ధంతిని పురస్కరించుకుని ఉమేష్‌చంద్ర కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు ఉమేష్‌చంద్రకు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ బి.జనార్ధనరావు ఉమేష్‌చంద్ర విగ్రహానికి పూలదండలు వేసి ఆయన సేవలు స్మరించుకుంటూ సెల్యూట్ చేశారు. పట్టణంలోని వివిధ స్టేషన్ల సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం కన్వీనర్ ఎం.రమణయ్య పర్యవేక్షణలో నందులపేటలోని షిర్డిసాయి వృద్ధాశ్రమంలో అన్నదాన సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, రూరల్ సిఐ బి.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల అధినేత మట్టుపల్లి శివప్రసాద్ చేయూత

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** తీవ్రమైన వరద ప్రభావంతో ఇబ్బంది పడుతున్న విజయవాడలోని అనేక ప్రాంతాల్లో గత నాలుగు రోజుల నుండి రోజుకు 4వేలు చొప్పున దాదాపుగా 12వేల మందికి ఆహారం నీటిని జనసేన పెద్దపలకలూరు వాలంటీర్స్ ద్వారా పంపిణీచేయించిన మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల అధినేత మట్టుపల్లి శివప్రసాద్ దాతృత్వం ప్రశంసనీయమని పలువురు




కొనియాడారు.దీనికి సహకరించిన కుమార్‌కి జనసేన నాయకులు నాగినేని సునీల్‌కుమార్,విన్నకోట మల్లికార్జునరావు,అడపాల శివనాగేశ్వరరావు,అల్లం బ్రహ్మం,ముత్యం శ్రీనివాస్,చెన్నంశెట్టి వేంకటేశ్వరరావు,ఇతరులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కష్టకాలంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న మట్టుపల్లి శివప్రసాద్‌కి మరోకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు త్వరితగతిన మంచినీరు అందించాలి : చైర్‌పర్సన్

తిరువూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : తిరువూరు నగర పంచాయతీ గత కొన్ని రోజుల క్రితం శాశ్వితంగా ఏర్పాటు చేసిన మంచినీటి పైప్‌లైన్ పనులు కొద్ది రోజులు అవ్వక మునుపే గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మళ్లీ త్రాగునీటికి అంతరాయం కలగనుంది. త్రాగునీరు బోరు పాయింటింగ్ పంగనామాలు దగ్గర నుండి వాగు గుండ వాగు మధ్యలో నుండి పంపుల బావిలో నీరు చేరి అక్కడ నుండి పైప్‌లైన్ ద్వారా ట్యాంకులకు నీరు చేరి ట్యాంకుల ద్వారా వివిధ వార్డులకు సరఫరా జరుగుతుంది. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగు నీటిమట్టం పెరిగి వాగు మధ్యలో



ఉన్నటువంటి పెద్ద పైప్‌లైన్ వాగు వరద ఉధృతికి కొట్టుకుపోయింది పంపుల బావిలోకి నీరు చేరడం లేదు. సమస్యను దగ్గరుండి పరిశీలించి పట్టణ ప్రజలకు త్వరితగతిన మంచినీరు అందించుటకు తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయ్, వైస్ చైర్‌పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, మూడు దుర్గారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గత్తం నాగేశ్వరరావు, గుమ్మ పాపారావు తిరువూరు నగర పంచాయతీ ఏఈ రోహిత్ పంపులు బావి స్కీమ్ దగ్గర వాగులోని పైపును సందర్శించడం జరిగింది.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం మానవ ధర్మం

కొల్లిపర,సెప్టెంబరు 4 ప్రభాతవార్త: ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించటమే పవనిజమని జనసేన నేత భీమవరపు వేణుగోపాలరెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి మండల కేంద్రం కొల్లిపర జనసేన నాయకులు కొల్లూరు లంక గ్రామాలలోని వరద బాధితులకు



3 వేల మందికి ఆహార పొట్లాలను అందజేసారు.ఈ సందర్భంగా వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వరదలు వచ్చాయని ఇలాంటి పరిస్థితుల్లో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం మానవ ధర్మమని పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఈ విధమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.మరో నాయకుడు భీమవరపు కిషోర్‌రెడ్డి మాటా ్లడుతూ వరద బాధితులను ఆదుకోవటంలో డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నారన్నారు. వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధి కారులను అప్రమత్తం చేయటం. .ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మంత్రి మనోహర్ చేసిన కృషిని ప్రజలందరూ ప్రశంసిస్తున్నారన్నారు.వరదల్లో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుం దన్నా రు.కట్టా శ్రీహరిరెడ్డి మాట్లాడు తూ వరద బాధితులను ఆదు కునేందుకు దాతలు..స్వచ్ఛంద సంస్థలు మానతా దృక్పదంతో స్పందించాలని కోరారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళటంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన

**పెదకూరపాడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని పాటిబండ్ల గ్రామంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి పరిశీలించారు. పంట నష్టం అంచనా జాబితాను పారదర్శకంగా సెప్టెంబర్ 10 లోపు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. గ్రామ రైతులకు ప్రస్తుతం ప్రత్తి పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రత్తి పొలంలో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించి 13-0-45 10 గ్రాములు



లేదా 19-19-19 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు, 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. 90 రోజుల వయస్సు ఉన్న పొలంలో బూస్టర్ డోస్‌గా 30 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎకరాకు వేసుకోవాలన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోరాక్స్ 1.5 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఆకుపచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది కనుక కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, ప్లాంటోమైసిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్.శ్రీధర్‌రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఐ.శాంతి, మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

**కొల్లూరు, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త :** లంక గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చిత్తశుద్ధితో చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఆయా పంచాయితీలలోని పారిశుద్ధ్య కార్మికులతో జిల్లా కలెక్టర్ బుధవారం స్థానిక కొల్లూరు సచివాలయం వద్ద వారితో సమావేశమయ్యారు. లంక గ్రామాలలో ప్రజలకు చేసే అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అన్నిశాఖల సమన్వయంతో పని చేయడం ద్వారా విఫత్తులో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం సమర్ధంగా పని చేసిందన్నారు. శతాబ్ద కాలం తర్వాత అత్యధిక వరద ప్రవహించిందన్నారు. అన్ని లంక గ్రామాలలోని గృహాలలోకి వరద, చెత్త చేరిందని తెలిపారు. దానిని తొలగించడానికి సేవా భావంతో పని చేయాలని వారిలో స్ఫూర్తి నింపారు. క్రమశిక్షణ సమయపాలన ప్రజా సంతృప్తి కొలమానంగా విధులు నిర్వహించాలన్నారు. చెత్త చెదారం, బురద తొలగించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం కొరకు 350మంది పారిశుద్ధ్య కార్మికులు విధుల్లోకి వచ్చారన్నారు. గ్రామాలలోని ప్రజలు, సచివాలయాల సిబ్బంది సహకారంతో పని చేయాలన్నారు. అత్యధికంగా పనిముట్లు కొనుగోలు చేశామన్నారు. 25కిలోలతో ఉన్న ఒక వెయ్యి బ్లీచింగ్ బ్యాగులు, 50కేజీలున్న రెండు వేల సున్నం బ్యాగులు, 1000లీటర్ల ఫినాయిల్, 10ట్రాక్టర్లు, 15ఫాగింగ్ యంత్రాలు, 200కాల్వ పారలు, మరో 200చేతిపారలు, 200గొడ్డళ్ళు, 200దంతెల, 200చీపుర్లు, 200పడక చీపురులు లంక గ్రామాలకు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రవికుమార్, పంచాయితీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవగాహనలో టీచర్స్ డే వేడుకలు

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేది గురువారం ఉదయం 11గంటలకు స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో టీచర్స్ డే వేడుకలు జరుగుతాయని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమంలో ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం ఉపాధ్యాయులకు వందనం పేరిట కవితాగోష్టి,పాటల కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.మన ఉపాధ్యాయుల సేవలకు కృతజ్ఞతలు తెలియజేసుకునేలా జరిగే కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు రూ.6కోట్లు విరాళం పట్ల హర్షం

**ఎ కొండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** దేశంలో రాష్ట్రంలో నేటి రాజకీయ నాయకుల్లో అవినీతి అక్రమాలు ఓటు చేసుకుని దట్టి పాలిటిక్స్‌గా మారిన ఈ తరుణంలో జనసేన పార్టీ అధినేత, పవర్‌స్టార్ ఎపి స్టేట్ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు రూ.4కోట్లు విరాళం ప్రకటించడం రాజకీయ నాయకుడి నీతి, నిజాయితీ నిబద్ధతకు అద్దం పడుతుంది. వరదలకు ప్రభావితమైన 400 గ్రామ పంచాయతీలకు రూ.1లక్ష చొప్పున రూ.4కోట్లు పారిశుధ్య పనులకు కూటమి ప్రభుత్వంపై భారం తగ్గుతుందనే ఉద్దేశ్యంతో ఈ రూ.4కోట్లు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు కలిపి మొత్తంగా రూ.6కోట్లు విరాళం ప్రకటించడం పట్ల ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు పవన్ నిర్ణయానికి హర్షం ప్రకటించి కృతజ్ఞతలు తెలిపారు.

## అతావుల్లా బాబా దర్బార్‌లో జష్నే ఈద్ మీలాదున్నబి ఘన వేడుకలు

**ఎ కొండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సలల్లాహు అలెహివల్లం వారి జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి రబీఉల్ అవ్వల్ చాంద్ రాత్ జష్నే ఈద్ మీలాదున్నబి నెలవంక దర్శనంతో అలు పెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి దివ్య ఆశీస్సులతో బుధవారం బాబా



వారి ఆధ్యాత్మి వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా హజరత్ ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా అత్యంత భక్తి శ్రద్దలతో ఆనందోత్సాహాలతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ముహమ్మద్ కా యే ఎహ్ తెరిమ్ అల్లాహ్, అల్లాహ్ ఖుదా బేజ్‌తాహై సలాం అల్లాహ్ అల్లాహ్ ముహమ్మద్ కీ ముహబ్బత్ దీనెహఖ్ కి షర్‌తే అవ్వల్‌హై - ఇస్‌మె హో అగర్ ఖామితో సబ్‌కుచ్ నాము కమ్మల్‌హై బోధించారు. ఈ కార్యక్రమంలో బాబా వారి తనయ బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొని ఖీర్ ప్రసాదం పంపిణీ చేసి జష్నే ఈద్ - మీలాదున్నబి సలల్లాహు అలైహివ సల్లం శుభాకాంక్షలు తెలిపారు.

## 3నెలలైనా బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందని గౌరవ వేతనం

**ఎ కొండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బూత్ లెవెల్ ఆఫీసర్లుగా పనిచేసిన రెవెన్యూ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం గత 3 నెలల నుండి చెల్లించాల్సిన గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించి ఆదుకోవాలని కోరుతూ ఎ కొండూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ విధి నిర్వాహణలో ఒక్కొక్కరికి రూ.18వేలు రావాల్సి ఉందని ఓటర్ల నమోదు, సవరణ లాంటి వాటిని సమర్పించటానికి తమ స్వంత నగదు, డబ్బును ఖర్చు చేశామని



వెంటనే ఈ గౌరవ వేతనం చెల్లించి ఆదుకోవాలని బూత్ లెవెల్ ఆఫీసర్లు వినతిపత్రంలో కోరారు.

## నరసరావుపేట నుండి వరద ప్రాంతాలకు నిత్యావసర సరుకులు, ఆహార ప్యాకెట్లు తరలింపు

**నకరికల్లు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నరసరావుపేట నుండి వరద ప్రాంతాలకు బుధవారం ఆహార ప్యాకెట్లు, నిత్యావసర సరుకులను తరలించారు. మండలంలోని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం విజయవాడకు ఆహార ప్యాకెట్లను తరలించారు. వాటర్ బాటిల్స్, క్యాండిల్స్, అగ్గిపెట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపించారు. ఎంపిడిఓ ఎన్. వెంకటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు, ఏవో శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. అదే విధంగా



మండలంలోని లక్ష్మీపురం గ్రామ పెద్దలు రూ.7 వేల విలువ చేసే బిస్కెట్ ప్యాకెట్లను తుఫాన్ బాధితుల కొరకు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. నాయకులు గోదా రమేష్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బాధితులను ఆదుకోవడంలో సహకారం అందించేవారు పెద్ద మనస్సుతో ముందుకు రావడం సంతోషమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా, హరీష్, సుకన్య, సుధీర్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శివునిబొమ్మ సెంటర్ నందు జిల్లా అధ్యక్షులు ఎల్.సుధాకర్‌బాబు అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు కె.శ్రీనివాసరావు, పి.రవిశంకర్, నలబోతు వెంకట్రావు, వల్లెపు కృపారావు, సి.హెచ్.ఆదినారాయణ, పి.పూర్ణచంద్రరావు, ఎం.హనుమంతరావు, ఆరే వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ బాధ్యతను జిల్లా, మండల నాయకులు సమర్ధవంతంగా నిర్వహించి పార్టీని బలోపేతం చేయాలని వారు కోరారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి పార్టీ కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.కృష్ణమోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ వివాదంతో భర్త ఆత్మహత్య

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కుటుంబ వివాదంలో భర్త ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. భార్య కాపురానికి రావడం లేదని ఉప్పు శ్రీకాంత్ (30) ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానిక ఎస్‌ఆర్‌కెటి కాలనీ వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని ఐలా బజార్‌కు చెందిన శ్రీకాంత్‌కు పెదకూరపాడుకు చెందిన శ్రావణికి తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. శ్రీకాంత్ మార్బుల్ పనికి వెళ్తుంటారు. కొన్ని రోజులుగా ఇరువురి మధ్య వివాదాలు జరుగుతున్నాయి. భార్య శ్రావణిని భర్త శ్రీకాంత్ కాపురానికి రావాలని కోరినప్పటికీ ఆమె నిరాకరిస్తూ వస్తుంది. దీంతో మనస్థాపం చెంది ఎస్‌ఆర్‌కెటి కాలనీ వద్ద ఎలుకల మందు సేకవించి శ్రీకాంత్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుని భార్య సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. చల్లా కిషోర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులు కుంటలు ఆక్రమించకుండా సమగ్రచట్టం రావాలి

గుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా వరదల అంశాలను దృష్టిలో పెట్టుకొని చెరువుల పునరుద్దరణ సంరక్షణ నిర్వహణకు నూతన చట్టాలు ఎంతైనా అవసరమని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.స్థానిక ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏసుబాబు మాదిగ ప్రస్తుత వరద పరిస్థితులపై విలేఖరులతో మాట్లాడారు.గత కొద్ది రోజులుగా రాష్ట్రమొత్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రభావంతో జనజీవనం అస్తవ్యస్తమైందని,భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా ఉండాలంటే చెరువులు కుంటల ఆక్రమణలు లేకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు హైదరాబాద్ మాదిరి హైడ్రా తరహాలో కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.గుంటూరులో వర్షం నీళ్ళు ఎటు వెళ్ళాలో తెలియని ఆయోమయ పరిస్థితుల్లో కొన్ని డివిజన్లు ఉన్నాయని పేర్కొన్నారు.నగరపాలకసంస్థ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మురుగు నీరు పారుదల సైడు కాల్వల నిర్మాణ పరిస్థితులను చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

## యార్డుకు 46వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 46,675 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 44,704 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 23,540 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.7,500నుంచి 15,700వరకు,ఐదవ నంబర్ రకం రూ.8,000నుంచి 13,500 వరకు,273 నంబర్ రకం రూ.10,000 నుంచి 12,000వరకు, 341 నంబర్ రకం రూ.8,600 నుంచి 14,000వరకు, తేజ రకం రూ.7,500నుంచి 18,600వరకు, బాడిగి రూ.8,500 నుంచి 13,700వరకు,తాలురకం రూ.4,500 నుంచి 11,500వరకు ధరపలికింది.

# నేపాల్ కరెన్సీపై భారత్ భూభాగాల మ్యాప్‌లు!

## మరోసారి కయ్యానికి కాలు దువ్వుతున్న నేపాల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌తో భూవివాదాన్ని నేపాల్ సెంట్రల్ బ్యాంక్ మరింత రాజేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. లిపులేక్, కాలాపానీ, లింపియాదూర ప్రాంతాలను కాఠ్మండుకు చెందినవిగా చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ బ్యాంక్ ముద్రించే కరెన్సీ నోట్లపై భారత భూభాగాల మ్యాప్‌లను కూడా జతచేసింది. ఇందుకు సంబంధించి ప్రింటింగ్ ప్రక్రియ కూడా మొదలుపెట్టింది. ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధి దిల్‌రామ్ పోఖ్రాల్ ఈ విషయాన్ని వెల్లడించిన నేపాల్ ఖబర్ వెబ్‌సైట్ పేర్కొంది. ఈ సరికొత్త నోట్ల ముద్రణ ఆరు నెలల నుంచి ఏడాది లోపు పూర్తవుతుందని దిల్‌రామ్ పేర్కొన్నారు. నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ నేతృత్వంలోని మంత్రివర్గం సరికొత్త మ్యాప్‌తో నోట్లను ముద్రించాలని మే 3వ తేదీన నిర్ణయించింది. లిపులేక్, కాలాపానీ, లింపియా దూరా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటు నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌లను విడుదల చేసింది.

నాటి కెపి శర్మ వోలి ప్రభుత్వం ఈ మేరకు తీర్మానం చేసింది. ఇందుకు నాటి పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. భారత్ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ఆ దేశం అధికారిక పత్రాల్లో వాడే మ్యాప్‌లను సరికొత్త మ్యాప్‌లతో భర్తీ చేయడం మొదలుపెట్టింది. భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉన్న కాలాపానీతో పాటు లిపులేఖ్, లింపియాదురా ప్రాంతాలు రెండు దేశాల మధ్య వివాదంగా మారాయి. ఉత్తరాఖండ్‌లోని పితోడ్‌గఢ్ నేపాల్‌లోని దర్చులా జిల్లాలకు సరిహద్దుగా ఉంది. మహాకాళి నది ఈ ప్రాంతం నుంచి ప్రవహిస్తోంది. 1816లో సుగౌలీ ఒప్పందం ప్రకారం ఈ నదిని నేపాల్ పశ్చిమ సరిహద్దు. ఇక్కడ కాలాపానీ వద్ద అనేక ఉపనదులు కలుస్తాయి. ఇది ట్రై జంక్షన్ వలె ఉంటుంది. నేపాల్, చైనా, భారత్ సరిహద్దులు ఇక్కడ కలుస్తాయి. దీంతో రక్షణపరంగా భారత్‌కు కీలకమైంది. భూటాన్‌లోని డోక్లాంకు ఎంతటి ప్రాధానం ఉందో కాలాపానీ కూడా అంతే ఉంది. కాలాపానీలోనే మహాకాళి నది పుడుతుంది. కాబట్టి పశ్చిమభాగం మొత్తం తమకు చెందినదని భారత్ వాదిస్తోంది. తూర్పు ప్రాంతమంతా నేపాల్ కిందకు వస్తోందని ఆ దేశం కొత్త వాదనకు తెరతీసింది.

## కాంట్రాక్టు స్వీపర్ పోస్టులకు 3.95 లక్షల దరఖాస్తులు

### హర్యానాలోపెరుగుతున్న నిరుద్యోగం

**చండీగఢ్, సెప్టెంబరు 4:** హర్యానాలో నిరుద్యోగిత రేటు రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రభుత్వపరిధిలో స్వీపర్ పోస్టులకు ప్రకటన జారీచేస్తే 3.95 లక్షలమందివరకూ అభ్యర్థులు దరఖాస్తుచేయడం విస్మయం కలిగించింది. వీరిలో 46 వేలమందికిపైగా గ్రాడ్యుయేట్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు ఉన్నారు. హర్యానా కౌశల్ రోజ్‌గార్ నిగమ్ కింద కాంట్రాక్టు శానిటరీ వర్కరుగా పనిచేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఎంపికయిన కాంట్రాక్టు ఉద్యోగులకు వివిధప్రభుత్వశాఖలు, బోర్డులు, కార్పొరేషన్లలో నియామకాలు ఇస్తారు. వారికి నెలసరి వేతనం 15 వేల రూపాయలుగా ఉంటుంది. ఈ ఉద్యోగ బాధ్యతల గురించి పూర్తిగా తెలుసుకున్నప్పటికీ నిరుద్యోగంనుంచి అధిగమించేందుకు అభ్యర్థులు దరఖాస్తులుచేసారు. శుభ్రంచేయడం, ఊడ్చడం, గార్బేజ్ తొలగింపు వంటివి చేయాలి. అదికూడా రోడ్లు, బహిరంగ ప్రాంతాల్లోను, ప్రభుత్వ భవనాల్లోకూడా చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు తాముచేసే విధినిర్వహణ గురించి తమకు పూర్తిగా తెలుసునని అంగీకార పత్రంకూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఆగస్టు ఆరోతేదీనుంచి సెప్టెంబరు 2వ తేదీలోపు 39,990 మంది పట్టభద్రులు, 6112 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు ఈ పోస్టులకు దరఖాస్తులు పంపించారు. వీరికి తోడు అదనంగా 1,17,144 మంది 12వ తరగతివరకూ చదువుకున్న అభ్యర్థులు కూడా దరఖాస్తులుచేసారు. దీనితో మొత్తం ఈ పోస్టుల కోసం చేసకుకున్న దరఖాస్తుల సంఖ్య 3.95 లక్షలుగాఉంది. ప్రభుత్వపరిధిలోఉన్న హర్యానా కౌశల్ రోజ్‌గార్‌నిగమ్ (హెచ్‌కెఆర్ఎన్) రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంట్రాక్టు ఉద్యోగ నియామకాలుచేపడుతుంది. శానిటరీ వర్కరు పోస్టుకు పోస్టుగ్రాడ్యుయేట్లుకూడా దరఖాస్తుచేసుకున్నారంటే నిరుద్యోగ సమస్యహర్యానాలో ఏస్థాయిలో ఉందో తెలుస్తోంది.

## ఉక్రెయిన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ

### పలువురు మంత్రులు రాజీనామా



**కీవ్, సెప్టెంబరు 4:** రష్యాతో యుద్ధం కీలక దశలో ఉన్న సమయంలో ఉక్రెయిన్‌లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు రాజీనామా చేస్తున్నారు. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి దిమిత్రి కులేబా రాజీనామా చేసినట్లు పార్లమెంట్ స్పీకర్ వెల్లడించారు. మంత్రివర్గ పునర్వ్యస్థీకరణలో భాగంగా కులేబాతో పాటు పలువురు మంత్రులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. వారిలో ఉక్రెయిన్ ఉప ప్రధాని ఓల్హా స్టెఫానిష్యాన్, వ్యూహాత్మక పరిశ్రమల శాఖ మంత్రి ఒలెక్సాండర్ కామిషిన్ ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసేదిశగా మార్పులు జరుగుతాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. రానున్నకాలం ఉక్రెయిన్‌కు అత్యంత కీలకం. ఆశించిన ఫలితాలు రావాలంటే కొన్ని విభాగాలను బలోపేతం చేయాల్సి ఉంటుంది అని తెలిపారు. ఉక్రెయిన్ అధికార పార్టీ హెడ్ డేవిడ్ అరాకామియా మాట్లాడుతూ ముందుగా చెప్పినట్లుగా ఈ వారంలో మంత్రివర్గం పునర్వ్యస్థీకరణ జరుగుతుంది. అలాగే క్యాబినెట్‌మంత్రులకు సంబంధించి 50 శాతానికి పైగా సిబ్బంది కూడా మారనున్నారు. తొలగింపులు, అపాయింట్‌మెంట్లు జరగనున్నాయి అని తెలిపారు. మరోవైపు2022 నుంచి కొనసాగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధంతో ఇటీవల మరోసారి దాడులు తీవ్రమయ్యాయి. ఉక్రెయిన్ దళాలు రష్యాలోకి ప్రవేశించి పలు ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇరుపక్షాల మధ్య డ్రోన్ల దాడులు చేసుకుంటున్నాయి. పోల్టావా నగరంపై బాలిస్టిక్ క్షిపణులతో రష్యా జరిపిన దాడిలో 51 మంది మరణించారు.

## ట్రంప్ పుస్తకం 'సేవ్ అమెరికా' అమ్మకాల్లో జోష్!



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరింత దూకుడు పెంచారు. ఆయన రాసిన కొత్తపుస్తకం సేవ్ అమెరికా కూడా మరింత జోరుగా అమ్ముడవుతోంది. విడుదలయిన కొద్ది గంటల్లోనే అమెజాన్ బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. 92.06 డాలర్ల భారీ ధర ఉన్నప్పటికీ అమెజాన్‌లో ప్రెసిడెంట్స్ అండ్‌హెడ్స్ ఆఫ్‌ది స్టేట్‌బయోగ్రఫీస్ జాబితాలో తొలిస్థానంలో నిలిచింది. మొత్తంగా 13వ స్థానంలో ఉంది. అధ్యక్షుడిగా తన పదవీకాలం ప్రచార సమయంలోని విశేషాలను ట్రంప్ ఈపుస్తకంలో పొందుపరిచారు. జులైనెలలో పెన్సిల్వేనియాలోని బట్లర్‌పట్టణంలో ఎన్నికల ప్రచారసభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా ఓ యువకుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. రక్తమోడుతున్న గాయంతో ఒక్కక్షణం నిర్ఘాంతపోయిన ట్రంప్ ఆ వెంటనే తేరుకుని వేదికపై పిడికిలిబిగించి ఫైట్ అంటూ నినదిస్తున్న సమయంలో తీసిన ఫోటో నెట్‌లో వైరల్ అయింది. ఆదృశ్యాన్నే ఆయన కవర్‌పేజీపై వాడారు. అప్పటి జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తరకొరియా నియంత కిమ్‌జోంగ్‌ఉన్‌తో ఉన్న ఫోటోలను ఈపుస్తకంలో పొందుపరిచినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అలాగే మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్‌పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీని సమర్థించుకోవడం ఇందులో కనిపిస్తుంది తన గత పదవీకాలంతోపాటు మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలని ఆయన యోచిస్తున్నారో ఈ పుస్తకంలో పేర్కొన్నారు. సేవ్ అమెరికాలో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్య ఘట్టాలను పొందుపరిచారు. పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను ప్రస్తావించారు. ఈపుస్తకంపై తన సోషల్ మీడియా యాప్ టూత్‌లో ట్రంప్‌ప్రమోట్‌చేసుకున్నారు. అందులో పొందుపరిచిన ప్రతి ఫోటోను తానే ఎంపికచేసినట్లు చెప్పారు. దేశ భక్తులు ఈచరిత్ర తెలుసుకోవడం తప్పనిసరి అని అర్థంతో ఈపోస్టుపెట్టారు.

## అసోంలో రూ.22వేల కోట్ల ఆన్‌లైన్‌ట్రేడింగ్ స్కాం!



**గువాహతి, సెప్టెంబరు 4:** ఒకటికి పదిరెట్లు లాభం వస్తుందంటూ ప్రజలను మభ్యపెట్టి నిలువునా దోపిడీ చేస్తున్న ఆన్‌లైన్ స్కామ్‌లతో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఇదే తరహాలో అస్సాంలో ఒక భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. తాజాగా రాష్ట్రపోలీసులు రూ.22వేల కోట్ల కుంభకోణం గుట్టురట్టుచేసారు. పెట్టుబడిని రెట్టింపుచేస్తామంటూ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ల పేరిట ప్రజలనుంచి మోసగాళ్లు భారీగా సమీకరించారు. ఈ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్టుచేసారు. ఇలాంటి మోసాలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అస్సాం సిఎం హిమంతబిశ్వశర్మ హెచ్చరించారు. 22 ఏళ్ల విశాల్ ఫుకాన్, స్వప్నిల్‌దాస్‌లు అరెస్టు అయ్యారు. దిబ్రూగఢ్ నుంచి విశాల్‌ను, గువాహతినుంచి స్వప్నిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే 60 రోజుల్లో పెట్టుబడులపై 30శాతం రాబడి వస్తుందని నమ్మబలికాడు. నాలుగు నకిలీ సంస్థలను స్థాపించి అస్సాం చిత్రపరిశ్రమలో పెట్టుబడులు పెట్టాడు. పలు ఆస్తులన్నీ కూడబెట్టాడు. తనకు అందిన ఫిర్యాదుల ఆధారంగా ఆతడి నివాసంలో పోలీసులు తనిఖీలుచేసారు. ఈ కుంభకోణానికి సంబంధించిన దస్త్రాలను స్వాధీనంచేసుకున్నారు.

దీనిపై హిమంత మాట్లాడుతూ ఈ ఆన్‌లైన్ ట్రేడింగ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే వ్యవస్థ ఏదీలేదు. మోసగాళ్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలి. ఆ మధ్యవర్తులపై కేసులు నమోదయ్యాయి. ఆ కుంభకోణం మొత్తాన్ని కూకటివేళ్లతోపెకిలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సీఎం తెలిపారు. పలు ఆన్‌లైన్ ట్రేడింగ్ సంస్థలు సెబీ, ఆర్‌బిఐ మార్గదర్శకాలు అనుసరించకుండా వ్యాపారం నిర్వహిస్తున్నాయని పలు నివేదికలు వెలువడిన నేపథ్యంలో ఆయన స్పందన వచ్చింది. అలాగే స్కామ్‌కు సంబంధించి మరికొన్ని అరెస్టులు చోటుచేసుకోనున్నాయని పోలీసులు తెలిపారు.

## వరదలు కట్టడిచేయలేదని 30 మందికి మరణశిక్ష వేసిన కిమ్

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 4:** ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ నియంతృత్వం రోజురోజుకూ పరాకాష్టకు చేరుతోంది. కఠినమైన ఆంక్షలతో పాటు చిన్నచిన్న తప్పులకే ఘోరమైన శిక్షలు విదిస్తూ ఉంటారు. ఆదేశం భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విపత్తునిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారులపై కఠిన చర్యలకు సిద్ధం అయ్యారు. సుమారు 30 మంది ప్రభుత్వ అధికారులకు మరణశిక్ష అమలుచేయాలని కిమ్ ఆదేశించినట్లు దక్షిణకొరియా వార్తాసంస్థలు ప్రకటించాయి. అవినీతి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో 20-30ప్రభుత్వ అధికారులకు గతనెల మరణశిక్ష విధించినట్లు దక్షిణకొరియా మీడియావెల్లడించింది. ఆ తర్వాత కొద్దిరోజులకే వీరికి మరణశిక్షను అమలుచేసిందని ఆ వార్తా కథనంలో ప్రచురించారు. అయితే శిక్ష అమలుపై ఎలాంటి అధికారిక స్పష్టతలేదు. ఆ అధికారులు ఎవరన్న వివరాలుకూడా బయటకు రాలేదు. చాంగాంగ్‌ప్రావిన్స్ ప్రొవిన్షియల్‌పార్టీ కమిటీ కార్యదర్శి కాంగ్ బాంగ్ హూన్‌కూడా శిక్షపడినవారిలో ఉన్నట్లు తెలుస్తోంది. విపత్తు సమయంలో అధ్యక్షుడు కిమ్ ఒక అత్యవసర సమావేశం ఏర్పాటుచేసారు. అందులో హూన్‌ను విధులనుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీచేసారు. దీనితో ఆయనకు శిక్షపడి ఉండవచ్చని ఆ వార్తకథనంలో ప్రస్తావించారు. జులై ఆగస్టు మధ్య ఉత్తరకొరియాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురిసాయి. దీనితో వరదలు, బురద చరియలు సంభవించి అనేక ఊర్లు కొట్టుకుపోయాయి. ఈ విపత్తులో దాదాపు నాలుగువేలమంది ప్రాణాలు కోల్పోగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వరదల సమయంలో స్వయంగా కిమ్ రంగంలోకి దిగి విపత్తు ప్రదేశాలను పర్యటించారు. మోకాలిలోతు నీటిలో కిమ్ కారుడ్రైవ్‌చేసుకుంటూ వెళ్లడం బోటులో వెళ్లిసహాయకచర్యలనను పర్యవేక్షించిన దృశ్యాలు అప్పట్లో వైరల్ అయ్యాయి. 2019లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో కిమ్ జరిపినచర్చలను సరిగా సమన్వయం చేయనందుకు గాను ఉత్తరకొరియా అణురాయ బారి కిమ్ హోక్‌చోల్‌కు మరణదండన అమలుచేసారు.

# బోకోహరాం ఉగ్రవాదుల ఘాతుకం

## బైకులపై వచ్చి జరిపిన కాల్పుల్లో 100 మంది మృతి

**అబూజా(నైజీరియా), సెప్టెంబరు 4:** ఉగ్రవాద దాడులతో నిరంతరం ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆఫ్రికా దేశం నైజీరియాలో మరో ఘోరం చోటుచేసుకుంది. ఈశాన్య రాష్ట్రంయోబేలో బోకోహరామ్ మిలిటెంట్లు గ్రామాలపై విరుచుకుపడ్డారు. కనిపించినవారిని కనిపించినట్లుగా కాల్చి చొపారు. ఈ కిరాతక దాడుల్లో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. యోబేలోని తర్మువా కౌన్సిల్ ప్రాంతంలో సుమారు 50 మంది మిలి టెంట్లు మోటారుసైకిళ్లపై వచ్చి ఈ దాడులు చేసారు. మార్కెట్లు, ప్రార్థనా స్థలాలు, ఇళ్లల్లోకి చొరబడి కాల్పులుజరిపారు. భవనాలను నిప్పు పెట్టి భీభత్సం సృష్టించి అనేకమందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ ఘటనలకు బోకోహరామ్ ఇస్లామిక్ సంస్థే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిం చారు. ఈ దాడుల్లో ఇప్పటివరకూ 102 మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఇంకా చాలామంది ఆచూకీ తెలియరాలేదని మృతుల సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసారు. బోకోహరాం కార్యకలాపాలపై ఈ ప్రాంత వాసులు నిఘా వర్గాలకు సమాచారం ఇచ్చారని అందుకు ప్రతీకారంగానే వారు ఈ దాడులకు తెగబడ్డారని స్థానికులు చెపుతున్నారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఇటీవల భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టి అనేకమంది బోకోహరాంసభ్యులను మట్టుబెట్టినట్లు తెలుస్తోంది. 2009లో నైజీరియా ప్రభుత్వంపై తిరుగుబాటుకు దిగిన బోకోహరాం మిలిటెంట్లు తరచూ దాడులకుపాల్పడుతున్నారు. ఈ ఏడాది వీరుజరిపిన దాడుల్లో ఇప్ప టికి కనీసం 1500 మంది ప్రాణాలు కోల్పోయి నట్లు ప్రభుత్వ గణాంకాలుచెపుతున్నాయి. భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఘర్షణల్లో మొత్తంగా 35వేలమంది ప్రాణాలుకోల్పోయారు. కనీసం 20లక్షలమందికిపైగా వలసలు పోయారు.

## తోడేళ్ల కోసం తొమ్మిది మంది షూటర్లు!

### రంగంలోకి దింపిన యుపి సర్కార్

**లక్నో, సెప్టెంబరు 4:** ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాలో తోడేళ్ల దాడులు కలవరపెడుతూనే ఉన్నాయి. ఈ దాడుల్లో ఇప్పటికే తొమ్మిది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. చర్యలు చేపట్టిన ప్రభుత్వం తోడేళ్లు కనిపిస్తే కాల్చివేయాలని ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలోనే తొమ్మిది మంది షూటర్లు రంగంలోకి దిగారు. మనిషి రక్తం మరిగిన ఆ తోడేళ్ల కోసం వేట కొనసాగిస్తున్నారు. పౌరులపై వరుస దాడులకు పాల్పడుతోన్న తోడేళ్ల కోసం యుపి ప్రభుత్వం ఆపరేషన్ భేడియా చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మూడు బృందాలుగా విడిపోయిన అధికారులు గాలింపు ముమ్మరం చేశారు. మొత్తం తొమ్మిది మంది షూటర్లు ఉన్నారని అడవిలో అవి కనిపించగానే పరిస్థితులను బట్టి బంధించడమో లేదంటే కాల్చివేసేందుకు ఆదేశాలిచ్చామని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ఈ యేడాది మార్చి నుంచి తోడేళ్ల గుంపు స్థానికపౌరులపై దాడులు చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులుగుర్తించారు. మొత్తం ఆరు తోడేళ్లు సంచరిస్తున్నట్లు గుర్తించగా వాటిలో నాలుగింటిని బంధించారు. మరో రెండింటి కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ చిక్కడం లేదు.



రెజ్లర్లు వినేష్ ఫొగట్ పూనియాలు బుధవారం న్యూఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసిన దృశ్యం

## రాహుల్‌తో ఫొగట్, పూనియాల భేటీ

### కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగట్, భజరంగ్‌పూనియాలు ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీని కలవడం ఇపుడు హర్యానా రాజకీయాల్లోప్రకంపనలు సృష్టిస్తోంది, రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం నడిపినప్పటి నుంచి వీరిరువరికీ కాంగ్రెస్ మద్దతునిస్తూ వచ్చింది. అలాగే ఇటీవలి ఒలింపిక్స్‌లో వినేశ్ ఫొగట్‌కు ఎదురయిన చేదు అనుభవంపై కాంగ్రెస్ ఆమెకు పూర్తి మద్దతుతో నిలిచింది. ఇపుడు తాజాగా వీరిద్దరూ అక్బర్‌రోడ్డులోకి వేగంగా దూసుకువచ్చింది. అందులోఉన్న నాయకులు ఎవరన్నదానిపై పరుగులు పెట్టిన జర్నలిస్టులకు కొద్దిసేపటి తర్వాత రాహుల్‌తో వినేశ్; భజరంగ్‌లు దిగిన గ్రూప్‌ఫోటో దర్శనమిచ్చింది. హర్యానాలో మరికొద్దినెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీజాట్ ఓట్లను మరింతగా రాబట్టుకునేందుకువీలుగా ఈ ఒలింపిక్స్, ప్రపంచ బాక్సింగ్ విజేతలందరినీ లాగుతున్నట్లు తెలుస్తోంది. దీనికితోడు వారుసైతం ఆనాటి ఆందోళనలో తమకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీలోనే చేరాలని భావిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతన్న క్రమంలో వీరిరువురూ బుధవారం రాహుల్ గాంధీని కలవడం తీవ్ర చర్చకు దారితీసింది. వీరికలయికతో ఇద్దరూ ఎన్నికల రాజకీయాల్లోకి రావాలన్న పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. వారిద్దరి రాకతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలంపెరుగుతుందని పార్టీ భావిస్తోంది. ముందునుంచి కూడా రెజ్లర్లు నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్‌పూర్తిస్థాయి మద్దతు తెలిపింది.

అలాగే 2024 ఒలింపిక్ క్రీడల్లో వినేశ్‌ఫొగట్‌ను దురదృష్టం వెంటాడిన తరుణంలోకూడా కాంగ్రెస్ మాజీసిఎం భూపిందర్ హూడా ఆమెకు రాజ్యసభ స్థానం ఇస్తామని ప్రకటించారు. అయితేఫొగట్ అప్పట్లో ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదు. ఎన్నికల్లో బిజెపి ఆమె సోదరి బబితా ఫొగట్‌ను దించినందుకు ప్రతిగా వినేశ్ రాజకీయాల్లోకి వస్తుందని అంచనా. ఏది ఎలా ఉన్నా హర్యానాలో ఈసారి అధికార పగ్గాలుచేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని సామాజికవర్గాలను సమన్వయంచేసుకుంటున్నది.

రాహుల్‌తో భేటీ అయిన తర్వాత భజరంగ్ పూనియా పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్‌ను కూడా కలిసి చర్చలుజరపడం మరింతగా సంచలనం కలిగించింది. వీరిద్దరు పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థులుగా హర్యానా ఎన్నికల బరిలో ఉంటారని పార్టీ కేడర్‌లో విస్తృత ప్రచారం జరుగుతోంది.

## ప్రకృతివిపత్తుపై వయనాడ్‌కు రాహుల్ నెలజీతం విరాళం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ఇటీవల కుంభవృష్టితో తీవ్రంగా దెబ్బతిన్న కేరళలోని వయనాడ్ కోసం ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇచ్చినట్లు ఆ రాష్ట్ర పార్టీ కమిటీ పేర్కొంది. దీనిని తాము బాధితుల పునారావాస కార్యక్రమాల్లో వినియోగిస్తామని బుధవారం వెల్లడించింది. కెపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంలిజు ఈ విషయంపై స్పందిస్తూ బాధితుల కోసం తమ పార్టీ విరాళాలు సేకరిస్తోందని దీనికి రాహుల్ కూడా తన వంతు సాయం అందించారని వెల్లడించారు. వయనాడ్‌లో బాధితులకు కాంగ్రెస్ 100 ఇళ్లు నిర్మించాలని తలపెట్టిందని పేర్కొన్నారు. పార్టీ విరాళాల సేకరణ కోసం ప్రత్యేకంగా 'స్టాండ్ విత్ వయనాడ్, ఐఎన్‌సి' అనే యాప్‌ను తయారుచేసింది. పునారావాస కార్యక్రమాల పురోగతిని కాంగ్రెస్ ఎంపి సుధాకరన్ పర్యవేక్షిస్తున్నట్లు ఎం లిజు వెల్లడించారు. 'కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు, నేతల నుంచి మొబైల్ యాప్ ద్వారా విరాళాలు వస్తున్నాయి. ఒక్కసారి బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు చేరిన తర్వాత దాతలకు ఎస్ఎంఎస్‌లో సమాచారం అందుతుంది. కెపిసిసి అధ్యక్షుడు కె సుధాకరన్, ప్రతిపక్ష నేత విడి సతీశన్ డిజిటల్ సంతకాలతో రిసిప్ట్ కూడా వారికి చేరుతుంది అని పేర్కొన్నారు.

వయనాడ్‌లో కాంగ్రెస్ తరఫున సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వీలుగా తొమ్మిది మందితో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. విరాళాల సేకరణ నుంచి వయనాడ్ మండలం కమిటీని మాత్రం మినహాయించారు. కుంభవృష్టి కారణంగా జులై 30న వయనాడ్‌లో భారీగా మట్టిపెళ్లలు, కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 200 మందికిపైగా మృతి చెందారు. మరో 78 మంది ఆచూకీ గల్లతైంది. వందల మంది తీవ్రంగా గాయపడ్డారు.

## బ్రూనే భారత్ మధ్య నేరుగా విమానసర్వీసులు

### ద్వైపాక్షిక భేటీలో ఇరుదేశాల ఒప్పందం

**బందర్‌శేరిబేగవాన్(బ్రూనే), సెప్టెంబరు 4:** బ్రూనే దేశ పర్యటన సందర్భంగా సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో భారత ప్రధాని నరేంద్రమోడీ ద్వైపాక్షిక భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం ప్రాంతీయ సహకారం వంటి ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు సుదీర్ఘ చర్చలుజరిపారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ కీలకప్రకటనచేస్తూ రెండుదేశాలమధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బుధవారం ఉదయం సుల్తాన్ అధికారిక నివాసం ఇస్తానా నురుల్ ఇమాన్‌కు చేరుకున్న ప్రధాని మోడీకి బోల్కియా ఆయన కుటుంబసభునయులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురునేతలు ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అనంతరం ప్రధానిమోడీ మాట్లాడుతూ భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండోపసిఫిక్ విజన్‌లో బ్రూనై మాకు ముఖ్యభాగస్వామి. ఇరుదేశాల సంస్కృతి సాంప్రదాయాలు ప్రజల భావోద్వేగాలను పరస్పరం గౌరవించుకుంటాం. ఈ పర్యటనతో రెండుదేశాలమధ్య వ్యూహాత్మక ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నట్లు మోడీ తెలిపారు. భేటీలో ఇరుదేశాలమధ్య పలు ఒప్పందాలు జరిగాయి. రెండుదేశాలమధ్య తర్వరలోనే నేరుగా విమానసర్వీసులు ప్రారంభానికి అంగీకారం కుదిరిందని, ఈ ఏడాది చివరినాటికి చెన్నైనుంచి బ్రూనై రాజధానికి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం బ్రూనైకు భారత ప్రధాని వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధానికి 40 ఏళ్లు అయిన సందర్భంగా మోడీ ఈపర్యటన చేసారు. పర్యటనలో భాగంగా ఇక్కడి ప్రవాసభారతీయులతోప్రధాని ముచ్చటించారు.

## నటుడు దర్శన్‌పై 200 ఆధారాలతో చార్జిషీట్

**బెంగళూరు, సెప్టెంబరు 4:** తన మిత్రురాలిని వేధిస్తున్నాడంటూ రేణుకాస్వామి అనే అభిమానిని చిత్రహింసలకు గురిచేసి హత్యచేసిన కేసులో కన్నడ నటుడు దర్శన్ తూగుదీపపై నేడు చార్జిషీట్ దాఖలైంది. ఇప్పటికే ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో పోలీసులు దాదాపు 200కు పైగా ఆధారాలను దర్శన్‌కు వ్యతిరేకంగా సేకరించారు. దర్శన్, ఇతర నిందితుల నుంచి స్వాధీనం చేసుకొన్న రక్తపు మరకలున్న దుస్తుల ఫోరెన్సిక్ నివేదికలు కూడా వారి వద్ద ఉన్నాయి. నేరంజరిగిన ప్రదేశం ఫొటోగ్రాఫ్‌లు, దర్శన్ సిసిటివి దృశ్యాలు, అతడి స్నేహితురాలు పవిత్రగౌడ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రక్తపు మరకల చెప్పులు వారి వద్ద ఉన్నాయి. వీటితోనే ఆమె బాధితుడిని కొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రేణుకాస్వామిని నిందితులు అత్యంత పాశవికంగా కొట్టినట్లు తేలింది. అతడికి కరెంట్‌షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికపేర్కొంది. శరీరంపై కాల్చిన ఆనవాళ్లు, చెవి భాగం మిస్‌కావడం, అతడి మర్మాంగాలపై గాయాలు వంటివి హత్య తీవ్రతను తెలియచేస్తు న్నాయి. ఈ కేసులో దర్శన్, పవిత్రగౌడసహా 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న దర్శన్‌ను బెంగళూరు న్యాయస్థానం ఆదేశాల మేరకు ఇటీవలె బళ్లారి జైలుకు తరలించారు. కారాగారం బ్యారక్ నుంచి అతడు బయటకు వచ్చి స్నేహి తులతో కూర్చొని కాఫీ, సిగరెట్ తాగుతున్న చిత్రం ఒకటి బయటకు వచ్చింది. ఇది తీవ్ర చర్చకుదారి తీసింది. రౌడషీటర్ వేలు ఆ చిత్రాన్ని రహస్యంగా సెల్ ఫోన్‌లో బంధించి బయట ఉన్న తన భార్యకు పంపించినట్లు తెలుస్తోంది.

5-9Pg6exHMNWJQE.qxd:5-9Pg6exHMNWJQE.qxd 01/01/01 9:15 AM Page 1



# ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గానికి వెయ్యికోట్ల నష్టం

## - మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను


వరద తాకిడితో జగ్గయ్యపేట రైలు బ్రిడ్జి వద్ద ధ్వంసమైన రహదారిని పరిశీలిస్తున్న మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఉగ్రరూపం చూపించటంతో ప్రజానీకం రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడటంతోపాటు భారీగా నష్టపోయారని, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గానికి దాదాపు వెయ్యికోట్ల నష్టం వాటి ల్లిందని మాజీ ప్రభుత్వవిప్, మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన ఉదయభాను తుఫాను సృష్టించిన బీభత్సాన్ని గమనించి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నారని, బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రైతులు ఎక్కువగా ప్రత్తి, మిర్చి, వరి వంటి వాణిజ్యపంటలు వేశారని వేలాది ఎకరాల్లో పంటలు ధ్వంసం కావటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో దయనీయంగా ఉన్నారన్నారు. పాలేటి వరద ప్రవాహం కారణంగా కె అగ్రహారం బ్రిడ్జి, లింగాల మునేటి కాజ్‌వే పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. పట్టణ పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన హెడ్ వాటర్ వర్క్స్ యూనిట్ దెబ్బతిన్నదని, మంచినీటి సరఫరా పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సహాయక చర్యలు

## - బాధితులకు ఆహారం, మంచినీళ్లు, పాలు, బిస్కట్ ప్యాకెట్స్ సరఫరా - కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించి సేవలందిస్తున్నారు. మోకాల్లోతు నీటిలో.. నడిచి మరి బాధితుల వద్దకు వెళ్లి అండగా నిలుస్తున్నారు. ట్రాక్టర్, జెసిబిలతో విజయవాడలోని సింగ్‌నగర్‌లో గల 58, 59 డివిజన్‌లలో వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆయన అభిమానులు, కూటమి నాయకులు సహాయక చర్యలను చేపట్టారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ సహాయక కార్యక్రమాలు ముమ్మరం చేశారు. మంగళవారం రాజానగరం నుంచి 5వేల బిర్యానీ ప్యాకెట్లు, 5వేలకు పైగా వాటర్ బాటిల్‌లను తీసుకువెళ్లి వేలాది మందికి పంచిన ఆయన బుధవారం కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వరద ప్రవాహాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా నడుములోతు వరకు నీటిలో దిగి బాధితులకు ఆహారం, పాలు, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. వారందరికీ ధైర్యం చెప్పారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతీ ఒక్కరిని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వరదల్లో చిక్కుకున్న వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలను ట్రాక్టర్లు, జెసిబిలుపై సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారందర్నీ పునరావాస కేంద్రాల్లో ఉంచి వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ కృషి చేశారు.

# వరద ముంపునకు గురైన ప్రతి ఎకరాకు ప్రభుత్వసాయం

## - వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం : జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** అతిభారీ వర్షాలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ హామీ ఇచ్చారు. జోరువానలో కూడా నియోజకవర్గంలో అవిశ్రాంతంగా పర్యటించిన రాజగోపాల్ వర్షం తగ్గిన తర్వాత కూడా ముంపులోవున్న గ్రామాలను బుధవారం సందర్శించారు. తుఫాను బీభత్సానికి దెబ్బతిన్న ప్రాంతాలకు వెళ్ళి రైతుల, ప్రజల కష్టనష్టాలను అడిగి తెలుసుకుంటూ బాధిత కుటుంబాలకు ఆహారం, పండ్లు, మంచినీరు అందిస్తూ సహాయ సహకారాలతో వారికి అండగా నిలిచారు. జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామం వర్షాలకు, పాలేటి వరదకు తీవ్రంగా నష్టపోగా నివాసాల్లో ఇంకా నిలిచివున్న నీటిలో నడిచి బాధితులను పరామర్శించారు. విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాలతో నష్టపోయిన పంటలు, పైర్లు, కూలిపోయిన ఇండ్లు, నిరాశ్రయులు వారికి జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు సంబంధిత రెవిన్యూ, వ్యవసాయ, పంచాయితీ శాఖల సిబ్బంది కార్యోన్ముఖులు కావాలని ఆయన ఆదేశించినట్లు తెలిపారు. గ్రామంలో దావాపు వారంగా నిలిచిపోయిన విద్యుత్‌ను పునరుద్ధరించాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచనలిచ్చినట్లు చెప్పారు. పాలేటి బ్రిడ్జిని తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు కెసిపి సిమెంట్స్ యాజమాన్యంతో చర్చించి మరమ్మతు ఎ న ల ం చేయించామన్నారు. తీవ్రంగా నష్టపోయిన బూదవాడ గ్రామాన్ని ఆదుకోవాల్సి వుందని, అదే గ్రామంలోని అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం బాధితులకు ఆశ్రయం కల్పించి నీరు, ఆహారం అందించారని, అలాగే గ్రామ అవసరాలు గుర్తించి ఆదుకునేందుకు కూడా యాజమాన్యం ముందుకు రావాలని కోరినట్లు తెలిపారు. వరదలకు గ్రామంలో 50 నుండి 80 ఇండ్లు దెబ్బతిన్నాయని, 200ల నుండి 250 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని అన్నారు. వరదల ఉధృతికి ఇండ్లు కొట్టుకుపోవటంతోపాటు పొలాల కాగితాలు, టీవీలు, గ్యాస్ సిలెండర్లు, ప్రిజ్‌లు కూడా వరదకు కొట్టుకుపోయాయన్నారు. కాగా కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, నాయకులు గడ్డం హుస్సేన్, శీలం లక్ష్మయ్య, మైలా రమణారెడ్డి, బాలాజీ, సోమ్లానాయక్, బుజ్జిబాబు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో వరదల కారణంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్న నాగమయ్య బజార్ కుటుంబాలకు బుధవారం స్థానిక విశాఖ ఉక్కు కళావేదిక ప్రాంగణంలో ఐకెపి సిబ్బంది స్వచ్ఛందంగా భోజనాలు ఏర్పాటుచేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం రామ్మోహన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా బాధితులకు భోజనాలు వడ్డించారు. ఐకెపి ఉద్యోగులు, ఆర్‌పిల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.


వరద నీటిలో నడుస్తూ బాధితులతో మాట్లాడుతున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ రాజగోపాల్

# వరద బాధితుల్ని ఆదుకునేందుకు సిఎం చంద్రబాబు ఏం చేయడం లేదు : మాజీ సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితులన్ని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఏం చేయడం లేదని వైకాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.భారీ వర్షాలు,వరద సమాచారం ముందస్తుగా ఉన్నా అసలు ప్రణాళికబద్ధంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదన్నారు,.రాజరాజేశ్వరిపేట వరద ప్రభావిత ప్రాంతాల్లో జగన్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం సీఎం చంద్రబాబు తప్పిదం వలనే విజయవాడ ముంపుకు గురైందన్నారు.ఈ తప్పుకు ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.వరదలుపై ముందస్తు సమాచారం ఉన్నప్పుడు ప్రజలపై చంద్రబాబు కనికరం చూపలేదన్నారు.ఎక్కడా సహాయక శిబిరాలు ఏర్పాటు చేయలేదన్నారు.ముంపు అవకాశాలున్న ప్రాంతాల్లో పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయలేదన్నారు.వరదల్లో జనం ఇబ్బందులు పడుతుంటే అప్పుడు పునరావాసమంటూ హంగామా చేస్తున్నారన్నారు.విజయవాడలోని ఏ కాలనీకి వెళ్ళినా ఇదే పరిస్థితి కన్పిస్తోందన్నారు.వరదతో చంద్రబాబు ఇల్లు మునిగిపోయింది.తన ఇంట్లో ఉండే పరిస్థితి లేదు కాబట్టి కలెక్టరేట్‌లో ఉండి,ఎదో చేసేస్తున్నామనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించే బిల్డప్ ఇస్తున్నారన్నారు.తమ ప్రభుత్వ హయంలో రివ్వాలింగ్ వాల్ కట్టినందు వలనే కృష్ణలంక తదితర ప్రాంతాలు భారీ ముంపు నుంచి బయటపడ్డాయన్నారు.ప్రజలకు చంద్రబాబు చేసింది లేదు,వరదలపై ఆయన ప్రభుత్వ అసమర్ధతను తమపై రుద్దేజల్లు చేయాలని చూడటం చోద్యమన్నారు.తప్పులు చేయడం ఇతరులుపై నెట్టడం ఆయనకు సహజగుణమన్నారు.తమ పార్టీ కార్యకర్తలు వరద ముంపు ప్రాంతాలు సహయక చర్యలు అందిస్తున్నారన్నారు.ప్రజలకు తాము అండగా ఉంటామన్నారు.వరద సహయక చర్యలను చంద్రబాబు ప్రచారానికి వినియోగించుకుంటున్నారు తప్పించి బాధితులకు ఎలాంటి ప్రయోజనం జరగడం లేదన్నారు.ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్,మాజీ ఎంఎల్ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్.,సామినేని ఉదయభాను తదితర నాయకులు జగన్‌ను వెన్నంటి ఉన్నారు.


వరద బాధితులను పరామర్శిస్తున్న జగన్



# బాణసంచా దుకాణంలో అగ్ని ప్రమాదం ఒకరు మృతి

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** నెల్లూరు నగర శివారులోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీకి వెళ్లే మార్గంలో ఉన్న ఒక బాణసంచా దుకాణంలో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు. పోలీసులతో పాటు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఈ ప్రాంతంలో వాణి ట్రేడర్స్ పేరు తో బాణసంచా దుకాణం ఉంది. బుధవారం తెల్లవారుజామున దుఖాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ సమయంలో భారీ పేలుడు సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ఈ పేలుడు శబ్ధంతో చుట్టుపక్కల ప్రాంతాల వారు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ఈ ప్రమాదంలో దుకాణంలో వాచ్ మెన్‌గా పనిచేస్తున్న చంద్రయ్య అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించాడు.

# పురుగుల మందు తాగి ప్రియుడు, ప్రేయసి ఆత్మహత్య

**కుప్పం,రామకుప్పం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** వారిద్దరికీ వేర్వేరు వారితో పెళ్లిళ్ల అయ్యాయి.. పిల్లలు కలిగారు.. అయితే ఒకరిపై ఒకరు మోజు పెంచుకోవడంతో తమ కుటుంబాలను వదిలివచ్చేసిన ఓ ప్రియుడు, ప్రేయసి చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం చెలిమిచేను తాండా గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. శాంతిపురం మండలం శిలామాకులరాయికి చెందిన రామచంద్ర వివాహమై భార్య, ఇద్దరు పిల్లలు కలరు. ఇతను జీవనోపాధి కోసం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరానికి వెళ్లి అక్కడ ఓ ఈచర్ వాహనం కొనుగోలు చేసి జీవనోపాధి పొందేవాడు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా హిందూపురంకు చెందిన గిరీష్ అతని భార్య శోభ, పిల్లలు పొట్టకూటి కోసం బెంగళూరుకు వలస వచ్చారు. గిరీష్ డ్రైవర్‌గా రామచంద్ర వద్ద పనిలో చేరాడు. ఈ నేపథ్యంలో రామచంద్ర, గిరీష్ భార్య శోభల మధ్య అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ వ్యవహారం ఇరు కుటుంబాల వారికి తెలిసిపోవడంతో గత నెల 24న రామచంద్ర, శోభలు తమ కుటుంబాలను వీడి పరారయ్యారు. అదేరోజు రామచంద్ర భార్య బెంగళూరులో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 26వతేది శోభ భర్త గిరీష్ హిందూపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఇటీవలే గిరీష్ శిలామాకులరాయి గ్రామానికి చేరుకుని రామచంద్ర వ్యవహారాన్ని అతని తల్లికి వివరించాడు. దీంతో మనోవేదనకు గురైన రామచంద్ర తల్లి మూడు రోజుల క్రితం మృతి చెందింది.

# వైద్యుల భద్రతకు మెరుగైన రక్షణ చట్టం కల్పించండి

## - తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కోరిన ఎన్ఎంఒ

**పుంగనూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** దేశంలో వైద్యుల పట్ల జరుగుతున్న అమానుషాలు,వైద్యులపై ముప్పు,భద్రతా లేమితో పాటూ చోటుచేసుకుంటున్న దారుణమైన సంఘటనలతో దేశంలో వైద్యుల భద్రతకు మెరుగైన రక్షణ చట్టాలను కల్పించాలని కోరుతూ నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు,అధ్యక్షుడు డాక్టర్‌శంకర్,కార్యవర్గసభ్యుడు డాక్టర్ రామకృష్ణల బృందం బుధవారం తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మజీను కోరింది. ఈసందర్భంగా గవర్నర్ అధికార భవనంలో ఆయన కలసిన ఎన్ఎంఒ బృందం ఆయనను గౌరవపూర్వకంగా సత్కరించారు. అనంతరం దేశంలో వైద్యులపై జరుగుతున్న దాడులు,ఇటీవల కోల్‌కతాలో ఆర్‌కే కేఏఆర్ మెడికల్ కాలేజిలో ట్రైనీ పిజి డాక్టర్ దారుణహత్య నేపథ్యంలో ఈబృందం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలకు సేవ చేయడానికి జీవితాలను అంకితమిచ్చే వైద్యుల జీవితాలకు భద్రత లేకపోవడం పట్ల ఆవేదన చెందారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో పలురక్షణ భద్రతా చర్యలున్నప్పటికీ, అవి వైద్యుల వరకు వచ్చేసరికి గణనీయమైన అధమస్థాయిలో ఉన్నాయన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేయాలని,వైద్యశాలలో డెడికేటెడ్ సెక్యూరిటీయూనిట్ల ఏర్పాటు,హెల్త్ ప్రొఫెనల్స్ భద్రత కోసం రౌండ్‌ది క్లాక్ భద్రతా విభాగాలు ఏర్పాటుచేయాలని,వైద్యశాలల్లో సిసి కెమెరాలు,పానిక్‌బటన్‌లు,తక్షణప్రతిస్పందనబృందాల ఏర్పాటు అత్యంత అవసరమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్యశాలల్లో ఉన్న పరిస్థితులపై వెంటనే శోధన జరగాలని, అక్కడి పరిస్థితులను గుర్తించి భద్రతాప్రమాణాలు పెంచాలని సూచించారు. ప్రభుత్వం అధ్వర్యంలో నడిచే సంస్థలలో మెడికోలకు సంస్థాగత అవసరాల ప్రకారం సౌకర్యాలు పెంచాలన్నారు. ముఖ్యంగా వైద్యరంగానికి చట్టబద్ధమైన రక్షణావ్యవస్థ ఏర్పాటుచేయాలని,వైద్యులపై హింసాత్మక చర్యలకు పాల్పడే నేరస్తులపై విచారణ రోజుల వ్యవ్యధిలోముగిసిపోవాలని,అటువంటి నేరాలకు పాల్పడేవారిపై కఠినమైన జరిమానాలు అమలుచేయాలని కోరారు. ప్రజలలో చైతన్య ప్రచారాలను ప్రోత్సహించాలని, ఆరోగ్యసంరక్షణ కార్మికులను గౌరవించడం,వారు ఎదుర్కొంటున్న ఒత్తిళ్ళు గుర్తించాలన్నారు. వైద్యవృత్తిపట్ల గౌరవం పెంచేలా ప్రశంసల సంస్కృతి పెంచడానికి చైతన్య,అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని ఎన్ఎంఒ కోరింది. ఆరోగ్య సంరక్షకుల రక్షణ,దేశ సంరక్షకుల రక్షణతో సమానంగా భావించి గవర్నర్ కార్యాలయం అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నేషనల్ మెడికోస్ అసోషియేషన్ అందించిన వినతిపత్రం పట్ల గవర్నర్ సానుకూలత వ్యక్తం చేశారు.


తెలంగాణ గవర్నర్ జిష్ణుజిష్ణుదేవ్‌వర్మను కలసి ఎన్ఎంఓ తరపున అభ్యర్ధన అందచేస్తున్న శంకర్,సురేంద్ర,రామకృష్ణల బృందం

# తరుముకొస్తున్న గోదారి, తగ్గని తమ్మిలేరు

## ఉమ్మడి పశ్చిమపై అల్పపీడన ప్రభావం, మళ్లీ మొదలైన భారీ వర్షాలు

**ఏలూరు,సెప్టెంబర్,4 ప్రభాతవార్త.** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో అటు ఏర్లు ఇటు గోదావరి జనాన్ని భయపెడుతున్నాయి. అధికారులలో తీవ్ర ఆందోలన మొదలైంది.ఏలూరు జిల్లాలోని నూజివీడు నుంచి పశ్చిమలోని బియ్యపుతిప్ప వరకు రెండు జిల్లాల్లో నీళ్ళు కన్నీళ్లను తెప్పిస్తున్నాయి.బుడమేరు,తమ్మిలేరుతో పాటు గోదావరి భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను దాటింది.వేలేరుపాడు, కుక్కునూరు,పోలవరంతో పాటు వశిష్ట పరివాహక ప్రాంత మండలాలు కొల్లేరు ప్రాంత మండలాలు అన్నింటికి ఒకటే సమస్య.ముంపు ఎంత తీవ్రంగా ఉంటుంది అనే దానిపై చర్చ అందుకు తగ్గట్టుగానే వాతావరణం కూడా మారిపోయింది.పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం వేలేరుపాడు ప్రాంతంలో లాంచీపై ప్రయాణించారు.భాదితులను కలుసుకుని వారికి ఆహార పొట్లాలను అందజేసారు. వేలేరుపాడు మండలంలోని కట్కూరు,కోయిదా పంచాయితీలలోని పేరాంటాలపల్లి, టేకుపల్లి గ్రామాలలో ప్రజలను కలుసుకున్నారు.లాంఛీపై ప్రయాణించి ప్రజలకు అవసరమయ్యే ఆహారం నిత్యవసరం వస్తువులు పంపిణి చేసారు.డ్వామా పీడి వరద,ఎ.రాము తదితరులు పాల్గొన్నారు. కాగా ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ తదితర అధికారులు కొల్లేరు మండలంలోని కోమటిలంక తదితర ముంపు ప్రాంతాలలోని పర్యటించారు. వరద పరిస్థితి తీవ్రంగా ఉన్నందున మరో రెండు రోజులు భారీ వర్షాలు చెబుతున్నందున ప్రతి ఒక్కరు సురక్షిత ప్రాంతంలో ఉండాలని కలెక్టర్ కోరారు.ఉప్పుటేరు రైల్వే ట్రాక్‌పై పేరుకుపోయిన గుర్రపుడెక్కను ప్రొక్లెయితోతొలిగించాలని చింతమనేని కోరారు. కొల్లేరులో పెదఎడ్లగాడి,మలుగునూరు వద్దవంతెన ప్రాంతంలో తొలిగిస్తున్న గుర్రపుడెక్క పనిని పరిశీలించారు.బుడమేరు వరద తీవ్రంగా వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఆర్డీఓ ఖాజావలి,తహశీల్దార్ శ్రీనివాస రావు, ఎంపిడీఓ.ప్రణవి తదితరులు పాల్గొన్నారు.


కొల్లేరు ప్రాంతంలో కలెక్టర్ వెట్రిసెల్వి పర్యాటన.

# అనంతలో దులీప్‌ట్రోఫీ టోర్నీ భావి తరాలకు ప్రోత్సాహకరం

## - మీడియా సమావేశంలో ఇండియా టీం-సి, ఇండియా టీం-డి కెప్టెన్లు వెల్లడి

**అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** దులీప్‌ట్రోఫీ లాంటి క్రికెట్‌మ్యాచ్ అనంతపురం లాంటి ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ మైదానంలో జరగడం భావి తరాలకు కూడా ప్రోత్సాహకరంగా ఉంటుందని, ఇండియా టీమ్ సి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, టీమ్ డి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వెల్లడించారు. బుధవారం ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్‌లోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. అనంతపురంలో జరుగుతున్న మ్యాచ్‌లో పాల్గొనేందుకు రావడం సంతోషంగాఉంది. ఇక్కడ క్రికెట్ మైదానాలు బాగున్నాయి. సదుపాయాలు అద్భుతంగా కల్పించారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం ఇస్తూ ఎలాంటి వాతావరణంలో నైనా క్రికెట్ ఆడటం మాకు అలవాటే. అన్ని రకాల వాతావరణానికి ఇమిడిపోయి మ్యాచ్ ఆడటమే మా ప్రత్యేకత.

# రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులసంఘం డివిజనల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## - అధ్యక్షుడిగా సాయిబాబ - డివిజనల్ కార్యదర్శిగా మురళీ కృష్ణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** అఖిల భారత రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కార్యవర్గ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తిక్కస్వామి ప్రకటించారు. రానున్న మూడేళ్ల కాల వ్యవధికి డివిజనల్ కార్యవర్గ కమిటీని ఎన్నుకునేందుకు బుధవారం ఎన్నికలు జరగవలసి ఉంది. ఆయా పదవులకు ఔత్సాహికులైన పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల నియమనిబంధనలు, నియమావళికి అతీతంగా నామినేషన్లు ఉన్నందున ఎన్నికల అధికారి వాటిని తిరస్కరించి, సక్రమంగా ఉన్న నామినేషన్లను పరిగణలోకి తీసుకుని ఆయా పదవులకు ఎలాంటి పోటీ లేనందున రంగంలో ఉన్న అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తిక్కస్వామి ప్రకటించారు.


ఎన్నికల ఫలితాల డిక్లరేషన్‌ను కొత్తగా ఎన్నికైన కమిటీకి అందజేస్తున్న ఎన్నికల అధికారి తిక్కస్వామి

# రూ.300కోట్లతో తిరుపతి అంతర్జాతీయ రైల్వేస్టేషన్ పనులు

## -అండర్‌బ్రిడ్జిలు,పుట్‌ఓవర్‌బ్రిడ్జిలు సకాలంలో పూర్తిచేయాలి - తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి



**తిరుపతి,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రాస్థలం,పుణ్యక్షేత్రం తిరుపతి నగరానికి రోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారని, ఏడాదిలో 6కోట్లమంది యాత్రికులు,ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. వీరందరికీ అనుకూలంగా ,సౌకర్యంగా సదుపాయాలు కల్పించడం జరిగే పనులు సాగుతున్నాయన్నారు. 300కోట్ల రూపాయలతో తిరుపతి అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దేపనులు వేగం పుంజుకున్నాయన్నారు. ప్రయాణీకులకు వీలుగా రైల్వే అండర్‌బ్రిడ్జిలు, పుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలని అదికారులకు ఆదేశాలిచ్చారు. బుధవారం ఉదయం తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, ఇంజనీరింగ్ అధికారులతో కలసి అభివృద్ధి పనులను పరిశీలించారు. రేణిగుంట సిఆర్ఎస్ లెవల్‌క్రాసింగ్ 109వద్ద నిర్మించతలపెట్టిన రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటికే మొదలయ్యాయన్నారు. 108 లెవెల్‌క్రాసింగ్ కాటన్‌మిల్ దగ్గర, 107 లెవెల్‌క్రాసింగ్ వద్ద అండర్‌బ్రిడ్జిల నిర్మాణ కోసం కేబుల్ షిఫ్టింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. అన్ని అభివృద్ధిపనులకు సంబంధించి వేగవంతం చేయాలన్నారు. పూడి,ఏర్పేడు రైల్వేలైన్ నిర్మాణం కోసం త్వరితగతిన భూసేకరణ కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని ఎంపి తెలిపారు.

# శ్రీకాళహస్తిలో ప్రత్యేక ఆకర్షణగా వృషభరాశి' గణపతి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణంలో పిళ్ళారి పండగ సంబరాలకు ముస్తాబౌతుంది. ఈ నెల 7న ప్రారంభం అయ్యే వినాయకుని పండగకు దక్షిణ కైలాసం ముస్తాబబౌతుంది. ఇప్పటికే పందిళ్లు వెలుస్తున్నాయి.గత ఏడాది కన్నా ఈ ఏడాది పిళ్ళారి పండగ నిర్వహణకు యువకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది.ఒక్క పట్టణంలోనే ఐదువందలకు పైగా వీధుల్లో వినాయకులను ఏర్పాటు చేస్తున్నారు. స్థావరాలను బ్రహ్మాండంగా తీర్చి దిద్దుతున్నారు. విఘ్నాలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏకార్యక్రమమైన ప్రారంభించడం మన సాంప్రదాయం. అందుకే ప్రతి ఒక్కరు చేపట్టే శుభకార్యాలు శుభప్రదంగా జరగాలని మొదటి పండుగ వినాయకుని చవితి ఉత్సవాన్ని దేశావ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్నారు. అయితే రూపాన్ని వివిధ ఆకృతుల్లో వైవిద్యంగా తయారుచేసి అనేక చోట్ల యువకులు చలువ పందిళ్లు వేసి ప్రతిష్టించి పూజలు జరుపుతున్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కూడా యువకులు పోటీలు పడి వినాయచవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

5-9P□g7exHMNWJQE.qxd:5-9P□g7exHMNWJQE.qxd 01/01/01 9:31 AM Page 1



# వరద బాధితులకు ఆహార పొట్లాలు అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



వరద సహాయక చర్యల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితుల పట్ల అపారమైన బాధ్యతతో మంత్రి రాంప్రసాద్ జక్కంపూడికి 35000, సింగ్ నగర్‌కి 50000, విజయవాడ వెస్ట్ 15000, గన్నవరం 5000 ముంపు ప్రాంతాలలో ఆహార పంపిణీకి, ఎక్కడ ఆహారం కొరత లేకుండా పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు స్వయంగా పౌష్టికాహారాన్ని తయారు చేయించి దాతృత్వాన్ని చాటుకున్నారు. రెండు ట్రక్కుల నిండా లక్ష మంచి నీటి వాటర్ బాటిల్స్. రెండు ట్రక్కుల నిండా ప్యాకింగ్ చేసిన 2 లక్షల యాపిల్స్, రెండు ట్రక్కుల నిండాఅరటిపళ్ళు. రెండు ట్రక్కుల నిండా బిస్కెట్లు, బ్రెడ్ వంటి పౌష్టికాహారాన్ని, వరద ముంపు వల్ల నష్టపోయిన మేమున్నాం మీకు అండగా అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మంత్రి నారా లోకేష్ సూచనలతో బాధితులైన వారికి కనీస ఆహార అవసరాలు నిమిత్తం అందజేయడంలో భాగంగా విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆహారం తీసుకెళ్లే వాహనాలకు జెండా ఊపి మంత్రి ప్రారంభించారు.

# నేటి నుంచి అనంతపురంలో దిలీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లు

## - ఉదయం 10:30 వరకే స్టేడియంలోకి అనుమతి - 4000వేల మ ందికి పాసులు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

**అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** నేటి నుంచి అనంతపురంలో క్రికెట్ అభిమానులకు సందడి చోటు చేసుకోనుంది. ఐదో తేది నుంచి 22వ తేది వరకు దిలీప్ ట్రోఫీలో భాగంగా వివిధ జట్ల మధ్య క్రికెట్ పోటీలు (టెస్ట్ మ్యాచ్‌లు) జరగనున్నాయి. ఈ జట్టులో ఇండియా తరపున వరల్డ్ కప్‌కు ఆడిన క్రికెట్ జట్టు సభ్యులు కూడా ఉన్నారు. వివిధ విభాగాల్లో క్రికెట్ రాణించిన దేశస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడాకారులు కూడా ఉన్నారు. ఇండియా జట్టులో ఉన్న క్రీడాకారులు కూడా ఉండడంతో దిలీప్ ట్రోఫీ మ్యాచ్‌లలో ఎలా ఆడుతారు అన్నది ఉత్కంఠత నెలకొంది. ఈ మ్యాచ్‌లు తిలకించేందుకు పాసులు ఉన్న వారికి మాత్రమే అనుమతిస్తారు. ఉదయం 8:30 నుంచి 10:30 వరకు స్టేడియంలోకి పంపిస్తారు. స్టేడియం పరిసరాల్లోకి వాహనాలు అనుమతించడంలో పలు నిబంధనలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నవారు తగిన సూచనలు పాటించి ముందస్తుగా స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేయాలి, అనంతపురంలోని ఆర్‌డిటి స్టేడియంలో జరిగే ఈమ్యాచ్‌లు సంబంధించి బిసిసిఐ, ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ జిల్లా అధికార యంత్రం సంయుక్తంగా ఏర్పాటు చేస్తోంది. బుధవారం ఆర్‌డిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ఆపరేషన్ జనరల్ మేనేజర్ రోహిత్ వర్మ, ఆంధ్ర క్రికెట్ మీడియా మేనేజర్ రాజగోపాల్, మహిళ క్రికెట్ ఆపరేషన్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి ఇతర మ ఉఖ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జట్టు సభ్యులు వీరే దిలీప్ ట్రఒఫీలో భాగంగా గురువారం పోటీపడే రెండు జట్లలోని సభ్యులను నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఇండియా సి టీం, ఇండియా డీ టీం జట్ల వారిగా సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి.

టీఎంసి సభ్యులు : రుతురాజ్ గైక్వాడ్ (సి), సాయి సుదర్శన్, రజత్ పడిదర్, అభిషేక్ పోరల్ (డబ్ల్యూ), బాబా ఇంద్రజిత్, హృతిక్ షోకీన్, మానవ్ సుథర్, గౌరవ్ యాదవ్, విజయ్‌కుమార్ వైశక్, అన్షుల్‌కంబోజ్, మయంక్ మార్కాండే, హిమాన్షు చౌహాన్, ఆర్యన్ జుయాల్, సందీప్ వారియర్, టీం డి సభ్యులు : దేవ్‌దత్ పడిక్కల్, అతర్వటైడ్, శ్రేయాస్ ఐయెర్(సి), యాష్‌దూబే, రాకీ భాయ్, శ్రీకర్‌భరత్(డబ్ల్యూ), అక్సర్ పటేల్, శరన్ష్ జైన్, అర్షదీప్ సింగ్, ఆదిత్య థాకరే, హర్షిత్ రాణా, తుషార్‌దేష్‌పాండే, సంజుశాంసన్, ఆకాష్ సెంగుప్తా, సౌరబ్‌కుమార్.

# తక్షణమే వరద సాయం అందజేయాలి!

## - డిసిసి అధ్యక్షుడు కామన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** వరదలతో రాష్ట్రం అతలాకుతలమైందని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం వరద బాధితులకు తక్షణమే సాయం అందజేయాలని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. విజయవాడలోని వరద బాధితులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్ షర్మిలతో కలిసి కామన ప్రభాకరరావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షం ఇంకా తగ్గ్గ లేదన్నారు. మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలలో పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఎక్కడికక్కడ వాగులు వంకలు పొంగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి పెరుగుతుందని పేర్కొన్నారు. లంక గ్రామాలు వరద ముప్పు నుంచి కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల్లో ప్రజలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బాధితులకు భరోసా కల్పిస్తూ చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అవసరమైన చోట ఆసరాగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బిఐఎస్ నేతృత్వంలో మనక్‌మంథన్ అవగాహన కార్యక్రమం


బిఐఎస్ నిర్వహించిన మనక్‌మంథన్‌లో పాల్గొన్న ప్రతినిథులు

**విజయవాడ, సెప్టెంబర్ 4, ప్రభాత'వార్త' :** బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నేతృత్వంలో అనంతపురంలో మనక్ మంథన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రమాణాల పునర్విమర్శ ఐఎస్ 12786 2024 ఇరిగేషన్ ఎక్విప్‌మెంట్ ఇరిగేషన్ లేటరల్స్ కోసం బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ డిప్యూటి డైరెక్టర్ మరియు సైంటిస్ట్ కె సాయి కౌశిక్ కార్యక్రమంలో పాల్గొన్న పైపుల కంపెనీలకు చెందిన 30 మంది క్వాలిటీ కంట్రోల్ సిబ్బందినుద్దేశించి ప్రసంగిస్తూ పైపుల వర్గీకరణ, పదార్థం, డైమెన్షనల్, పనితీరు, పరీక్ష మరియు ప్రమాణం యొక్క ఇతరావసరాలు పాల్గొనేవారితో చర్చించారు. బిఐఎస్ సురక్షితమైన నమ్మదగ్గ నాణ్యమైన వస్తువుల నందించే అనేక మార్గాల్లో జాతీయ ఆర్థిక వ్యవస్తకు ట్రెస్బిలిటీ, టాంజిబిలిటి అందిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ బి సాయికృష్ణ, ప్రమోషన్ ఆఫీసర్ డి కృష్ణవీర్, ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల హక్కుల పరిరక్షణ యొక్క క్రియాశీల ప్రతినిథులు, ఆర్గనైజేషన్ అనంతపురం అధ్యక్షుడు వై మోహన్, ప్రధాన కార్యదర్శి కెఎం అసదల్లా, కృష్ణమూర్తి, లక్ష్మి పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డుకు అదనపు నీటి సరఫరా

## స్థానిక ఎమ్మెల్యే గణేష్, కంటోన్మెంట్ సిఇఒతో జలమండలి ఎండి భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డుకు అదనంగా ఒక ఎంజిడి నీరు కేటా యించినట్లు జలమండలి ఎండి అశోక్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్‌తో పాటు కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులతో బుధవా రం భేటి అయ్యారు. గత కొంత కాలంగా కంటోన్మెంట్ ప్రాంతానికి సరిపడ నీరు సరఫరా కావడం లేదని విషయాన్ని ఎమ్మెల్యే గణేష్ సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. సిఎం ఆదేశాల మేరకు కంటోన్మెంట్ కార్యాలయంలో ఎమ్మెల్యే గణేష్, సిఈఓ మధుకర్ నాయక్, సిఈఓ రాజ్‌కుమార్ ఉన్నతాధికారులతో జలమం డలి సమావేశం అయ్యారు. ఎండి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సుమారు 40వేల నల్లా కనెక్షన్‌ల ఉన్నాయని తెలిపారు. వీరికి ప్రస్తుతం 5.9 ఎంజిడిల నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనంగా ఇంకో ఎంజిడి నీటిని సరఫరా చేసేం దుకు సిద్ధమన్నారు. దీంతో ఒక నుంచి కంట న్మెంట్ ప్రాంతానికి మొత్తం 6.9 ఎంజిడిల నీరు సరఫరా చేయనుంది.ఇప్పటికే గత వారం రోజుల నుంచి 0.54ఎంజిటిల నీరు అందిస్తుం డగా, మరో 0.46ఎంజిడిల నీటిని మరోమూడు నాలుగురోజుల్లో సరఫరా చేస్తామని ఎండి తెలిపారు.

# గంజాయిని తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**గుట్టుచ ప్పుడు కాకుండా స్టేట్ కార్గోప్యాకర్స్ అండ్ మూ వర్స్ మాటునా గంజాయిని తరలిస్తున్న అంత రాష్ట్ర ముఠా పోలీసులకు చిక్కారు. శామీర్‌పేట్ లోని ఓఆర్‌ఆర్ మీదుగా ఒడిశా నుండి మహా రాష్ట్రకు తరలివెళ్తున్న గంజాయి వాహనాన్ని పట్టుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 3న విశ్వసనీయంగా వచ్చిన సమాచారం మేరకు బాలానగర్ ఎస్‌ఓటి టీంతో పాటు శామీ ర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా శామీర్‌పేట్‌లోని ఓఆర్‌ఆర్ మీదుగా వెళ్తున్న స్టేట్ కార్గో ప్యాకర్స్ అండ్ మూవర్స్ బొలెరో గూడ్స్ వాహ నాన్ని పట్టుకుని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో గంజాయి బండిళ్లు బయట పడడంతో వాహ నంతో పాటు నిందితులను, సరుకును అదుపు లోకి తీసుకొని విచారించామన్నారు. ఈ విచా రణలో హర్యానా ప్రాంతానికి చెందిన బజరంగ్ (23),రాజస్థాన్‌కు చెందిన గజేందర్‌సింగ్ అలి యాస్ గుజ్జు (26), హర్యానాకు చెందిన నరేశ్ చింగ్లా (40), కపిల్‌శర్మ (28)లు ఒడిశా నుండి మహారాష్ట్రకు ఇంటి సామాగ్రితో పాటు సాటుమా టునా గంజాయిని సరఫరా చేస్తున్నారు. వీరిలో ప్రధాన నిందితుడు బజరంగ్ గత కొన్నేండ్ల కిందట నగరంలోని బోయిన్‌పల్లిలో ఉంటు న్నాడు. గతం లో డ్రగ్స్ వ్యాపారం చేస్తూ అరెస్ట యిన బలరాం అనే వ్యక్తి ఇటీవల రిమాండ్‌పై 10 ఏండ్ల పాటు జైలుకెళ్ళడంతో అతడి వద్ద పని చేసిన బజరంగ్ వ్యాపారాన్ని కొనసాగిం చుకుంటూ వస్తున్నా డన్నారు. ఒడిశా ప్రాంతానికి చెందిన శామ్యు యేల్ అలియాస్ సుభాష్ ద్వారా గంజాయిని కొనుగోలు చేసి ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసి సరు కును తీసుకొని గూడ్స్ వాహనాల ద్వారా ఇతర సామాగ్రితో నింపి దానిలో గంజాయిని మహా రాష్ట్రలో ఉన్న రాకేశ్ అనే వ్యక్తికి పంపించేందుకు సిద్ధపడ్డారు. వీరి వద్ద నుండి బొలేరా వాహ నంతో పాటు సుమారు 95లక్షల 75వేల విలువ చేసే 243 కిలోల ఎండు గంజాయి, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని నింది తులను రిమాం డ్‌కు తరలిం చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సైబరాబాద్ ఎస్‌ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్, అదనపు డీసీపీ పి.శోభన్ కుమార్, పేట్ బషీరాబాద్ ఏసీపీ కె.రాములు,బాలానగర్ ఎస్‌ఓటీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, శామీర్‌పేట్ సీఐ పాల్గొన్నారు.



# విమర్శలకు సమయం కాదు, కలిసి ప్రజలను ఆదుకొందాం

## ప్రతిపక్షపార్టీ ఎలా ఉండాలో మమ్మల్ని అడిగితే మేమే ట్రైనింగ్ ఇస్తాం

## ఏడువేల కోట్ల నష్టం జరిగినట్లు ప్రధానికి నివేదిక పంపిన సిఎం: జగ్గారెడ్డి





**హైదరాబాద్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షం,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాగుందని ప్రజలు చర్చించుకుంటే హరీష్ రావు ఫ్యామిలీ మమ్మల్ని మెచ్చుకోక చంద్రబాబుకు కితాబు ఇస్తున్నారని విమర్శలకు సమయం కాదని ప్రజలను కలిసి ఆదుకొందామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి హితవు చెప్పారు.బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఏం చేస్తలేరని అంటున్నావ్ ఏం చేయాలో హరీష్ రావ్ ఫ్యామిలీచెప్పడంలేద న్నారు. పదేళ్ళు అధికారంలో ఉండి ఒకేసారి అధికారం పోగానే బిఆర్ఎస్ నేతలు తేరుకోలేకపోతున్నారని రాజకీయాలు చేసే సమయం ఇదా అనిఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఎలా ఉండాలో మాకు అనుభవం ఉంది మమ్మల్ని అడిగితే శిక్షణ ఇస్తాం కదా అని ఆయన అన్నారు. హరీష్‌రావు రాజకీయపార్టీగా వరద ప్రాంతాలకు వెళ్ళడం తప్పుకాదు అక్కడికి వెళ్ళి సమస్యలు ఏమైనా మీ దృష్టికి వస్తే ముఖ్యమంత్రికి నివేదించండి కానీ విమర్శలు చేయడం మానుకోండి అని జగ్గారెడ్డి సూచించారు. ఖమ్మంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ప్రజల ఇబ్బందులు తొలగిస్తున్నారు. దామోదరరాజ నర్సింహ మంజీరా మెదక్ పర్యటనలో ఉన్నారు

# ఎమ్మెల్యేల గౌరవం కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌దే

## ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రోటోకాల్ వివాదంపై ప్రసాద్‌కుమార్ సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,"సెప్టెంబర్4:**తెలంగాణ ఎమ్మెల్యేల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు జరిగిన అవమానం గురించి తనకు స్పష్టంగా వివరిం చారని అన్నారు. వారి ఆవేదనను అర్థం చేసుకు న్నట్లు తెలిపారు. వెంటనే ఘటనపై సమగ్ర వివరాలు తెప్పించుకుంటానని అన్నారు. ఎమ్మె ల్యేల హక్కులకు,గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అసెంబ్లీ నియమాల పరిధిలో తగిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన ప్రోటోకాల్ వివాదం పై కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీ స్పీకర్‌ను బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి ఫిర్యాదు చేశారు.

ఆయన వెంట ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, బత్తుల లక్ష్మారెడ్డి ఉన్నారు. ఆగస్టు 30న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన ఇరిగేషన్ సమీక్ష సమా వేశంలో సందర్భంగా మంత్రుల కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ఎమ్మెల్యే వేముల వీరేశంను వెళ్ళనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు.


బుధవారం త్యాగరాయగానసభలో ప్రొఫెసర్ కోదండరామ్‌ను సత్కరిస్తున్న తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య తదితరులు

# భూ పరిష్కారాలకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు

## మెదక్ జిల్లాను ప్రగతి పథంలో ముందు వరుసలో ఉంచాలి

## అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



బుధవారం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** భూ పరిష్కారాలకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, మెదక్ జిల్లాను ప్రగతి పథంలో ముందు వరుసలో ఉంచాలి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో 30 రోజుల్లో సిటీ స్కాన్ సెంటర్, అదనపు బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మెదక్ మెడికల్ కాలేజీకి అభ్యర్థించాము పరిశీలనలో ఉందని తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం విద్య, ఆరోగ్య, పంచాయితీ, మున్సిపల్, వ్యవసాయ, ఆర్ అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, విద్యుత్, అభయ హస్తం, ఆర్టీసీ శాఖలపై జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ అంటే భూ పోరాటాల చరిత్ర అని, భూ పరిష్కారాలకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యాలయాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలన్నారు. రాష్ట్రంలో జబ్బు పడ్డ ప్రతి వారికి ఉచితన నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అక్షయ పాత్ర అదనపు వంటగదిని మెదక్‌లో ఏర్పాటు చేసుకోవడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మెదక్ ప్రభుత్వ దావఖానలో 30 రోజుల్లో సీటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లు, భవనాలను పూర్తి చేయాలన్నారు. మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ హాస్పిటల్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు లేకుండా చూడాలన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సౌకర్యాలు కల్పించాలని, పాఠశాలల విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించి విద్యార్థులకు విద్యను ప్రోత్సహించాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ కొనసాగాలని, పెండింగ్ భవనాలు, రోడ్లు పూర్తి చేయాలన్నారు. రుణమాఫీపై స్పష్టమైన విధానాన్ని రైతులకు వివరించాలన్నారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాటా డుతూ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రి, శాసన సభ్యులు, అధికారులు ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటిసానతమని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధరణి పెండింగ్ కేసుల పరిష్కారం దిశగా రోజు వారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

## సాగు చేసిన ప్రతి ఎకరాకు రూ.30 వేలు, ఇసుక మేట వేసిన పొలాలకు రూ.50 వేలు చెల్లించాలి: హరీష్‌రావు


భారీ వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** భారీ వర్షాల మూలంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల పరిధిలోని గోపులాపూర్, మల్యాల, జక్కాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం పర్యటించి భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలు నష్టపోయిన రైతులు ఆధైర్యపడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వ్యవ సాయ, ఇరిగేషన్ శాఖల ద్వారా సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. నారాయణ రావుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షాలకు పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 700 ఎకరా లలో పంట నష్టం జరిగినట్లు తెలుస్తుందన్నారు. సాగు చేసిన ప్రతి ఎకరాకు రూ.30 వేలు, ఇసుక మేట వేసిన పంట పొలాలకు రూ.50 వేలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థా యిలో పర్యటించి నష్టపోయిన పంటల వివరా లను నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందించాల న్నారు. ఓ రైతులకు తన వంతు తక్షణ సహాయం కింద రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఒగ్గు బాల కిష్ట యాదవ్, రంగాధాం పల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులపై న్యాయ విచారణ జరపాలి

## బిసి-ఓసి ఉద్యోగుల మహాధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య



మహాధర్నాలో అభివాదం చేస్తున్న కుమారస్వామి, ఆర్.కృష్ణయ్య, వెంకన్నగౌడ్, సుధాకర్‌రెడ్డి, భానుప్రకాశ్ తదితరులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** జూన్2 2014 తర్వాత విద్యుత్ సంస్థల్లో కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బిసి ,ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఖైరతాబాద్ విద్యుత్‌సౌధలో విద్యుత్ బిసి-ఓసి ఉద్యోగుల జేఏసీ చైర్మన్ కోడెపాక కుమారస్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్నగౌడ్, వైస్ చైర్మన్ ఆర్,సుధాకర్‌రెడ్డి, కోకన్వీనర్ భానుప్రకాశ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాధర్నాకు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. గత యాజ మాన్యాలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చడకుండా నాన్చి వేత ధోరణి అవలంభించాయని అందుకే ప్రభుత్వాలు వానికి తగిన బుద్ధి చెప్పాయన్నారు. ఈప్రభుత్వంకూడా ఆలానే వ్యవ హరిస్తే ఉద్యోగుల నుంచి తిరుగుటాటు తప్పదని కృష్ణయ్య హెచ్చరించారు. జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ ఫీడర్‌పోస్టుల్లో నేరుగా నియమించబడిన జూనియర్ లైన్‌మెన్, అసిస్టెంట్ ఇంజనీర్ తదితర ఉద్యోగాలకు సంబంధించి సీనియా రిటీలను మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ప్రకటించి ఉన్నతపోస్టుల్లో ఖాళీల మేరకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈసందర్భంగా విద్యుత్ బిసి ,ఓసి ఉద్యోగులకు న్యాయం చేయా లంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు నీలారపు రాజేందర్, సోమయా జులు,ఎం.విజయ్‌కుమార్, పి.యాదగిరి, మారం శ్రీనివాస్, బ్రహ్మేందర్ రావు, ఎన్.సదానందం, అశోక్‌కుమార్, సంపత్‌రెడ్డి, కొమరవెళ్ళి రవీందర్, డాక్టర్ చంద్రుడు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావిస్తా

## ఆత్మీయ సన్మానసభలో ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావిస్తానని తెలంగాణ శాసనమండలి సభ్యుడు, తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను చట్టసభల్లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నర్సయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఆత్మీయ పౌరసన్మాన సభ జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ సమకాలికుడు చంద్రశేఖర్ మాట్లా డుతూ జనంలో ఉండే వ్యక్తి, జనంలో కోసం పనిచేసే వ్యక్తి కోదండరామ్‌కు ఎమ్మెల్సీ రావడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహిం చిన టిజెఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య మాట్లాడుతూ కోదండరామ్‌ను సన్మానించడం అంటే తెలంగాణ సమాజాన్ని, ఉద్యమకారులను సన్మానించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ ఉపాధ్యక్షుడు బద్రుద్దీన్,

ప్రధాన కార్య దర్శి బట్టల రామ్‌చందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మానేపల్లి లక్ష్మణ్, కోశాధికారి ఎస్.సురేశ్‌కుమార్, అధికార ప్రతినిధి నాకోటి రవికాంత్, ముషీరా బాద్ అసెంబ్లీ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యా దవ్,నగర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, కె.రాజు, సుధాకర్, అజయ్‌గౌడ్, గుండెల్లి రవీం దర్‌యాదవ్, వెంకటయ్య, పుష్ప, శాంతాయి, అశ్వత్, ఎల్లప్ప, హనుమంతుగౌడ్, మాణిక్యం, సుధాకర్, పవన్, గోవింద్ పాల్గొన్నారు.

5-9pg10f.qxd:5-9pg10f.qxd 01/01/01 8:18 AM Page 1



## యుఎస్ ఓపెన్‌లో బోపన్న ఔట్



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్-2024లో సెమీస్‌కు చేరి ఆశలు రేకెత్తించిన భారత్ వెటరన్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న జోడీ తీవ్ర నిరాశ మిగిల్చింది. భారత్ కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ సెమీ ఫైనల్లో 8వ సీడ్ బోపన్న- ఇండోనేషియాకు చెందిన లల్దిలా సుత్జిజాది ద్వయం 3-6, 4-6 తేడాతో అమెరికా జంట డోనాల్డ్ యంగ్ టేలర్ టౌన్ సెండ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో రోహన్ బోపన్న పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల డబుల్స్‌లోనూ బోపన్న నిష్క్రమించాడు. క్వార్టర్స్‌లో 8వ సీడ్ బోపన్న-సుజియాది ద్వయం 7-6 (7-4), 2-6, 10-7తో నాలుగో సీడ్ ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్-చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రెజికోవా జోడీపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బోపన్న జోడీ 6 ఎస్‌లు, 27 విన్నర్లు కొట్టింది. కాగా మహిళల, పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్లు ముందంజ వేశారు. జానెక్ సినర్, ఇగా స్వియెటెక్ క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగు పెట్టారు. నోవాక్ జొకోవిచ్, అల్కారజ్ నిష్క్రమణతో టైటిల్‌పై అంచనాలున్న వరల్డ్ నెంబర్ వన్ సీనర్ అతి కష్టం మీద ప్రీ కార్వర్టర్స్ దాటాడు. 14వ సీడ్ టామీ పాల్‌తో జరిగిన పోరులో తొలి రెండు సెట్లను టైబ్రేకర్‌లో గెలుచుకున్న సినర్ చివరకు 7-6 (7/3), 7-6 (7/5), 6-1తో గట్టెక్కి ఊపరి పీల్చుకున్నాడు. సెమీస్ బెర్త్ కోసం మాజీ విజేత డానిల్ మెద్వెదవ్‌తో సినర్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో 6వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉనన నెంబర్ వన్ క్రీడాకారిణి స్వియటెక్ 6-4, 6-1తో 16వ సీడ్ లుడ్మిలా సామ్‌సనోవాను ఓడించి క్వార్టర్స్‌కు క్వాలిఫై అయింది. ఈ క్వార్టర్స్‌లో 6వ సీడ్ జెస్సికా పెగులాతో తలపడనుంది.

## భారత్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో అజయ్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పురుషుల సెలెక్షన్ కమిటీలో కీలక మార్పు చోటు చేసుకుంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని ఈ సెలెక్షన్ కమిటీలో క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఆఫ్ బిసిసిఐ ఎంపిక చేసింది. ఒక సభ్యుడిని మార్చింది. సెలెక్షన్ కమిటీకి మాజీ వికెట్ కీపర్‌ను తీసుకుంది. టీమిండియా మాజీ వికెట్ కీపర్ అజయ్ రాత్రాను సెలక్టర్‌గా ఎంపిక చేసింది. ప్రస్తుత సెలెక్టర్ సలీల్ అంకోలా స్థానంలో అజయ్‌ను భర్తీ చేసింది.

టీమిండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, సలీల్ అంకోలా ఇద్దరూ వెస్ట్ జోన్‌కు చెందినవారే కావడం విశేషం. అజయ్ రాత్రా నార్త్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లతో పాటు, దేశవాళీ క్రికెట్ ఆడాడు. భారత్ తరపున 6 టెస్ట్‌లతో పాటు, 12 వన్డేలకు ప్రాతినిధ్యం వహించాడు. హర్యానుకు చెందిన అజయ్ 90 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 4,000 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా 200 డిస్‌మిసల్స్‌లో భాగమయ్యాడు.

## ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ షెడ్యూల్ విడుదల

### అక్టోబరు 18న హైదరాబాద్‌లో ప్రారంభం

ఢిల్లీ: ప్రీమియర్ కబడ్డీ లీగ్ (పికెఎల్)-2024 సీజన్ 11కు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది. అక్టోబరు 18వ తేదీ నుండి ఈ లీగ్ ప్రారంభం కానుంది. గత సీజనులో 12 వేర్వేరు నగరాల్లో నిర్వహించగా, ఈ సారి మాత్రం ఈ సారి ఈ మెగా టోర్నీ మూడు ప్రాంతాల్లోని వేదికల్లో ఈ కబడ్డీ లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. ప్రొ కబడ్డీ లీగ్-2024 సీజను మ్యాచ్‌లు హైదరాబాద్, నోయిడా, పుణె వేదికగా జరగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొనున్నాయి. మొదటి అంచె పోటీలు అక్టోబరు 18వ తేదీ నుండి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత నవంబరు 10 నుండి నోయిడాలో, డిసెంబరు 3 నుండి పూణెలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.అయితే ప్లేఆఫ్ తేదీలు, వేదికను ప్రకటించలేదు.

# మెగా ఆక్షన్‌కు సన్ రైజర్స్ రెడీ

## నలుగురు ప్లేయర్ల రిటైన్

## ఆర్టీఎమ్ కింద అభిషేక్ లేక ట్రావిస్

## ఐపిఎల్‌కు హైదరాబాద్ ఫ్రాంచైజీ ప్లాన్




**ఢిల్లీ:** ఐపీఎల్-2025 సందర్భంగా త్వరలో జరగనున్న మెగా వేలానికి సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ సమాయుత్తమవుతోంది. ఇందుకు అనుగుణంగా ఆ ఫ్రాంచైజీ సిఇఒ కావ్యమారన్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఐపీఎల్-2024 సీజనులో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్‌కు చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న సన్ రైజర్స్ రన్నరప్‌గా నిలిచింది. 2016, 2018 సీజన్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ మెరుగైన ప్రదర్శన ఈ ఐపీఎల్ 2024 సీజనులోనే చేసింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో సన్ రైజర్స్ దుమ్మురేపింది. విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆల్‌టైమ్ రికార్డు స్కోరు నమోదు చేసింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీస్ కుమార్‌రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్ రికార్డు అందుకుంది. ఈ అసాధారణ ప్రదర్శన నేపథ్యంలోనే మెగా వేలాన్ని సన్ రైజర్స్ హైదరాబాద్ వ్యతిరేకించింది. కనీసం 8 మంది ఆటగాళ్లను అయినా రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసింది. కానీ మెగా వేలం నిబంధన ప్రకారం నలుగురిని మాత్రమే రిటైన్ ( జట్టులో అట్టిపెట్టుకోవడం) చేసుకుప అవకాశం ఉంది. ఇప్పటి వరకూ అయితే భారత్ క్రికెట్ బోర్డు ఇంకా రిటెన్షన్ పాలసీని ప్రకటించ లేదు. ఇక నలుగురికి మాత్రమే అవకాశం ఇస్తే సన్ రైజర్స్ హైదరాబాద్ తమ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, అనామక ప్లేయర్ నితీస్ కుమార్‌రెడ్డి, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్‌లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. విదేశీ ఆటగాళ్ల కోటాలో (ఆర్‌టీఎం) మరో ప్లేయర్‌ను తీసుకునే అవకావం ఇస్తే నటరాజన్, ట్రావిస్ హెడ్‌ల్లో ఒకరిని తీసుకోనుంది. ఇక సన్ రైజర్స్ రిటైన్ చేసుకునే తొలి ప్లేయర్ ప్యాట్ కమిన్స్. అప్‌కమింగ్ సీజనులోనూ అతన్నే కెప్టెన్‌గా కొనసాగించనుంది. అయితే సన్ రైజర్స్ రిటైన్షన్‌కు కమిన్స్ కమిట్ అవుతాడా లేదా అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. మెగా వేలం సమయంలో ప్యాట్ కమిన్స్ దూరంగా ఉండటం సర్వసాధారణంగా చేస్తుంటాడు. మినీ వేలం సంర్భంగ రీ ఎంట్రీ ఇస్తూ భారీ ధరను సొంత చేసుకోవడం కమిన్స్ లాజిక్. ఇక రిటైన్షన్ లిస్ట్ ఓ అనామక ప్లేయర్‌ను తీసుకోవాలనే రూల్ ఉంది. అది ఈసారి కూడా అమలు చేస్తే సన్ రైజర్స్ ఆ ఆప్షన్ కింద నితీష్ కుమార్‌రెడ్డిని ఎంచుకుంటుంది. నాలుగో ప్లేయర్‌గా అతడిని రిటైన్ చేసుకుంటుంది. అలాగే మూడో రిటైన్షన్‌గా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను సన్ రైజర్స్ ఎంచుకోనుంది. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లో అతను అసాధారణ ప్రదర్శన కనపరిచాడు. కాగ విధ్వంసకర వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్‌ను కూడా కొనసాగించాలని నిర్ణయించుకుంది. విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు, వికెట్ కీపింగ్ జట్టుకు కలిసి రానుందని భావిస్తోంది.

## భారత్‌కు మరో రజతం




### షాట్‌పుట్‌లో సచిన్‌కు పతకం

**ఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ షట్లర్ల హవా కొనసాగుతోంది. దీంతో భారత్ ఖాతాలో పతకాల జోరు సాగుతోంది. పారాలింపిక్స్ తాజా ఎడిషన్‌లో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 21కి చేరింది. వీటిలో 3 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక పారా ఒలింపిక్స్‌లో బుధవారం ప్రపంచ ఛాంపియన్ సచిన్ జలారి పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 ఈవెంట్‌లో రజతం గెలిచాడు. ఈ ఈవెంట్లో కెనడాకు చెందిన గ్రెగ్ స్టువర్ట్ 16.38 మీటర్ల దూరం షాట్ విసిరి స్వర్ణం గెలవగా, సచిన్ 16.32 మీటర్లు దూరం విసిరి రెండో స్థానంలో నిలిచాడు. తద్వారా పారాలింపిక్స్‌లో భారత్ ఖాతాలో 21వ పతకం చేరింది. ఇక ఇదే ఈవెంట్లో సచిన్‌తో పాటు, పోటీ పడిన భారత్ అథ్లెట్లు మొహ్మద్ యాసిర్, రోహిత్ కుమార్ వరుసగా 8, 9వ స్థానాల్లో నిలిచారు. కాగా పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ పతకాలు గెలిచిన భారత్ అథ్లెట్లు స్వర్ణ పతకాలు:అవని లేఖరా-ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, నితీశ్ కుమార్-బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్, సుమతిత్ అంటిల్-మెన్స్ జావెలిన్ త్రో, రజతం: శరద్ కుమార్-మెన్స్ హై జంప్, అజిత్ సింగ్-మెన్స్ జావెలిన్ త్రో, సుహాస్ యతిరాజ్-బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్స్, తులసిమతి మురుగేశన్-బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్, యోగేశ్ కతూనియా-మెన్స్ డిస్కస్ త్రో, మనీశ్ నర్వాల్-పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, కాంస్యం: మరియప్పన్ తంగవేలు-మెన్స్ హై జంప్, సుందర్‌సింగ్ గుర్జార్-మెన్స్ జావెలిన్ త్రో, దీప్తి జివాంజి-ఉమెన్స్ 400 మీటర్ల పరుగు, మనీషా రామదాస్-బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్, శీతల్ దేవి, రాకేశ్‌కుమార్-మిక్స్‌డ్ కాంపౌండ్ ఓపెన్ ఆర్చరీ, మోనా అగార్వాల్-ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, ప్రీతి పాల్-ఉమెన్స్ 100 మీటర్ల పరుగు, రుబీనా ఫ్రాన్సిస్-ఉమెన్స 10 మీటర్ల ఎయిర్ పిస్టర్, ప్రీతి పాల్-ఉమెన్స్ 200 మీటర్ల పరుగు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పాక్‌కు షాక్

### టాప్ 3లో భారత్

**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. 56 ఏళ్ల తర్వాత అప్పటి స్థానం మళ్లీ రిపీట్ అయింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం టెస్ట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో పాక్ స్థానం దిగజారిపోయింది. ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో 8వ స్థానానికి పడిపోయిన పాక్ టీమ్‌కు మరోసారి షాక్ తగిలింది. ఐసీసీ విడుదల చేసిన ర్యాకింగ్స్‌లో ఏకంగా 8వ పొజిషన్‌కు దిగజారింది.అయితే 1965 తర్వాత ఈ ర్యాంకింగ్స్‌లో పాక్‌ఇప్పుడు ఈరకంగా కిందకుపడిపోవడం గమ నార్హం. స్వదేశంలో సిరీస్ ఓటమి కారణంగా పాకిస్థాన్‌కు పాయింట్లు తగ్గిపోయాయి. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు పాక్ ఆరోస్థానంలో ఉండేది. అయితే వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమి వల్ల 2 పాయింట్లు కిందికి దిగజారిందని ఐసీసీ ఒక ప్రక టనలో వెల్లడించింది. అయితే ప్రస్తుతం 76 పాయింట్లతో పాకిస్థాన్ 8వ ర్యాంకులో ఉండగా, ఆస్ట్రేలియా 124 పాయింట్లు, భారత్ 120 పాయింట్లు, ఇంగ్లాండ్ 108 పాయిట్లతో టాప్ 3 స్థానంలో ఉన్నాయి. లార్డ్స్ వేదికగా 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. ఈ నేపథ్యంలో పాయింట్ల పట్టికలో టాప్-2లో నిచిన జట్లు ఫైనల్‌లో తలపడేందుకు బరిలోకి దిగుతాయి. అలా చూస్తే ఇప్పుడు ఈ లిస్ట్‌లో భారత్ 68.52 శాతం, ఆస్ట్రేలియా 62.50 శాతంతో తొలిరెండు స్థానాలను కైవసంచేసుకున్నాయి. ఇక న్యూజిలాండ్ 50 శాతంతో మూడో స్థానానికి పరిమితమవ్వగా, బంగ్లాదేశ్ ఏకంగా 45.83 శాతంతో నాలుగో సాథనానికి చేరుకుంది. ఇక ఇంగ్లండ్ 45 శాతంతో ఐదో పొజిషన్‌కు చేరుకోగా, పాకిస్తాన్ 19.05 శాతంతో ఏకంగా ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ఈ పరిస్థితుల్లే వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ నాటికల్లా ఏ రెండు జట్లు ఈ పాయింట్ల పట్టికలో ముందంజలో ఉంటాయో అవే టెస్టు ఛాంపియన్‌షిప్ కోసం బరిలోకి దిగుతాయి.

# సెబి బాస్‌పై అధికారుల ఫిర్యాదు!

## వాణిజ్యం

**ముంబై, సెప్టెంబరు 4:** సెబి చీఫ్ మాధబి పురీ బుచ్ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్నటి వరకు అదాని షేర్ల వ్యవహారంతో, ఐసిఐసిఐ బ్యాంకు జీతభత్యాల విషయంలో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబి అధికారులు చేసిన ఫిర్యాదులతో మరోసారి వివాదాల్లో నిలిచారు. బుచ్ ఆధ్వర్యంలోని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై ఏకంగా సెబిఅధికారులే ఆమెపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. టాక్సిక్ వర్క్ కల్చర్ గురించి సెబి అధికారులు ఆర్థిక మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారని పేర్కొంది. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని ఆ లేఖలో పేర్కొన్నారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రతీ నిమిషం టీమ్ సభ్యుల కదలికలను పర్యవేక్షిస్తున్నారని, అవాస్తవ లక్ష్యాలను విధిస్తున్నారన్నారు. దీంతో మానసిన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, వర్క్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేయలేకపోతున్నామని వాపోయారు. ఈ విషయంపై మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా ఏ విధమైన స్పందనా లేకపోవడంతోనే ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు వారు తెలిపారు. ఉద్యోగులేం మర మనుషులు కాదు కీ ఇవ్వగానే ఎక్కువ పని చేయడానికి అని లేఖలో రాసుకొచ్చారు. ఇంతకుముందు ఆఫీసులో ఉన్న మానసిక ఆరోగ్య సలహాదారు వద్దకు చాలా తక్కువ మంది వెళ్లేవారు. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగిందన్నారు. గత 2-3యేళ్లలో సెబీపై ఉద్యోగులకు విశ్వాసం పోతోందని, భయం పెరుగుతోందని పేర్కొన్నారు. సెబి చరిత్రలోనే ఉద్యోగుల స్నేహ పూర్వక విధానాలపై అధికారులు ఆందోళన వ్యక్తం చేయడం బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. అయితే ఈ విషయంపై సెబి స్పందించింది. పని సంస్కృతిలో భాగంగా సమీక్షాసమావేశాలు నిర్వహించడంలో మార్పులు తీసుకొచ్చాం అని పేర్కొంది.



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఎగుమతిదారులకు వడ్డీ ప్రయోజనాలను అందించే వడ్డీ ఈక్వలైజేషన్ పథకాన్ని మరో నెల వరకు పొడిగించారు. ఈ పథకం సాధారణంగా ఆగస్టు 31తో ముగిసింది. దేశం నుంచి ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం షిప్‌మెంట్‌కు ముందు, తర్వాత రూపాయి ఎగుమతి క్రెడిట్‌పై వడ్డీ సమీకరణ పథకాన్ని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(డిజిఎఫ్‌టి) ఒక నోటీసులో పేర్కొంది. అయితే ఈ పొడిగింపు ఎంఎస్ఎంఇ తయారీ ఎగుమతిదారులకు మాత్రమే

### ఎగుమతిదారులకు వడ్డీ సమీకరణ పథకం మరో నెల పొడిగింపు

వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. ఇప్పుడు తాజా పెంపుదలతో ఎగుమతిదారులకు ప్రయోజనాలు కలగనున్నాయి. పలు రాయితీలు కూడా పొందుతారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2015న ప్రారంభించగా, మార్చి 31, 2020 వరకుఐదేళ్లపాటు చెల్లుబాటుఅయింది. తర్వాత కేంద్ర మంత్రివర్గం డిసెంబర్ 8, 2023న, జూన్ 30 వరకు పథకం కొనసా గింపు కోసం రూ.2,500 కోట్ల అదనపు కేటాయింపులకు ఆమోదం తెలిపింది. మళ్లీ రెండు నెలల పథకాన్ని పొడిగించగా, అది ఆగస్టు 31తో ముగిసింది. ఇప్పుడు మరో నెలపాటు పొడిగించారు. ఈ పథకం ద్వారా వ్యక్తి గత ఎగుమతిదారులకు ప్రయోజనాలు సంవత్సరానికి రూ.10




కోట్లకు పరిమితం చేయబడ్డాయి. మరోవైపు జులైలో భారతదేశ ఎగుమతులు 1.5శాతం తగ్గి 33.98 బిలియన్ డాలర్లకు చేరుకోగా, వాణిజ్య లోటు 23.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జులై మధ్య కాలంలో ఎగుమతులు 4.15 శాతం పెరిగి 144.12 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 7.57 శాతం పెరిగి 229.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఆసియాలోని అతి పెద్ద విభిన్నమైన రియల్ ఎస్టేట్ సంస్థ సింగపూర్‌కు చెందిన క్యాపిటా ల్యాండ్ భారత్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా 2028 నాటికి భారత దేశ నిర్మాణ రంగంలో తమ వాటాను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో 7.4 బిలియన్ సింగపూర్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో 90,280 కోట్లకు పెంచాలని యోచిస్తోంది. భారత్‌లో తమ

### భారత్‌లో సింగపూర్ క్యాపిటా ల్యాండ్ పెట్టుబడులు..

పెట్టుడులు రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింగపూర్ క్యాపిటా ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ సిఇఒ లీ చీ కూన్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 2028 నాటికి 200 బిలియన్ సింగపూర్ డాలర్ల ఎఫ్‌యుఎంను సాధించాలనే కంపెనీ ప్రపంచ లక్ష్యానికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు. నాణ్యమైన రియల్ నిర్మాణాల కోసం గ్లోబల్ కార్పొరేషన్లు, సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారత్ ఆకర్షిస్తోందని గ్రూప్ సిఇఒ లీ చీ కూన్ అన్నారు. భారతదేశంలో పునరుత్పాదక ఇంధనం, రియల్ ఎస్టేట్ ప్రైవేట్ క్రెడిట్ విభాగాల్లోకి ప్రవేశించడానికి అవకాశాలను తమ కంపెనీ అన్వేషిస్తుందని కూన్ తెలిపారు. క్యాపిటా ల్యాండ్ ఆసియాలోని అతిపెద్ద విభిన్నమైన రియల్‌ఎస్టేట్ గ్రూపులలో ఒకటి. సింగపూర్ కేంద్రంగా పని చేసే క్యాపిటా ల్యాండ్, పోర్ట్‌ఫోలియో కార్యాలయ భవనాలు, షాపింగ్ మాల్స్, పారిశ్రామిక పార్కులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రియల్ ఎస్టేట్ వంటి అనేక రకాల రియల్ ఎస్టేట్ వర్గాల్లో విస్తరించి ఉంది. వాణిజ్య సముదాయాలు, పట్టణాభివృద్ధి, సర్వీస్ అపార్ట్‌మెంట్‌లు, హోటళ్లు, దీర్ఘకాలిక అద్దె అపార్ట్‌మెంట్‌లు, నివాస భవనాలు నాణ్యమైన నిర్మాణాలు చేపడుతోంది. 30కిపైగా దేశాల్లోని 240 కంటే ఎక్కువ నగరాల్లో విస్తరించింది క్యాపిటాల్యాండ్. దాని ప్రధాన మార్కెట్‌లుగా సింగపూర్, చైనాలపై దృష్టిసారిస్తుంది. అయితే ఇది భారతదేశం, వియత్నాం, ఆస్ట్రేలియా, యూరప్, యునైటెడ్ స్టేట్స్ వంటి మార్కెట్‌లలోకి మెల్ల మెల్లగా విస్తరిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా, గత నెలలో కంపెనీ భారతదేశంలో బిజినెస్ పార్క్ అభివృద్ధి కోసం ఒక నిధిని ప్రారంభించింది. ఇది నిర్వహణలో ఉన్న దాని నిధులకు 700 మిలియన్ సింగపూర్ డాలర్ల నిధులను విడుదల చేసింది.




## 'ఎక్స్' విలువ భారీ పతనం

**వాషింగ్టన్, సెప్టెంబర్ 4:** సామాజిక మాధ్యమం ఎక్స్ విలువ భారీగా పతనం అయినట్లు అమెరికా ఒక కథనంలో వెల్లడించింది. ఎలాన్ మస్క్ ఆయన ఇన్వెస్టర్ల గ్రూప్ మొత్తం నష్టం 24 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. 2022 అక్టోబర్‌తో పోలిస్తే దాదాపు 72 శాతం విలువ తగ్గిపోయింది. ఎక్స్ కొనుగోలులో కీలక పాత్ర పోషించిన ఎనిమిది అతిపెద్ద పెట్టుబడిదారులు మస్క్ పగ్గాలు చేపట్టిన తర్వాత మొత్తంగా 5 బిలియన్‌డాలర్లు కోల్పోయినట్లు పేర్కొంది. వీటిలో జాక్‌డోర్సె, లారీ ఎల్సిసన్, సైకియాకేపిటల్స్ పెట్టుబడులు ఉన్నాయి. ఎక్స్‌లో మాస్క్ తర్వాత అతిపెద్ద పెట్టుబడిదారుగా కింగ్ అల్వీద్ బిన్ తలాల్ నిలిచారు. ఆన వాటాల విలువ 1.9 బిలియన్ డాలర్లు. భవిష్యత్తులో ఎక్స్ నుంచి ఆదాయ వనరులు గణనీయంగా పెరుగుతాయని ఆయన విశ్వసిస్తున్నట్లు వాషింగ్టన్ పోస్టు పేర్కొంది. ఎక్స్ తీవ్ర నష్టాల బాట పట్టడానికి వాణిజ్య ప్రకటన దారులు దూరం కావడమే బలమైన కారణంగా తెలుస్తోంది. వాక్ స్వేచ్ఛపై తేలిగ్గా వ్యవహరించడంతో ఎక్స్‌కు పలు నియంత్రణ సంస్థల నుంచి సమస్యలు మొదలయ్యాయి. ఇలాంటి కారణాలతోనే బ్రెజిల్‌లో ఈ వేదికపై నిషేధం వేటు పడింది.



## ఐపిఒ బంపర్ లిస్టింగ్

**ముంబై, సెప్టెంబరు 4:** మార్కెట్లు పతనంలో కొనసాగుతున్నప్పటికీ, ఐపిఒలు మాత్రం గ్రాండ్ లిస్టింగ్ నమోదు చేస్తున్నాయి. దీంతో పెట్టు బడిదారులు డబ్బుల వర్షంలో మునిగి తేలుతున్నారు. ఏరోన్ కాంపోజిట్‌కంపెనీ షేర్లు 20శాతం ప్రీమియం ధర రూ.150 వద్ద విజయవంతంగా సబ్‌స్క్రిప్షన్ నమోదు చేసింది. వాస్త వానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఏరోన్ కాంపోజిట్ ఒక్కో షేరును రూ.125 గరిష్ట ధరకు ఇష్యూ చేయగా, రూ.150కి జాబితా అయ్యాయి. లిస్టింగ్ తర్వాత కూడా బలమైన పెరుగుదలను చూస్తోంది. ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలుకు దిగటంతో లిస్టింగ్ తర్వాత గరిష్టంగా రూ.157.50 స్థాయికి చేరుకుంది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.56.10 కోట్లకు విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో ఐపిఒ ఆగస్టు 30 వరకు తెరిచి ఉంది. ఈ క్రమంలో కంపెనీ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.121-125గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.15.17 కోట్లను విజయవంతంగా సమీకరించిన కంపెనీ ఐపిఒలో మొత్తంగా 44.88 లక్షల తాజా షేర్లను విక్రయించింది. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి సైతం మంచి స్పందనను పొందింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను కంపెనీ సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం, అదనపు ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేయడానికి కంపెనీ ఉపయోగించాలని చూస్తోంది. ఫైబర్ గ్లాస్ రీన్ఫోర్స్డ్ పాలిమర్ ఉత్పత్తుల వ్యాపారంలో ఉన్న కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో 29 ఫిబ్రవరి 2024 వరకు 9.42 కోట్ల రూపాయలు పన్నుల తర్వాత లాభాన్ని చూసింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన మన సూచీలు, తర్వాత కాస్త కోలుకుని భారీ నష్టాల నుంచి గట్టెక్కాయి. ఇప్పటికే సూచీలు గరిష్ట స్థాయిలకు చేరిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు నష్టపోయాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టి వంటి షేర్లతో పాటు బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలపై పడింది. చివరికి సెన్సెక్స్ 202.80 పాయింట్లు నష్టపోయి 82,352.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 81.15 పాయింట్లు క్షీణించి 25,198.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.98గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14